RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
LGTV




ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,265 | పేజీలు -12 | సోమవారం -27 - జూలై - 2026 | వెల రూ.2/-

## ఇక ఎన్నికల్లో పోటీ చేయను... రాజకీయాలు కలుషితం అయ్యాయి: సిద్ధరామయ్య




- 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య
- రాజకీయాలు కలుషితం అయ్యాయని, నిజాయితీగా ఉండటం కష్టంగా మారిందని ఆవేదన

## యూపీలో పొత్తుకు సిద్ధం.. అఖిలేశ్‌కు అసదుద్దీన్ ఓవైసీ ఓపెన్ ఆఫర్




యూపీలో బీజేపీని ఓడించేందుకు ఎస్పీతో పొత్తుకు సిద్ధమన్న అసదుద్దీన్ ఓవైసీ

ఇప్పుడే చర్చలకు సరైన సమయం, ఎన్నికల తర్వాత బాధపడొద్దని అఖిలేశ్‌కు సూచన

గౌరవం, న్యాయం కోసమే తమ పోరాటమని, సమానత్వంతోనే పొత్తు ఉంటుందన్న ఓవైసీ

## 37 రోజుల తర్వాత ఈ రోజు ప్రశాంతంగా నిద్రపోయా.. ఇది ఆరంభం మాత్రమే: అభిజీత్ దీప్కే




- 37 రోజుల సుదీర్ఘ పోరాటానికి ముగింపు పలికిన కాక్రోచ్ జనతా పార్టీ
- నీట్ లీక్‌పై కేంద్రమంత్రి రాజీనామా చేయడంతో నిరసన విరమణ
- ప్రభుత్వం తమ డిమాండ్లు అంగీకరించడం పెద్ద విజయమని ప్రకటన




## ప్రైవేట్ కంపెనీలపై హెచ్ఆర్‌సీకి అధికారం లేదు: తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

- ప్రైవేట్ కంపెనీలపై హెచ్ఆర్‌సీకి విచారణ అధికారం లేదన్న హైకోర్టు
- హెచ్ఆర్‌సీ పరిధి ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితమని వెల్లడి
- వెల్స్ ఫార్గో కంపెనీ ఉద్యోగినుల వేధింపుల ఫిర్యాదుపై తీర్పు

## ఒకే వేదికపై బొండా ఉమ, అంబటి రాంబాబు... చంద్రబాబు కీలక నిర్ణయం!

- అంబటి రాంబాబుతో వేదిక పంచుకున్న బొండా ఉమ
- తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- బొండా ఉమ నుంచి వివరణ తీసుకోవాలని నిర్ణయం
- బాధ్యతలను పల్లా, నిమ్మల రామానాయుడుకు అప్పగింత
- వైసీపీ నేతలతో వేదిక పంచుకోవద్దని నేతలకు స్పష్టమైన ఆదేశం




అమరావతి,: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు వ్యవహారంపై ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి వేదిక పంచుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బొండా ఉమ నుంచి

# క్యాంపస్‌లలో డ్రగ్స్ ఘటనలకు కాలేజీ యాజమాన్యాలదే బాధ్యత

### విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశం

### అవసరమైతే డ్రగ్స్ నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని యోచన

### గుర్తించడం, చికిత్స, శిక్షించడం అనే మూడు దశల వ్యూహం అమలు



- డ్రగ్స్ సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు, క్యూఆర్ కోడ్ల ఏర్పాటుకు సూచన
- పేరెంట్స్ సంక్షేమం చట్టం

అమలులో అలసత్వం!

- తెలంగాణలో మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపారు.
- ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.
- హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

తెలంగాణలో మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలల ప్రాంగణా ల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.కళాశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా, సంబంధిత యాజమాన్యాలనే బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రి మిగతా 2లో

## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

- దేశ యువశక్తిపై గర్వంగా ఉందన్న ప్రధాని మోదీ
- 'మన్ కీ బాత్'లో యువత సాధించిన విజయాల ప్రస్తావన
- 'విక్రమ్-1' ప్రయోగంతో అంతరిక్ష రంగంలో నవశకం
- సైన్స్ ఒలింపియాడ్స్‌లో స్వర్ణ పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

ఢిల్లీ,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్‌లో దేశ యువత సాధిస్తున్న విజయాలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతరిక్షం నుంచి సైన్స్ ఒలింపియాడ్స్ వరకు వివిధ రంగాల్లో యువత అద్భుత







## పాక్‌కు ఊహకందని రీతిలో బదులిస్తాం: రక్షణ మంత్రి రాజ్‌నాథ్

## ఆసుపత్రి బెడ్‌పై వైఎస్ షర్మిల.. సర్జరీపై స్పష్టతనిచ్చిన ఏపీ కాంగ్రెస్ చీఫ్




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స

పొత్తికడుపుకు ఆపరేషన్ జరిగిందని స్వయంగా వెల్లడి

ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని 'ఎక్స్' వేదికగా పోస్ట్

ఆందోళన చెందవద్దని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచన

సర్జరీ కారణంగానే ఇటీవల రాజకీయ కార్యక్రమాలకు దూరం

## నేడు కృష్ణా జిల్లాలో నారా లోకేశ్ పర్యటన...




కృష్ణా జిల్లాలో పర్యటించనున్న మంత్రి నారా లోకేశ్

పెనమలూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు

పునాదిపాడులో నూతన బాలికల జూనియర్ కళాశాల భవనం ప్రారంభోత్సవం

# కూటమి పాలనకు రెండేళ్లు - నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.

- రెండేళ్ల కూటమి పాలనపై నేటి నుంచి 45 రోజుల పాటు డోర్ టు డోర్ ప్రచారం
- ప్రభుత్వ విజయాలను, హామీల అమలును ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు ఆదేశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- అనుచరులుగా కాదు, నాయకులుగా ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని దిశానిర్దేశం




అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేటి నుంచి 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంత్రుల నుంచి బూత్ స్థాయి కన్వీనర్ల వరకు పార్టీ యంత్రాంగం మొత్తం ఈ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని గుర్తుచేశారు. "94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో మనం గెలిచాం. నాటి ప్రభుత్వ విధ్వంసం, ఘోర తప్పిదాల వల్లే 151 సీట్ల పార్టీ 11 సీట్లకు పడిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి పార్టీల పోరాటాలు, ఎన్నికల వ్యూహాల వల్లే ఈ అద్భుత విజయం

## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?...

### అమిత్ షాకు రాహుల్ గాంధీ ఘాటు లేఖ




- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లేఖ
- జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించిన రాహుల్
- శాంతియుత నిరసనపై పెల్లెట్ గన్స్ వాడారని తీవ్ర ఆరోపణ
- దాడికి అనుమతి ఎవరు ఇచ్చారో చెప్పాలని లేఖలో డిమాండ్

## 'నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ ఆటలు'




- ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు
- "జీవోలు ఇష్టం వచ్చినట్లు మార్చేశారు.
- నాడు-నేడు స్కూళ్లను కొనసాగించాల్సిన బాధ్యత లేదా?.
- ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు" అని బొత్స నిలదీశారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## ఇక ఎన్నికల్లో పోటీ చేయను... రాజకీయాలు కలుషితం అయ్యాయి: సిద్ధరామయ్య

ఢిల్లీ,: కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య సంచలన ప్రకటన చేశారు. తాను 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని, ఎన్నికల రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతున్నానని స్పష్టం చేశారు. అయితే, ప్రజా జీవితంలోనే కొనసాగుతూ ప్రజల పక్షాన తన గొంతు వినిపిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. మండ్య జిల్లాలోని కే.ఆర్. పేట పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాలు ప్రస్తుతం అత్యంత కలుషితమయ్యాయి. నిజాయతీతో కూడిన రాజకీయాలు మనుగడ సాగించే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నాను" అని ఆయన అన్నారు. 2028 నాటికి తన వయసు 82 ఏళ్లకు చేరుకుంటుందని, అప్పుడు ఇప్పుడున్నంత ఉత్సాహంగా, ఆరోగ్యంగా పనిచేయలేకపోవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో అక్కడున్న మద్దతుదారులు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. మరో పదేళ్ల పాటు క్రియాశీల రాజకీయాల్లోనే ఉండాలని వారు సిద్ధరామయ్యను కోరారు. అయినప్పటికీ, ఆయన తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సిద్ధరామయ్య తన నిర్ణయాన్ని ఆదివారం 'ఎక్స్' వేదికగా మరోసారి ధ్రువీకరించారు. "నేను 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, రాజకీయాల్లో చురుకుగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను" అని ఆయన స్పష్టం చేశారు. వరుణ నియోజకవర్గ ప్రజలు తనను మరోసారి పోటీ చేయాలని కోరుతున్నప్పటికీ, తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నికల తీరును గుర్తుచేసుకుంటూ, "అప్పట్లో మేం ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పుడు నియోజకవర్గ ప్రజలే ఆర్థికంగా సహాయం చేసి గెలిపించేవారు. కానీ నేటి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది" అని ప్రస్తుత రాజకీయాల్లో పెరిగిపోయిన ఖర్చు గురించి ఆవేదన వ్యక్తం చేశారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సిద్ధరామయ్య, 2028 నాటికి ప్రజా జీవితంలో 50 ఏళ్లు పూర్తి చేసుకుంటారు. "ఈ సుదీర్ఘ ప్రయాణంలో గెలుపోటములను చూశాను. కానీ, నేను నమ్మిన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా గానీ, నా అంతరాత్మకు విరుద్ధంగా గానీ ఎప్పుడూ ప్రవర్తించలేదు" అని అన్నారు. దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనపై చూపిన ఆదరాభిమానాలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, తన మిగిలిన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేస్తానని సిద్ధరామయ్య తెలిపారు. కాగా, సిద్ధరామయ్య రెండు పర్యాయాలుగా మొత్తం ఎనిమిదేళ్లకు పైగా కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్ర చరిత్రలో ఎక్కువ కాలం సీఎం పదవిలో ఉన్న నేతగా రికార్డు సృష్టించారు. 2013 నుంచి 2018 వరకు పూర్తి ఐదేళ్ల పాటు, ఆ తర్వాత 2023 నుంచి 2026 వరకు రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన గతంలో 2013, 2018, 2024 ఎన్నికల సమయంలోనూ ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ, తాజా వ్యాఖ్యలతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై మరోసారి చర్చ మొదలైంది.

## ఇక ఎన్నికల్లో పోటీ చేయను... రాజకీయాలు కలుషితం అయ్యాయి: సిద్ధరామయ్య

ఢిల్లీ,: కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య సంచలన ప్రకటన చేశారు. తాను 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని, ఎన్నికల రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతున్నానని స్పష్టం చేశారు. అయితే, ప్రజా జీవితంలోనే కొనసాగుతూ ప్రజల పక్షాన తన గొంతు వినిపిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. మండ్య జిల్లాలోని కే.ఆర్. పేట పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాలు ప్రస్తుతం అత్యంత కలుషితమయ్యాయి. నిజాయతీతో కూడిన రాజకీయాలు మనుగడ సాగించే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నాను" అని ఆయన అన్నారు. 2028 నాటికి తన వయసు 82 ఏళ్లకు చేరుకుంటుందని, అప్పుడు ఇప్పుడున్నంత ఉత్సాహంగా, ఆరోగ్యంగా పనిచేయలేకపోవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో అక్కడున్న మద్దతుదారులు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. మరో పదేళ్ల పాటు క్రియాశీల రాజకీయాల్లోనే ఉండాలని వారు సిద్ధరామయ్యను కోరారు. అయినప్పటికీ, ఆయన తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సిద్ధరామయ్య తన నిర్ణయాన్ని ఆదివారం 'ఎక్స్' వేదికగా మరోసారి ధ్రువీకరించారు. "నేను 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, రాజకీయాల్లో చురుకుగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను" అని ఆయన స్పష్టం చేశారు. వరుణ నియోజకవర్గ ప్రజలు తనను మరోసారి పోటీ చేయాలని కోరుతున్నప్పటికీ, తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నికల తీరును గుర్తుచేసుకుంటూ, "అప్పట్లో మేం ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పుడు నియోజకవర్గ ప్రజలే ఆర్థికంగా సహాయం చేసి గెలిపించేవారు. కానీ నేటి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది" అని ప్రస్తుత రాజకీయాల్లో పెరిగిపోయిన ఖర్చు గురించి ఆవేదన వ్యక్తం చేశారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సిద్ధరామయ్య, 2028 నాటికి ప్రజా జీవితంలో 50 ఏళ్లు పూర్తి చేసుకుంటారు. "ఈ సుదీర్ఘ ప్రయాణంలో గెలుపోటములను చూశాను. కానీ, నేను నమ్మిన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా గానీ, నా అంతరాత్మకు విరుద్ధంగా గానీ ఎప్పుడూ ప్రవర్తించలేదు" అని అన్నారు. దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనపై చూపిన ఆదరాభిమానాలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, తన మిగిలిన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేస్తానని సిద్ధరామయ్య తెలిపారు. కాగా, సిద్ధరామయ్య రెండు పర్యాయాలుగా మొత్తం ఎనిమిదేళ్లకు పైగా కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్ర చరిత్రలో ఎక్కువ కాలం సీఎం పదవిలో ఉన్న నేతగా రికార్డు సృష్టించారు. 2013 నుంచి 2018 వరకు పూర్తి ఐదేళ్ల పాటు, ఆ తర్వాత 2023 నుంచి 2026 వరకు రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన గతంలో 2013, 2018, 2024 ఎన్నికల సమయంలోనూ ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ, తాజా వ్యాఖ్యలతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై మరోసారి చర్చ మొదలైంది.

## 37 రోజుల తర్వాత ఈ రోజు ప్రశాంతంగా నిద్రపోయా.. ఇది ఆరంభం మాత్రమే: అభిజీత్ దీప్కే

ఢిల్లీ,: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ), 37 రోజుల సుదీర్ఘ నిరసనకు ముగింపు పలికింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, ఆందోళనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో తాము నిరసనను విరమించుకుంటున్నట్లు ఉద్యమ నేత అభిజీత్ దీప్కే ప్రకటించారు. 30 ఏళ్ల అభిజీత్ నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమం, దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఉదయం తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన వీడియో సందేశంలో అభిజీత్ ఎంతో ప్రశాంతంగా మాట్లాడారు. "37 రోజుల తర్వాత ఈ రోజు ప్రశాంతంగా నిద్రపోయాను. రేపు ఏం చేయాలి, సాయంత్రానికి ఏం జరుగుతుందోనన్న ఆందోళన లేకుండా నా బెడ్‌రూమ్‌లో మేల్కొన్నాను. ఇప్పుడు ఎలాంటి భయం లేదు" అని ఆయన తెలిపారు. ఈ 37 రోజుల పోరాటం అత్యంత కఠినంగా గడిచిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ విజయం తర్వాత తమ పార్టీ ప్రయాణం ఇక్కడితో ఆగదని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అభిజీత్ స్పష్టం చేశారు. "కాక్రోచ్ జనతా పార్టీ ఇంకా సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంది" అని ఆయన పేర్కొన్నారు. తమ నిరసనపై ఎన్నో అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, తమకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నందున, నిన్న జంతర్ మంతర్ వద్ద అందరికీ వ్యక్తిగతంగా కృతజ్ఞతలు చెప్పలేకపోయినందుకు క్షమాపణలు కోరారు. "ఈ దేశం కోసం మీరు చేసిన పోరాటాన్ని నేను ఎప్పటికీ అభినందిస్తాను" అని మద్దతుదారులను ఉద్దేశించి అన్నారు. అదే సమయంలో తమను విమర్శించిన వారికి కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పడం విశేషం. "వారు అడిగిన సరైన ప్రశ్నలు, చేసిన విమర్శల వల్లే మేం మరింత మెరుగుపడి మంచి ఫలితాలు సాధించగలిగాం" అని అభిజీత్ అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమ విజయంతో అభిజీత్ దీప్కే, సీజేపీ పేర్లు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ప్రైవేట్ కంపెనీలపై హెచ్ఆర్సీకి అధికారం లేదు: తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు




హైదరాబాద్, : ప్రైవేట్ కంపెనీలు, వాటి ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదులను విచారించే అధికారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు (హెచ్ఆర్సీ) లేదని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హెచ్ఆర్సీ పరిధి కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, వారి నిర్లక్ష్యానికి సంబంధించిన అంశాలకే పరిమితమని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులు, తమకు పనిప్రదేశంలో వేధింపులు ఎదురయ్యాయని ఆరోపిస్తూ హెచ్ఆర్సీని ఆశ్రయించారు. దీనిపై హెచ్ఆర్సీ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగ వివాదాలు, పనితీరు మదింపు వంటివి యజమాని, ఉద్యోగుల మధ్య ఉండే అంతర్గత వ్యవహారాలని ధర్మాసనం పేర్కొంది. ఇటువంటి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ప్రత్యేక చట్టపరమైన వేదికలు ఉన్నాయని తెలిపింది. ఆరోపణల తీవ్రతను బట్టి హెచ్ఆర్సీ తన అధికార పరిధిని విస్తరించుకోలేదని అభిప్రాయపడింది. ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల వంటి ఫిర్యాదులకు 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ చట్టం)' సరైన మార్గమని ధర్మాసనం సూచించింది. బాధితులు ఆ చట్టం కింద ఏర్పాటైన అంతర్గత కమిటీలను ఆశ్రయించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, హెచ్ఆర్సీ ముందు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను కొట్టివేస్తూ, కంపెనీ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. అయితే, బాధితులు ఇతర చట్టాల ద్వారా న్యాయం పొందేందుకు స్వేచ్ఛ ఉందని తీర్పులో పేర్కొంది.

## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

ఢిల్లీ,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్‌లో దేశ యువత సాధిస్తున్న విజయాలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతరిక్షం నుంచి సైన్స్ ఒలింపియాడ్స్ వరకు వివిధ రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరుస్తోందని, దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఇటీవల విజయవంతమైన 'విక్రమ్-1' ప్రయోగం ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో నింపిందని మోదీ పేర్కొన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యంలో ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్ అని, భారత అంతరిక్ష రంగంలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఒకప్పుడు ఊహించలేనిదాన్ని మన యువ ఆవిష్కర్తలు సుసాధ్యం చేశారని, వారిలో అసాధారణ నైపుణ్యం, పట్టుదల ఉన్నాయని కొనియాడారు. చాలాకాలంగా ప్రైవేటు రంగానికి దూరంగా ఉన్న అంతరిక్ష రంగాన్ని యువత ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని తెరిచామని, దాని ఫలితాలను నేడు ప్రపంచం చూస్తోందని వివరించారు. అంతరిక్ష రంగంలోనే కాకుండా, సైన్స్ రంగంలోనూ మన యువత దేశానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రధాని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సైన్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారని చెప్పారు. ఈ నెలలో జరిగిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో మన విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో మన ఐదుగురు విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించారని, దీంతో భారత్ మొదటి స్థానంలో నిలిచిందని మోదీ హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు స్వర్ణ లేదా రజత పతకాలు సాధిస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. కెమిస్ట్రీ ఒలింపియాడ్స్‌లో పాల్గొన్న విద్యార్థులందరూ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారని, ఇది ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన అని పేర్కొన్నారు. అలాగే, బయాలజీ ఒలింపియాడ్స్‌లో స్వర్ణంతో సహా పలు పతకాలు, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో రెండు స్వర్ణాలు, నాలుగు రజతాలు సాధించారని వివరించారు. దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువత ఇలాంటి ఒలింపియాడ్స్, హ్యాకథాన్లలో పాల్గొని దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ఆసుపత్రి బెడ్‌పై వైఎస్ షర్మిల.. సర్జరీపై స్పష్టతనిచ్చిన ఏపీ కాంగ్రెస్ చీఫ్

అమరావతి,: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించుతూ, తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టత ఇచ్చారు. తనకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపు ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలాన్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి షర్మిల రాష్ట్ర రాజకీయాల్లో చాలా చురుగ్గా ఉంటున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా 'నీట్' పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనలు జరుగుతున్న సమయంలో ఆమె గైర్హాజరుపై పలువురు ప్రశ్నించారు. అయితే, ఆ సమయంలో ఆమె ట్విట్టర్ ద్వారా స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఆమెకు సర్జరీ జరగడమే ఈ విరామానికి కారణమని స్పష్టమైంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్యకర్తల్లో జోష్ పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి, రాజకీయ కార్యక్రమాల్లోకి వస్తారని పార్టీ వర్గాలు, అభిమానులు ఆశిస్తున్నారు.

## 'నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ ఆటలు'

విజయనగరం: నిరుద్యోగుల జీవితాలతో కూటమి ఆటలాడుతోందని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "జీవోలు ఇష్టం వచ్చినట్లు మార్చేశారు. కూటమి పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు" అని బొత్స నిలదీశారు. "డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకత లేదు. కేంద్రంలో కూడా నీట్ పరీక్షలు లీక్‌పై ఇలాంటి కబుర్లు చెప్పారు. అక్కడ ఏమైంది?. విద్యా దీవెన పథకం వైఎస్సార్ తీసుకొచ్చిన పథకం. తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు కొనసాగించారు. వైఎస్ జగన్ ఇస్తామంటే ఎన్నికలు వచ్చాయని కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారు. అందుకే బకాయి ఉంది. అవి ఇవ్వాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందా? లేదా? ..స్పోర్ట్స్ కోటాలో నచ్చిన వ్యక్తులకు డీఎస్సీలో నచ్చిన వ్యక్తులకు ఉద్యోగాలు ఇచ్చేశారు. నియామకాలు అయిపోయాక ఆ జీవోను రద్దు చేశారు. ఏ ఒక్కరికి అయిన నిరుద్యోగ భృతి ఇచ్చారా?. విద్యార్థులు, నిరుద్యోగులను వేదిస్తున్నారు. నాడు-నేడు స్కూళ్లను కొనసాగించాల్సిన బాధ్యత లేదా?. పిల్లలు చెట్లు కింద చదువు కుంటున్నారు. ఎంత అప్రతిష్ట.. ఒక పక్కన విద్యాదీవెన లేదు, నిరుద్యోగ భృతి లేదు, డీఎస్సీలో అక్రమాలు.. ఇంత దారుణమా? ..భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ఏమైనా ఉద్ధరించారా?. విభజన చట్టం ప్రకారం భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి అనుకూలమని కేంద్రం అనుమతులు ఇచ్చారు.. ఎయిర్‌పోర్ట్‌కి చంద్రబాబు 15 వేలు ఎకరాలు కావాలని అన్నారు. ఆ తరువాత 5 వేల ఎకరాలు లాక్కోవాలని చూశారు. మేం పోరాటం చేసాం. మా ప్రభుత్వం ఏర్పడ్డాక 2203 ఎకరాలకు కుదించి అనుమతులు ఇవ్వడంతో పనులు ప్రారంభమయ్యాయి...విజయవాడ ఎయిర్‌పోర్ట్ ఎందుకు ఇంకా విస్తరణ పూర్తి చేయలేదు. ప్రధాని మోదీ పర్యటన తరువాత భోగాపురంలో మేము సభ పెట్టి అన్ని వాస్తవాలు ప్రజలకు వివరిస్తాం. ఎయిర్‌పోర్ట్ భూసేకరణ చేయలేకపోయారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఆఫీస్ విషయంలో అశోక్ గజపతి రాజు జోక్యం చేసుకోవడం తగదు. గురివింద గింజ సామెత గుర్తు పెట్టుకోండి.. మీ గౌరవం కాపాడుకోండి" అని బొత్స సత్యనారాయణ హితవు పలికారు.

## కూటమి పాలనకు రెండేళ్లు - నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం...

సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. "ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు. పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి" అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు. "ఘోర ఓటమి చవిచూసినా ఆ పార్టీ ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. వారి విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. యువతను వారు ఏ విధంగా నిర్వీర్యం చేశారో, యువత భవిత కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని ఆయన అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమైతేనే ప్రతిపక్ష కుట్రలను ఎండగట్టగలమని స్పష్టం చేశారు. "మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం, కానీ ఏమరుపాటు వద్దు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ వివరించాలి" అని ఉద్ఘాటించారు. ప్రజల్లో ఉండటాన్ని ప్రతి నాయకుడు బాధ్యతగా స్వీకరించాలని కర్తవ్య బోధ చేశారు.

## నేడు కృష్ణా జిల్లాలో నారా లోకేశ్ పర్యటన...

అమరావతి,: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ విడుదలైంది. పర్యటన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 10:15 గంటలకు లోకేశ్ కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నూతనంగా నిర్మించిన బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. ఈ కార్యక్రమాలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి. మధ్యాహ్నం 1:00 గంట నుంచి 2:30 గంటల వరకు కంకిపాడులోని అయానా కన్వెన్షన్‌లో జరిగే కార్యక్రమంలో లోకేశ్ పాల్గొంటారు. పెనమలూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు, టీడీపీ శ్రేణులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?...

ఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూలై 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. అయితే, భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు:

1. విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు?
2. సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు? వారిని రంగంలోకి దించింది ఎవరు?

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు.

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. అయితే, రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.

## కే వేదికపై బొండా ఉమ, అంబటి రాంబాబు... చంద్రబాబు కీలక నిర్ణయం!

ఈ క్రమంలో బొండా ఉమ నుంచి తక్షణమే సంజాయిషీ తీసుకోవాలని చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన నుంచి వివరణ స్వీకరించే బాధ్యతను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల గుంటూరులో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి బొండా ఉమ, అంబటి రాంబాబు హాజరయ్యారు. ఇద్దరూ ఒకే వేదికపై ఆశీనులవడమే కాకుండా, ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. నిత్యం చంద్రబాబును, టీడీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే అంబటితో బొండా ఉమ వేదిక పంచుకోవడంపై సొంత పార్టీ శ్రేణుల నుంచే అసంతృప్తి వ్యక్తమైంది. ఈ పరిణామంపై పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు తీవ్ర స్వరంతో స్పందించారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ' అని, 'విషవృక్షం' అని అభివర్ణించిన ఆయన, ఆ పార్టీతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. "కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి, ప్రజలను విడదీయడమే వైసీపీ ఎజెండా. ఆ పార్టీ పన్నే ఉచ్చులో ఎవరూ పడొద్దు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితుల్లోనూ వైసీపీ నేతలతో మన పార్టీ నాయకులు వేదిక పంచుకోకూడదు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని గట్టిగా హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. గతంలోనూ కొందరు నేతలు వైసీపీ నేతలతో కనిపించడం పార్టీ కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే బొండా ఉమ వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. తాజా నిర్ణయంతో, ఈ తరహా విషయాల్లో ఉపేక్షించేది లేదని చంద్రబాబు పార్టీ శ్రేణులకు స్పష్టమైన సందేశం పంపినట్లయింది.

## పాక్‌కు ఊహకందని రీతిలో బదులిస్తాం

లడఖ్: కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవం సందర్భంగా లడఖ్‌లోని ద్రాస్ సెక్టార్‌లో ఉన్న కార్గిల్ యుద్ధ స్మారక స్థూపం వద్ద దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్మీ చీఫ్ జనరల్ ధిరాజ్ సేత్ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ వారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ పాకిస్థాన్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా భారతదేశం ఊహకందని రీతిలో గట్టిగా బదులివ్వగల సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్యపరమైన విజయమే కాదని, భారత సైనికుల అసాధారణ ధైర్యసాహసాలను ప్రపంచం వీక్షించిన చారిత్రక క్షణమని ఆయన కొనియాడారు. 'మన ధైర్యశాలి సైనికులు ఎల్లప్పుడూ అసాధారణ శౌర్యసాహసాలను ప్రదర్శించారు. ఇటీవలే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమై ఏడాది పూర్తయిన సందర్భాన్ని మనం ఘనంగా జరుపుకున్నాం. ఆ ఆపరేషన్ సమయంలో మన వీర జవాన్లు ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్నవారికి ఎప్పటికీ మరువలేని తగిన సమాధానం ఇచ్చారు. భారతదేశం సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లేలా చేసే ప్రతి దుశ్చర్యకు ఇదే ముగింపు ఉంటుందని ఈ వేదిక ద్వారా స్పష్టమైన సందేశం ఇస్తున్నాను' అని హెచ్చరించారు. ఉదయాన్నే ద్రాస్ లోయలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా, ఆర్మీ చీఫ్ జనరల్ ధిరాజ్ సేత్, నార్తర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ తదితర సీనియర్ సైనిక అధికారులు కూడా యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధునాతన లైట్ హెలికాప్టర్ నేతృత్వంలో పారోహెడ్' ఫార్మేషన్‌లో ప్రయాణించిన మూడు హెలికాప్టర్లు అమరవీరుల స్మారకంపై పూలవర్షం కురిపించాయి. శనివారం సాయంత్రం ద్రాస్‌లో సైన్యం 'శౌర్య సంధ్య' కార్యక్రమాన్ని నిర్వహించి, 1999 నాటి ఆపరేషన్ విజయ్‌లో భారత సైనికులు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను గుర్తుచేసుకుంది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి కార్గిల్ పోరులో ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా 'కలశ్'లను అందజేశారు. పాకిస్థాన్ చొరబాటును తిప్పికొడుతూ, మంచుతో కప్పబడిన కొండపై శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించి భారత్ సాధించిన చారిత్రక విజయానికి గుర్తుగా ప్రతి ఏటా జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తారు.

## క్యాంపస్‌లలో డ్రగ్స్ ఘటనలకు కాలేజీ యాజమాన్యాలదే బాధ్యత

స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో యాజమాన్యాలకు అధికారాలు కల్పించడంతో పాటు, వారిని బాధ్యులను కూడా చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక విభాగాన్ని (సెల్) ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా, సులభంగా చేరవేసేందుకు విద్యాసంస్థల్లో టోల్-ఫ్రీ నంబర్లు, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. క్యాంపస్ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచేలా పటిష్ట వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించడం, వారిని డీ-ఎడిక్షన్ కేంద్రాలకు పంపడం, తదనంతరం నేరస్తులను కఠినంగా శిక్షించడం అనే మూడంచెల వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల కేసుల్లో పదేపదే నిందితులుగా మారుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే మరిన్ని పటిష్టమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మధుబాబు, అరబిందో ఫార్మా లిమిటెడ్ ఎండీ నిత్యానందరెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్యగౌర చంద్రదాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద దివీస్ సంస్థ రూ.12.18 కోట్లు, అరబిందో సంస్థ రూ.10 కోట్లను ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం కోసం అందించారు. ఈ మేరకు ఆ చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం కొన్నిచోట్ల సమీకృత వంటశాలలు ఏర్పాటు చేశామన్నారు. అయితే సమీకృత వంటశాలలు ఏర్పాటు చేసిన చోట పరిసర ప్రాంతాల్లోని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం తెలిపారు. ఆ వంటశాలలకు అవసరమైన కూరగాయలు, బియ్యం ఇతర సామగ్రిని ఆ రైతుల నుంచే నేరుగా సేకరించాలని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రైతులకు ఉచితంగా నాణ్యమైన విత్తనాలను అందిస్తూ, వారిని సేంద్రియ వ్యవసాయం, పంటమార్పిడి వైపు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా సీఎ?సఆర్ ఫండ్‌ను అందించిన రెండు సంస్థలను సీఎం రేవంత్ అభినందించారు. ప్రభుత్వాలు తెచ్చే చట్టాలు కార్యరూపం దాల్చాలంటే ఉన్నతాధికారుల చిత్తశుద్ధి, పనితీరు, వేగవంతమైన సేవలు అవసరం. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం చేసే చట్టాలు అమలు కావాలంటే మార్గదర్శకాలు, జీవోలు విడుదల కావాల్సి ఉంటుంది. దాంతో అవి క్షేత్రస్థాయిలో అమలవుతాయి. వాటి ఫలితాలు, ఫలాలు ప్రజలకు అందుతాయి. అయితే, రేవంత్ సర్కార్ తల్లిదండ్రుల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతగా చట్టాన్ని తీసుకువచ్చింది. తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే ఉద్దేశంతో ఈ చట్టం చేశారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ పేరెంట్స్ సంరక్షణ గురించి పట్టించుకోవడం లేదని గత కొన్నేండ్లుగా అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. పిల్లలు మంచి ఆర్థిక స్థితిలో ఉన్నా... కన్నవారి గురించి పట్టించుకోవడం లేదనే ఉద్దేశంతో సీఎం రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిదండ్రుల సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ ఏడాది మార్చి 29న దీనిని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుకు గవర్నర్?ఆమోదముద్ర వేశారు. ఈ చట్టం లక్ష్యాన్ని, సంకల్పాన్ని అన్ని వర్గాల ప్రజలు హర్షించారు. మానవ సంబంధాలు మంటగలుస్తున్న ఈ తరుణంలో బిల్లులు తెచ్చి తల్లిదండ్రుల సంరక్షణ చూడాలని చెప్పాల్సి రావడం బాధకరమే అయినా.. తప్పడం లేదని ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించారు. ఈ చట్టాన్ని వెంటనే అమల్లోకి తేవాలని కోరారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని, పిల్లలు భక్తితో కాకపోయినా భయం తోనైనా.. తల్లిదండ్రులను చూసుకోవాలన్నదే తమ ప్రయత్నమని సీఎం రేవంత్ స్పష్టంచేశారు .పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా దారపోస్తారని, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక పేరెంట్స్‌ను పట్టించుకోవడం లేదని సీఎం మండిపడ్డారు. తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం

## తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని చెర్వుగట్టు జడల రామలింగేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు గౌరవ ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థన చేశారు. ఆలయ అర్చకులు తొలి ఏకాదశి విశిష్టత ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురుంచి ఎమ్మెల్యే గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. విద్యార్థుల విజయానికి కాంగ్రెస్ అండ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సాగించిన నిరంతర పోరాటం.. విద్యార్థుల పోరాట ప్రతిమ ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు..నీట్ సహా పలు జాతీయ స్థాయి ప్రవేశ, నియామక పరీక్షల్లో చోటుచేసుకున్న ప్రశ్నాపత్రాల లీకేజీలపై మొదటి నుంచి రాహుల్ గాంధీ విద్యార్థుల తరఫున గళమెత్తారని, పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ అరెస్టులు, దాడులను సైతం ఎదుర్కొన్నారని గుర్తు చేశారు..విద్యార్థుల గొంతుకగా నిలిచిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాలన్నీ ఐక్యంగా చేసిన పోరాటమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైందన్నారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, విద్యార్థుల న్యాయమైన పోరాటానికి దక్కిన విజయమని, ప్రజాస్వామ్య బలానికి నిదర్శనమని పేర్కొన్నారు..విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేసే ఏ శక్తినైనా కాంగ్రెస్ పార్టీ నిలదీస్తుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ యువతకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్న దుష్టశక్తులను ప్రజల సహకారంతో తరిమికొట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం కలిసి కట్టుగా పోరాడుతుందన్నారు.విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## చెరువుగట్టు గ్రామంలో అగ్నిప్రమాదం, సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం సంఘటన . స్థలానికి సందర్శన.

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన దుకాణదాలతో మాట్లాడి వారి ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకొన్నారు.చిన్నచిన్న దుకాణం నడుపుకునే 20 మందికి పైగా పూర్తిగా దగ్ధం కావడంతో వారికి ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద ?20,000 ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున అందించవలసిన సహాయ సహకారాలు విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశం.ప్రభుత్వ విపనకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పలు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో నష్టపోయిన దుకాణదారులతో మాట్లాడి వారి ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకొని చిన్న చిన్న దుకాణాలు నడుపుకొనే 20 పైగా షాప్ లు పూర్తిగా దగ్ధం అవ్వటంతో వారికి ఒక్కొక్కరికి తక్షణ సహాయం క్రింద 20,000 రూపాయలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారికి అందించటమే కాకుండా జరిగిన నష్టంపై ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాయ సహకారాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో అగ్నిమాపక భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, విద్యుత్ వ్యవస్థను పూర్తిగా పరిశీలించి అవసరమైన మరమ్మతులు. చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాహుల్ గాంధీ విజయం నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్..దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ పై ఉద్యమిస్తున్న విద్యార్థి యువతకు మద్దతుగా నల్గొండ క్లాక్ టవర్ వద్ద సంఘీభావంగా నల్గొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. రాహుల్ గాంధీ సాహసోపేతమైన పోరాటానికి కేంద్రం తలవంచి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. విద్యార్థి యువతకు తోడుగా రాహుల్ గాంధీ మద్దతు తెలపడంతో మోడీ సర్కార్ తలవంచిందని పేర్కొన్నారు. విద్యార్థి యువత నిజమైన దేశభక్తులని వారి పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. 2029 లో ప్రజాయుధానికి మోడీ సర్కార్ గద్దె దిగక తప్పదని రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు. 25 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు చీకటిలోకి నెట్టిన మోడీ పార్లమెంటులో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ సుధ బాల కృష్ణ,వైస్ చైర్మన్ భార్గవ్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ సామి,మండల అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి,జడల చిన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్‌రెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసయ్య, మాద యాదగిరి, రఘు మారెడ్డి, పున్న పవన్ కుమార్,లింగాల వెంకన్న, పగిళ్ల రాజు , చల్లపల్లి గౌతమ్, ధమనూరి అశోక్,పగిళ్ల శివ,వేముల గోపీనాథ్, జమ్ము అశోక్ , పెరుమండ్ల నరేష్, ఇందనూరి శ్రీను, జోలం మహేష్, హరీష్ దొండ రమేష్ యాదవ్ , చింతమల వెంకటయ్య,మహేష్, కాటం వెంకన్న, మధు ప్రసాద్, బలం మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.....

## బంజారాహిల్స్, హైదరాబాద్

విద్యార్థుల విజయాన్ని సీఎం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటుయువతకు ఇచ్చిన హామీలపై ఎక్కడ నిలదీస్తారోనని మీరే ఊరేగింపులు చేస్తారా?తెలంగాణ యువతకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిన చరిత్ర మీదిఇకనైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తెలంగాణ యువత మిమ్మల్ని గద్దె దించటం ఖాయంతెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత 36 రోజుల పాటు ఉద్యమం చేసి కేంద్రం దిగి వచ్చేలా విద్యార్థులు చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన స్థితి తెచ్చారు. వెయ్యి శాతం ఇది విద్యార్థులు సాధించిన ఘన విజయం. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నించటం సిగ్గుచేటు.విద్యార్థుల ఘనతను తాము సాధించినట్లు నాలుగు గంటల పాటు నగర వీధుల్లో ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నాయకులు ఊరేగింపు చేశారు. కాంగ్రెస్ ఫెయిల్యూర్స్ ను విద్యార్థులు ఎక్కడ నిలదీస్తారోనని ముందుగానే ముఖ్యమంత్రి బయటకు వచ్చి ఊరేగింపులు చేశారు. విద్యార్థులు, యూత్ ను పట్టించుకోని ముఖ్యమంత్రి 21 ఏళ్లకే యువత పార్లమెంట్ లో ఉండేలా బిల్లు తెస్తామని చెబుతున్నారు. 21 ఏళ్లకే పార్లమెంట్ లో యువతకు అవకాశం కల్పించాలన్న జ్ఞానోదయం కలగటం సంతోషమే. కానీ యువతకు ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఏదీ మీరు చేయలేదు. అందుకే మిమ్మల్ని యువత నమ్మే అవకాశం లేదు. అసెంబ్లీలో ఏ బిల్లు పెట్టిన సరే...కేంద్రం వద్ద ఆ బిల్లు పాస్ కాకుండా లాలూచీ పడుతున్నారు. ఆ విషయం బీసీలకు, తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి అట్టహాసంగా వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదు. కొవ్వొత్తులు పట్టుకొని ఉరేగితే విద్యార్థులు మిమ్మల్ని నమ్మరు. మీ చరిత్ర అందరికీ తెలుసు. ఇకనైనా యువతకు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఇదే యువత మిమ్మల్ని గద్దె దించుతారు.

## బోనాల జాతర లో పాల్గొన్న పువ్వాడ



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో తోట రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల మహోత్సవంలో మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతను చాటిన త్రివేణి పేరెంట్స్ డే వేడుకలు



లోకల్ గైడ్. ఖమ్మం“మాతృదేవో భవ... పితృదేవో భవ” అనే భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతూ త్రివేణి టాలెంట్ స్కూల్స్‌లో పేరెంట్స్ డే సెలబ్రేషన్స్--2026ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులే ప్రతి బిడ్డకు తొలి గురువులని, వారి ప్రేమ, త్యాగం, మార్గదర్శకత్వమే పిల్లల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, కుటుంబ విలువలు, సంస్కృతి, క్రమశిక్షణ, నైతికతలను పిల్లల్లో పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అమూల్యమని అన్నారు. పాఠశాల--తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు కవితలు, పాటలతో అలరించగా, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సంప్రదాయబద్ధంగా పాదపూజ నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షతలు వేసి ఆశీర్వదించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు కిడ్స్ ఇంచార్జ్ స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందన పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి జ్ఞాపకార్థంగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య ఆప్యాయతను మరింత బలోపేతం చేస్తూ భావోద్వేగ వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### దళిత ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను ఖండిస్తూ ఎల్బీనగర్‌లో నిరసన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎల్బీనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదుల పరశురామ్ మాదిగ మాట్లాడుతూ.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. శామ్యూల్ ఉద్యమ కాలం నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ, పోరాటాల ద్వారా ప్రజా నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. తానే టికెట్ ఇప్పించానని, డబ్బులు ఖర్చు పెట్టానని చెప్పడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత మూడు దశాబ్దాలుగా దళితులకు సరైన ప్రాతినిధ్యం, మంత్రి పదవులు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజగోపాల్ రెడ్డి వెంటనే మందుల శామేలుకు, తుంగతుర్తి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే మునుగోడు నియోజకవర్గంలోని దళితులను ఏకం చేసి కోమటిరెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ పీపుల్స్ ఫెడరేషన్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, మందుల శామేలుకు బీసీ పీపుల్స్ ఫెడరేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇంకా ఆధిపత్య రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధుల గురించి “మేమే టికెట్ ఇచ్చాం, మేమే ఎమ్మెల్యేలను చేశాం” అని మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. గతంలో కూడా నల్గొండ జిల్లాలో వెనుకబడిన వర్గాల నాయకులను అణచివేసే ప్రయత్నాలు జరిగాయని ఆయన ఆరోపించారు. కోమటిరెడ్డి సోదరులు తమ వ్యాఖ్యల విషయంలో సంయమనం పాటించాలని, లేకపోతే దళిత, బహుజన సంఘాలు కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని ఉధృతం చేస్తాయని హెచ్చరించారు.ఈ నిరసనలో పాల్గొన్న నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ పీపుల్స్ ఫెడరేషన్ ఫౌండర్ అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్, తెలంగాణ దళిత సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఈదుల పరశురాం మాదిగ,తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి గోరా.శ్యాంసుందర్ గౌడ్ తెలంగాణ దళిత స్టూడెంట్ ఫెడరేషన్ మచ్చ గిరి, బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ తెలంగాణ ఉద్యమకారుడు కారింగుల నరేందర్ గౌడ్ లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలను కుదిపీ వేసిన దేశ వ్యాప్త విద్యార్థి సంఘాల పోరాటాలు...



దేశ సమగ్రతకు రాజ్యాంగ బద్ధ రక్షణ స్ఫూర్తికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతో అవసరం..

కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రవరం అంజిరెడ్డి.....

**లోకల్ గైడ్ న్యూస్ 26 కొందుర్గ్..2026 మే నెలలో జరిగిన నీట్ యు జి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, యువత తీవ్ర ఆందోళన బాటపట్టారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న వరుస అక్రమాలు, పరీక్షల లీకేజీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'కాక్రోచ్ జనతా పార్టీ' మరియు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా బృహత్తర నిరసన ప్రారంభించారు జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత దాదాపు 36 రోజుల పాటు వారు పోరాటం సాగించారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రారంభమైన ఈ ఉద్యమానికి సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతు తెలపడమే కాకుండా 26 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. నిరసన క్రమంగా ఉధృతం కావడంతో, జూలై నెలలో పార్లమెంట్ వైపు శాంతియుతంగా ప్రదర్శనగా వెళ్తున్న విద్యార్థులను అడ్డుకునేందుకు ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ ప్రయోగించడమే కాకుండా, టియర్ గ్యాస్ బాష్పవాయువుగోళాలు రువ్వారు. ఈ పోలీసుల బలప్రయోగంలో పలువురు విద్యార్థులు గాయపడటంతో దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు మరింత తీవ్రమయ్యాయి.**

**విద్యార్థి ఉద్యమం - కేంద్రంతో చర్చలు...**

విద్యార్థులు ప్రధానంగా మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపరీక్షా అక్రమాల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారంనిరసనకారులపై పెట్టిన కేసుల రద్దువివాదం ముదురుతుండటంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థి నాయకులతో చర్చలు జరిపింది. మిగిలిన అంశాలపై సానుకూలత వ్యక్తమైనప్పటికీ, “విద్యాశాఖ మంత్రి రాజీనామా లేనిదే పోరాటం ఆపేది లేదు” అని విద్యార్థులు స్పష్టం చేశారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జూలై 25, 2026 చర్యలు తీవ్రరూపం దాల్చడం, సీబీఐ విచారణలో లీకేజీ నిజమేనని తేలడం, ఉపాధ్యాయులు-విద్యార్థుల నుండి వచ్చిన ఒత్తిడితో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి జూలై 25, 2026న రాజీనామా చేశారు. 1 తన రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్నది:“ఈ దేశ యువత గందరగోళంలో చిక్కుకోకూడదు. జంతర్ మంతర్ వద్ద ఏర్పడిన పరిస్థితులను, దేశ ఐక్యతను దెబ్బతీసే దేశవ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదు. విద్యార్థుల భవిష్యత్తు చట్టపరమైన చిక్కుల్లో పడకూడదనే ఉద్దేశంతోనే, నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి నా రాజీనామాను సమర్పిస్తున్నాను. మరి అలాగే ఇంత పెద్ద ఎత్తున యువ మేధస్సు సామాజిక కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులు మరియు కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి వీరోచిత పోరాటం మరువ లేనిది...అని ఆయన మీడియాతో మాట్లాడారు..”

## విద్యార్థిని యమల మానస మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం..



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం నగరంలోని జయనగర్ కాలనీకి చెందిన 56వ బూత్ దీపిక శ్రీమతి స్వరూప రాణి గారు, శ్రీ ఖాసిం గారిని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు ఈరోజు పరామర్శించారు.ఇటీవల అకాల మరణం చెందిన వారి కుమార్తె, విద్యార్థిని యమల మానస మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ యమల మానస చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వరూప రాణి, ఖాసిం దంపతులను ఓదార్చిన పువ్వాడ అజయ్ కుమార్ గారు, మానస ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీరని విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా కొనగంటి వరప్రసాద్ గారి చేతుల మీదుగా డివిజన్ నాయకులు ₹20,000 (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, పార్టీ నాయకులు కొనకంచి వరప్రసాద్, కాట్రాల శ్రీరాములు, సద్దాం షేక్, ఆకుల వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు కాట్రాల దినేష్,పురం వెంకన్న, పొన్నం సుబ్బారావు, ప్రసాద్రావుల రామారావువేముల నర్సయ్యపురం రమేష్ తదితరులు పాల్గొని మానస మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అశ్వారావుపేట బీఆర్ఎస్ లో ముదిరిన వర్గపోరు!

కేటీఆర్ జన్మదిన వేడుకల్లో భగ్గుమన్న విభేదాలు

సగంలోనే వెళ్లిపోయిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

మండల అధ్యక్ష పదవి రచ్చ నైరాశ్యంలో గులాబీ శ్రేణులు




లోకల్ గైడ్ : అశ్వారావుపేట అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ ప్రజాక్షేత్రంలోకి వెళ్లి పోరాడాల్సిన ప్రతిపక్ష పార్టీ, క్షేత్రస్థాయిలో మాత్రం సొంత వర్గపోరులో తలమునకలవుతోంది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, పదవుల కోసం నాయకులు కొట్టుకు చస్తుండటంతో గులాబీ పార్టీ గ్రాఫ్ రోజురోజుకూ పాతాళానికి పడిపోతోంది.

### కేటీఆర్ వేడుకల్లో రచ్చకెక్కిన పంచాయితీ!

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట బీఆర్ఎస్ లోని అంతర్గత విభేదాలను తీవ్రస్థాయిలో బయటపెట్టాయి. పట్టణంలోని సీనియర్ నాయకుడు కోటగిరి సీతారామస్వామి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చ నాగేశ్వరరావు తీరు తీవ్ర వివాదాస్పదమైంది.స్థానిక నాయకులను గదిలోకి పిలిచి, మండల అధ్యక్ష పదవిని జూపల్లి రమణారావుకు అప్పగిస్తున్నట్లు ఆయన ఏకపక్షంగా ప్రతిపాదించారు. అయితే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్వయంగా పోటీ చేసి తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయి, పార్టీ కోసం కష్టపడిన కాసాని వర్గం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తన నిర్ణయాన్నే రుద్దేందుకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే, కాసాని వర్గం నిరసన తెలిపేసరికి ఆగ్రహంతో జన్మదిన వేడుకలను మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారు. పార్టీలో ఉండేవారు ఉంటారు, పోయేటోళ్లు పోతారు అంటూ ఆయన వ్యాఖ్యానించడంపై కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### కష్టపడ్డ నాయకులకు మొండిచేయేనా

గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి, పార్టీ కోసం నష్టపోయిన నాయకులను విస్మరించి, తన అనుకూల వర్గానికే పీఠం వేయాలని మాజీ ఎమ్మెల్యే చూస్తున్నారని కార్యకర్తలు మండిపడుతున్నారు. ఆయన ఏకపక్ష వైఖరిని, నాయకత్వ లోపాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో కాసాని వర్గం ఈ వివాదాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు కేటీఆర్ అపాయింట్‌మెంట్ కూడా తీసుకున్నట్లు సమాచారం. ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చి, 6 గ్యారంటీలు 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ విధానాలను ఎండగట్టాల్సిన బీఆర్ఎస్ నాయకులు, ఇలా వీధిపోరాటాలకు దిగడం సిగ్గుచేటని, ఇదే పరిస్థితి ఉంటే అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని బీఆర్ఎస్ క్షేత్రస్థాయి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధిష్టానం జోక్యం చేసుకుంటుందా

అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత స్థానిక ఎన్నికల్లోనైనా సత్తా చాటుతామనుకుంటే, పార్టీ రెండు ముక్కలై కొట్టుకోవడం శ్రేణులను తీవ్ర అయోమయానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా నియోజకవర్గంలో గులాబీ అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని, వర్గపోరుకు ఫుల్‌స్టాప్ పెట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు. వర్గ రాజకీయాలను పక్కనబెట్టి, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడిన వారికి మండల ఇన్‌చార్జిగా అవకాశం కల్పిస్తేనే బీఆర్ఎస్ పుంజుకుంటుందని భావిస్తున్నారు. మరి నాయకత్వం సరైన నిర్ణయంతో పార్టీని కాపాడుతుందో లేక వర్గపోరుతో ముంచేస్తుందో వేచి చూడాల్సిందే.

## ఆర్టీసీ కార్మికుల కోసం హక్కుల కోసం స్టాఫ్ ఉవర్కర్స్ ఫెడరేషన్ ను గెలిపించండి.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ఆర్టీసీ రక్షణ- కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న కార్మిక వారధి- పోరాటాల సారధి స్టాఫ్ ఉ వర్కర్స్ ఫెడరేషన్ ను ఆదరించి రాబోయే ఆర్టీసీ ఎన్నికల్లో గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు పిలుపునిచ్చారు .ఆదివారం నల్గొండ డిపోలో ఆర్టిసి కార్మికుల సంపూర్ణ ఉద్యోగ భద్రత, ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన చర్చల సారాంశం, భవిష్యత్తు పరిష్కారాలు, మార్గాలు కార్మికుల్లో ముఖాముఖి కార్యక్రమాన్ని రీజియన్ కమిటీ చేపట్టింది,, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి యస్ రావు మాట్లాడుతూ తమ సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు కార్మికుల హక్కుల రక్షణ కోసం ఆర్టీసీ పరిరక్షణ కోసం పనిచేస్తుందని అనేక ఐక్య పోరాటాలు చేశామని కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ముందుకు పోతున్న సంఘానికి కార్మిక వర్గం అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఇటీవల కాలంలో జరిగిన సమ్మె చర్చలో భాగంగా యాజమాన్యం ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను పెట్టామని ఉద్యోగ భద్రత,ఆర్టీసీ కార్మికుల విలీనం పై అధ్యయనం చేసి ఉద్యోగ భద్రతకు ఆటంకంగా ఉన్న రెగ్యులేషన్స్ మార్చాలని డిమాండ్ చేస్తున్న ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ దేనిని అన్నారు. రెండు నెలలు కావస్తున్న ఈడీల కమిటీలతో అంశాలు అమలు చేయడం కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, జూనియర్ అసిస్టెంట్ పాసైన కార్మికులకు వెంటనే పోస్టింగులు ఇచ్చి రెగ్యులర్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుండి ఆర్టీసీల్లో యూనియన్ కార్యకలాపాలు అనుమతి లేకున్నా కూడా కార్మికులకు వెన్నంటే ఉంటూ వారి కష్టాల్లో నష్టాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉన్న సంఘం ఎస్ డబ్ల్యూ ఫ్ దేనని అన్నారు. విలీన ప్రక్రియలో ఎస్డబ్ల్యూఎఫ్ ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గా ఐక్యత కోసం కార్మికుల హక్కుల కోసం పనిచేసే సంఘాన్ని ఎఫ్ డబ్ల్యూ ఫ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, కోశాధికారి బైరు కాంట్లం సిఐటియు జిల్లా కార్యదర్శి సలీం జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య,పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులు యం. సి మౌళి, నరసింహయ్య, గద్దర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కష్టమర్లకు మంచి భోజనం అందించాలి

### కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్

కొత్తూర్ నాట్కో కంపెనీ ముందు 7 హిల్స్ బిర్యాని (ఫాస్ట్ ఫుడ్) పాయింట్ ప్రారంభం

ప్రొపరేటర్ రమేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్ గౌడ్




కొత్తూర్ జులై 26 (లోకల్ గ్రైడ్)కష్టమర్లకు మంచి భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో కంపెనీ వద్ద ప్రోపరేటర్ రమేష్ నాయక్ ఏర్పాటు చేసిన 7 హిల్స్ బిర్యానీ ను ప్రారంభోత్సవంలో సర్పంచ్ గబ్రు చౌహాన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,చిలకమర్రి నరసింహ, చింత సాయి తేజేశ్వర్, నరసింహ గౌడ్,విక్రమ్,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం

అకాల మరణంతో దుఃఖంలో ఉన్న సహ విద్యార్థిని కుటుంబానికి

అండగా నిలిచిన 2002--03 బ్యాచ్ మిత్రులు



లోకల్ గైడ్, ఆమనగల్లు జులై 26కాలం మారినా, పరిస్థితులు మారినా నిజమైన స్నేహబంధం మాత్రం చెదరదని రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002--03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరోసారి నిరూపించారు.తమ సహ విద్యార్థిని రాధిక భర్త ఇటీవల అకాల మరణం చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న ఆమె కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, బాధలో తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. అంతేకాక తమకు తోచిన మేర ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, స్నేహం అనేది పాఠశాల రోజులకే పరిమితం కాదని, కష్టసుఖాల్లో పరస్పరం అండగా నిలబడటమే నిజమైన స్నేహబంధానికి అర్థమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ బ్యాచ్‌లోని ప్రతి సహచరుడికి అవసరమైనప్పుడు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహ, గోవర్ధన్, మల్లేష్, సదానందం, మహేష్, జంగయ్య, బిక్షపతి, కేశవులు, వెంకటేష్, చంద్రకాంత్, సురేష్, విమలమ్మ, నిట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. తమ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన మిత్రులందరికీ రాధిక కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

కొత్తూర్ నాట్కో కంపెనీ ముందు 7 హిల్స్ బిర్యాని పాయింట్ ను ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహాన్

సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్



కొత్తూర్ జులై 26 ( లోకల్ గైడ్)జీవితమంటేనే ఎన్నో ఆటుపోట్లు. అన్నిటినీ తట్టుకొని ముందుకు వెళితేనే జీవనం సాగించగాలుగుతామని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో కంపెనీ (సిడి తండా చౌరస్తాలో) ప్రోపరేటర్ రమేష్ నాయక్ ఏర్పాటు చేసిన 7 హిల్స్ బిర్యానీ ను సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన




సూచించారు.ఈ కార్యక్రమంలో సదానందం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసి రామ్ నాయక్,ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,నాయకులు ఆకుల జ్ఞానేశ్వర్,చందర్,కిషన్ నాయక్,లింబ్య,సేవియా,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్, బిజెపి నాయకుడు హేమంత్ నాయక్,బాబు నాయక్, రవీందర్ నాయక్,రాజు నాయక్,రవీందర్ నాయక్, రంజిత్ నాయక్,నరేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సురేందర్ రెడ్డి ప్యానెల్ ఏకగ్రీవ ఎన్నిక




లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (౦+జ+టూ) ఖమ్మం జిల్లా ఎన్నికలు స్థానిక ౯=ఉదీ+చీ= ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు, ఎన్నికలలో డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున అధ్యక్షులు డా. పి విజయ్ కుమార్, కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కోశాధికారి డా. ఎస్ శ్యామలాదేవి, ఉపాధ్యక్షులుగా డా. కుక్కల కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు డా. ఎన్ మాధవరావు హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ గోపి మాట్లాడుతూ డా. కే సురేందర్ రెడ్డి గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా జూనియర్ కళాశాల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ధి పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని ఎన్నుకోవటం అభినందనీయమని తెలియజేశారు. డా. ఎన్ మాధవరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వంతో కలిసి పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డి రమేష్ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో డా. కే కిరణ్ కుమార్, డా. పానుగోటి రవికుమార్, డా. వి బ్రహ్మం, డా. బూరుగు శ్రీనివాస్, డా. డి సుజాత, డా. ఐ కిరణ్ కుమార్, పి శ్రీనివాస్, డా. ఎస్ బాబు, డా. పూర్ణచంద్రరావు, డా. శ్యాం ప్రసాద్, డా. శ్రీనివాస్ కుమార్, సిహెచ్ మల్లేశం, డా డి అరుణ, డా . శ్రీరామ్ రాకేష్, కే. రవికుమార్, డా. సిహెచ్ శ్రీనివాస్, డా. గంటయ్య గుప్తా, డా. సర్వేశ్వరరావు, సుజిత్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జేపీసీ చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మంలో ఘనంగా సన్మానంతెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన చైర్మన్‌గా తిరుమలాయ పాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది గుండా కరుణాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం కస్బాబజార్‌లోని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) కార్యాలయంలో ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల హక్కుల పరిరక్షణకు ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొందరు స్థానికేతర వ్యాపారులు పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారని, దీనివల్ల తెలంగాణ రాష్ట్ర ఖజానాతో పాటు ప్రజల ప్రయోజనాలకు భారీ నష్టం వాటిల్లుతోందని తెలిపినారు. ఇటువంటి అంశాలపై సంబంధిత యంత్రాంగం దృష్టి సారించాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, ఎంపీజే వ్యవస్థాపకుడు హైదర్ అలీ, ప్రధాన కార్యదర్శి నాసర్, సతీష్, కోశాధికారి అబ్దుల్ హకీమ్, జిల్లా నాయకులు రఫీ, రజ్జబ్ అలీ, అహ్మద్, సేవా బ్యాంకు మేనేజర్ రఫీ, రజాక్, తెలంగాణ ఉద్యమకారులు ఆసిఫ్, బురహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాల ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.

కరువు అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేయాలి

సిపిఎం నేత జూలకంటి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలని విద్యార్థి యువజన సంఘాలు సమరశీల పోరాటాలు చేయడంతో రాజీనామా చేశారని, ఇది ప్రజాస్వామ్య శక్తుల విజయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం నాడు సిపిఎం జిల్లా కార్యాలయంలో మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం నియంతగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయించిందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్కరణలు, నాలుగు లేబర్ కోడ్స్, వ్యవసాయ నల్ల చట్టాలను దొంగ చాటున తీసుకొచ్చిందని చెప్పారు. వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా విరమించుకుంటున్నామనీ నరేంద్ర మోడీ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ లో గాని ఇతర ప్రవేశ పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని చెప్పారు. గతంలో పేపర్లు లీకేజీ చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే నేటి నీటి పరీక్ష పేపర్ లీక్ కావడంతో 22 మంది విద్యార్థులు ప్రాణాలను తీసుకున్నారని గుర్తు చేశారు. 22 ప్రాణాలు కేంద్ర ప్రభుత్వం చేసిన హత్యలుగా గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలని చేసిన ఆందోళనలో విద్యార్థుల పైన లాఠీ చార్జీలు చేసి అనేక మందిపై కేసులు నమోదు చేసిందని, ఉద్యమంలో తీవ్రవాదులు ఉన్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.ఆందోళనకారులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలినినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇలాగానే పరిస్థితి ఉంటే ప్రాజెక్టుల్లో నీళ్ళు ఎండిపోయి రాబోయే కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ గోదావరి నదుల్లో ఉన్న నీటిని అంచనా వేసి మనకు రావాల్సిన వాటాను తీసుకొచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ రంగ పరిస్థితులను చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మేము చేసిన సర్వేలలో అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి తగిన పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరువు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి తాగునీటి అవసరాల కోసం ఎఎంఆర్ పి, నాగార్జునసాగర్ కాలువలకు నీటి విడుదల కోసం ఒత్తిడి తేవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నల్లగొండ జిల్లాలో సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



నారాయణపేట జూలై 26లోకల్ గైడ్.:నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ స్వగృహంలో బిజెపి నాయకులు దేశ ప్రధాని నరేంద్రమోడీ మన కీ బాత్ కార్యక్రమాన్ని టీవీ లో వీక్షించారు.ఈ మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ డిఫె న్స్ టెక్నాలజీలో భారత్ కు సాటి లేదని,యువ శాస్త్ర వేత్తలు అందుకు కారణమ ని కొనియాడారు.కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరులైన జవాన్లకు నివా ళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ మాట్లాడుతు ఒక దేశ ప్రధాని ప్రతి నెల మన్ కీ బాత్ ద్వారా అన్ని అంశాలపై దేశ ప్రజలతో తన బావాలు పంచుకోవడం విశేషమని అన్నారు. మన్ కీ బాత్ వీక్షించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ,కౌన్సిలర్ ప్రభాకర్,నాయకులు కృష్ణ,శ్రీనివాస్,ప్రమీలబాయి,హన్మతురావు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర



నారాయణపేట జూలై 26:నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహర్ పేట లో ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆదివారం ద్వాదశి నీ పుర స్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.స్వామివారికి అభిషే కం,ప్రత్యేక అలంకరణ చేసి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.జాతర ఉత్సవాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని బిజెపి జిల్లా అధ్య క్షుడు సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ, మున్సిపల్ కౌన్సిలర్ లు అపిరెడ్డి పల్లి రాము, కే.ప్రభాకర్,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, నాయకు లు వడ్డే దత్తు, శ్రీనివాస్ తదితరులుఉన్నారు.వారిని ఆల య కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానిం చారు.

## 3వ వార్డులో దిష్టిబొమ్మలా విద్యుత్ స్తంభాలు

**తీగలు స్మార్చకపోతే ఆందోళన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ**



నారాయణపేట జూలై 26:నారాయణపేట మున్సిపాలిటీ 3వ వార్డులో గత పాలకవర్గం ఎన్నికల సందర్భంగా విద్యుత్ స్తంభాలు పాతి దిష్టి బొమ్మల్లా వదిలేశారని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అన్నారు.స్తంభాలకు వైర్లు బిగించాల ని గత కొంతకాలంగా విద్యుత్ అధికారులతో పాటు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఆవేశం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్క రిస్తామని ఉద్దేశంతో ప్రజలు తమను గెలిపించారని దీంతో కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులకు ఎన్నిసార్లు తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరిస్తామ ని హామీలు ఇస్తున్నారు కానీ ఆచరణలో మాత్రం అధికారులు చూపడం లేదని ఆరోపించారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమా వేశంలో తమ వార్డులో సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారు పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు ఆ సమ స్యలపై అధికారులు ఎందు కు దృష్టి సారించలేదని అన్నారు. అంతేకాకుండా విద్యుత్ అధికారులకు కూడా స్తంభాలకు వైర్లను బిగించాలని విన్నవించిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వివరిస్తున్నా రని అన్నారు. కాలనీలోని విద్యుత్ స్తంభాలకు వైర్లను బిగించి లైట్లు వేస్తే ప్రజలు రాత్రి సమయాల్లో తమ తమ ఇళ్లకు చాలా సౌకర్యం గా ఉంటుందన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కాలనీలో నెలకొ న్న సమస్యలపై పరిష్కరిం చాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు అధికారులతో కలిసి వాటి లోని సమస్యలను వారి కళ్లకు చూపించిన కూడా ఇంతవరకు అధికారులు సమస్యలను పరిష్కరించ డంలో నిర్లక్ష్యం వహించడం ఇది ఎంతవరకు సమంజస మని ఆమె ప్రశ్నించారు. స్తంభాలకు వైర్లు వేయడం లో నిర్లక్ష్యం చేస్తూ ప్రజలు రాత్రి సమయాల్లో విష పురుగుల దాడి నుండి తమ ఇంటి నుండే రావ డానికి ప్రజలు భయపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభా లకు వైర్లు బిగించాలని లేనిపక్షంలో కాలనీవాసుల ప్రజలతో కలిసి విద్యుత్ జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఆమె హెచ్చరించారు. దీంతోపాటు మూడో వార్డులో ప్రధాన రోడ్ల గుండా పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింద ని ప్రజల ఆరోగ్యాన్ని కాపా డేందుకు వార్డులో చెత్తాచె దారాన్ని వెంటనే తొలగిం చాలనికోరారు..అంతేకాకుండా వార్డులో పిచ్చికు క్కలను కూడా నివారించేం దుకు తగు చర్యలు తీసుకో వాలని ఆమె మున్సిపల్ అధికారులకు సూచించారు.

## 29న పేటలో మెగా రక్తదాన శిబిరం

**డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి**

నారాయణపేట జూలై 26:నారాయణపేట జిల్లా కేంద్రంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకుని స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈ నెల 29 న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తు న్నట్లు స్నేహా మిత్రమండలి అద్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.ప్రతి ఏటా స్నేహ మిత్ర మండలి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తూ రక్తదానం చేస్తున్నామని ఈ సారి సైతం రక్తదాన శిబిరం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరం సాయి విజయ కాలని లోని సాయి హనుమాన్ మందిరం వద్ద ఉదయం 9 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపా రు.రక్తదాన శిబిరం లో యువకులు అధిక సంఖ్య లో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.

### ఖాజీపూర్ ఘనంగా ఘనం గా టి ఆర్ ఎస్ జెండా ఆవి ష్కరణ

నారాయణపేట జూలై 26:నారాయణపేట్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం ఖాజీపూర్ గ్రామంలో ఆది వారం తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి నీలి జనార్దన్, దామర్‌గిద్ద మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు శివశంకర్ నారాయణరెడ్డి, గ్రామ నాయకులు వెంకటప్ప, మహిపాల్, పాకిరప్ప, నారాయణరెడ్డి, విట్టల్ గౌడ్, కేశవులు, మెట్టు నర్సింహా, డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా నాయకులు మాట్లాడు తూ, తెలంగాణ రక్షణ సేన చేపట్టిన “పంచజన్యం” కార్యక్రమం ద్వారా ఉచిత విద్య, ఉచిత వైద్యం, నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పన కార్యక్రమాల విస్తరణ, “రైతే రాజు”, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామ గ్రామాన విస్తరిస్తామని తెలిపారు.అలాగే, రానున్న ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మద్దూర్ లేదా కొత్తపల్లి మండల కేంద్రంలో బీసీ సాధికారత సభను ఘనంగా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.కొడంగల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమ ర్శించారు. ముఖ్యంగా కొడంగల్‌కు రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి కీలక హామీలు నెరవేరలేదని పేర్కొన్నారు. అలాగే మద్దూర్‌లో అంతర్జా తీయ ప్రమాణాలతో స్టేడి యం నిర్మించాల్సిన అవస రం ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయడా నికి ప్రతి కార్యకర్త, నాయకు డు అంకితభావంతో కృషి చేయాలనిపిలుపునిచ్చారు.

## 27న కలెక్టరేట్ ముందు ధర్నా ను జయప్రదం చేయండిబి సిపిఎం



మాగనూర్ జూలై 26:నారాయణపేటజిల్లాలో నీ ప్రభుత్వ ఆస్పత్రుల సమస్య లపై ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కార్య క్రమాన్ని విజయవం తం చేయాలని సిపిఎం మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయు లు, జిల్లా నాయకులు సి ఆర్ గోవింద్ రాజ్ కోరారు.వారు విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ జిల్లాలోని జిల్లా జనరల్ హాస్పిటల్ మక్తల్ ఏరియా హాస్పిటల్ మండ లాల్లో ఉన్న పీహెచ్సీ యూపీఎస్సీ సిహెచ్సి సెంటర్లలో కనీస సౌకర్యా లు కల్పించుటకు మెరుగైన వైద్య సేవలు అందించుట కు ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం రోజు జరుగు కలెక్టరే ట్ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ ఏరియా పరిధిలోని మాగనూరు నర్వ కర్ని పి ఎస్ సి లను వారం రోజుల పాటు సందర్శించి అనేక సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ వైద్యశాఖలో సౌకర్యాలు అరకురగా ఉండడంతో వైద్యం కోసం ప్రజానీకం తప్పని పరిస్థితి లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయల అప్పులు చేయాల్సి వస్తుం దన్నారు.. అప్పులతో పేదరికంలోని నెట్టివేయడం జరిగింది అన్ని పి ఎస్ సి లను 24 గంటల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి అన్ని ఆసుపత్రుల పరిధిలో తాగునీటి సదుపాయం కల్పించి ఆసుపత్రుల్లో పేషెంట్లకు అవసరమైన కుర్చీలు బెంచీలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.అదేవిధంగా మాగనూరు పీహెచ్సీకి రెగ్యులర్ డాక్టర్ లేక రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది కావున రెగ్యులర్ డాక్టర్ను పూర్తిస్థాయిలో స్టాఫ్ ను వెంటనే నియమిం చాలని కోరారు. రేపు నారాయణపేట జిల్లావి కేంద్రంలో జరిగే కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మాదారం వనభోజనాలు ఘనవిజయం -- సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ నాయకత్వానికి గ్రామస్తుల ప్రశంసలు

**సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వనభోజనాల కార్యక్రమం**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 26 : మండలంలోనీ మాదారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ వనభోజనాల కార్యక్రమం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలంతా కలిసి భోజనాలు చేయడం ద్వారా పరస్పర ప్రేమ, సోదరభావం, ఐక్యత మరింత బలపడిందని పలువురు అభిప్రాయపడ్డారు.గ్రామంలో చెడు తొలగిపోయి మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ వనభోజనాల కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. కార్యక్రమ నిర్వహణలో మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించారు.గ్రామ పెద్దలు, కుల పెద్దలు, యువత, మహిళలు, స్వచ్ఛంద సేవకులు అందరూ సమిష్టిగా సహకరించడంతో కార్యక్రమం విజయవంతమైందని సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు సంప్రదాయాలను పరిరక్షించడం కూడా తమ బాధ్యతేనని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతను పెంపొందించేలా వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ సేవాభావం అభినందనీయమని కొనియాడారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ నిరంతరం కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాంప్రదాయ వేడుకలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గడువులోగా ప్రతి ఒక్కరు ఓటును సుస్థిరం చేసుకోవాలి

**బిజెపి జిల్లా ఉపాధ్య క్షులు కర్నె స్వామి**



నారాయణపేట జూలై 26:ఎస్ ఐ ఆర్ గడువు ఆగస్ట్ 3లోగా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ దరఖాస్తు చేసి తమ ఓటును సురక్షితం చేసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కర్నె స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి కోరారు.ఆదివారంకృష్ణ మండల కేంద్రం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మండల పరిధిలో జరుగు తున్న ఓటర్ సవరణ కు సంబంధించి బిఎల్ ఎ ల ప్రత్యేక సమావేశం మండల బిజెపి అధ్యక్షులు నల్లి నర్సప్ప అధ్యక్షతన నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి జరుగు తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భారతీయ జనతా పార్టీ బి ఎల్ ఏ లు కృషి అభినంద నీయమని అన్నారు.ఈ గుడేబల్లూరు 89 బూతులో యాక్టివ్ బిఎల్ఎ వాకిటి కాశీనాథ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా కృష్ణా మండలం లోని ప్రతి బూతులో ఈనెల 30 వరకు 100 శాతం ఓటర్ సవరణ కార్యక్రమం పూర్తయ్యే విధంగా గ్రామం లోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిఎల్ఎ లు అధికారులను సమయం చేసుకొని ప్రతి ఓటును కాపాడుకునే విధంగా ఎస్ ఐ ఆర్ ను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు వెంకట రాములు ముదిరాజ్ జిల్లా కార్యదర్శి కనకరాజు మక్తల్ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జిల్లా నాయకులు స్వాగత్ సత్తన్న మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర సచిన్ బట్టు సీనియర్ నాయకులు నారాయణ బట్టు శంకరయ్య శెట్టి తాయప్ప గౌడు కురువ బాలరాజు కుమ్మరి తిమ్మప్ప అజిత్ దీక్షిత్ భూత అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి నరసింహ గుండెలు మహేష్ గౌరీ శంకర్ వాకిటి కాశీనాథ్ పల్లె రాము జై సాయి రాము అరవిందు భూత్పూర్ అంజి డీకే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ద్వాదశి పూజలు



నారాయణపేట జూలై 26: నారాయణపేట పట్టణంలోని బిజెపి సీని యర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురా వు నామాజీ నివాసంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ తొలి ఏకాదశి సందర్భం గా ద్వాదశి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారా యణపేట లో జరిగిన జగ న్నాథ రథయాత్ర సందర్భం గా రథయాత్ర ఘనంగా జరగడంలో పాలుపంచు కున్న నిర్వాహకులను శాలువాలతో సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నల్లగొండలో ఘనంగా 27వ కార్గిల్ విజయాదివాస్.

**కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కుటుంబ సభ్యులకు, మాజీ సైనికులకు, వితంతువులను ,మాజీ సైనిక సంక్షేమ సంఘం ద్వారా సన్మానం.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. నల్లగొండ పట్టణంలోని మాజీ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆదివారం 27వ ఆర్గిల్ విజయాదివాస్ ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మాజీ సైనికులు, వితంతువులు, జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కత్తి భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి సత్యనారాయణ రాజు, కోశాధికారి జి .రాములు, ఉపాధ్యక్షులు కే కోటేష్, మమ్మద్ అబ్దుల్ సమీర్, జాయింట్ సెక్రటరీ నల్లగొండ సుధాకర్, బి. లక్ష్మీనారాయణ, ఎం .లింగయ్య ,సిహెచ్. దామోదర్, బండారి. నరసింహ, బోర్డు సభ్యులు: రామచంద్రయ్య ,కేశవులు, సిబ్బంది ఎండి. ఆజాద్ షరీఫ్, బి .నరసింహ స్వామి. ఖాసీం, శ్రీనివాస్ లింగయ్య కార్గిల్ యుద్ధంలో వీరవరం పొందిన బి. గోపయ్య చారి సతీమణి పి. శారద, మిత్రా శ్రీనివాస్ రెడ్డి, తల్లిదండ్రులు నరసింహారెడ్డి మనమ్మ , లాన్స్ నాయక్ ,షేక్ ఇమామ్ తండ్రి షేక్ అహ్మద్, యుద్ధంలో గాయపడిన శ్రీధర్ రెడ్డి పాల్గొని అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు . ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు సంధి .పాపిరెడ్డి ,చీఫ్ అడ్వైజర్ కే .వెంకటాచారి, లీగల్ అడ్వైజర్ సంధి .శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులకు మాజీ సైనికులకు ఆఫీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## బసవతారకంలో అన్నార్తుల చెంతకు చేయూత



కుత్బుల్లాపూర్ జులై 26( లోకల్ గైడ్ ప్రతినిధి)క్యాన్సర్ తో పోరాడుతున్నరోగులకువారిసహాయకులకు అండగా నిలిచేందుకు చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం బంజారా హిల్స్ కాలనీలోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు....సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే పేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 200 మందికి పైగా రోగుల సహాయకులు పేదలు ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రుచి సుచి తో కూడిన వంటకాలను సొసైటీ ప్రతినిధులు స్వయంగా వడ్డించారు. బాధల్లో ఉన్న వారికి కొండంత అండఈ సందర్భంగా జాతీయ ఉత్తమ యువజన అవార్డి, చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కే సుధారాణి మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీదిబ్రతుకుదేశానిదిఅన్నకాళోజీనారాయణరావు మాటలకు స్వామి వివేకానంద ఆశయాలకు స్ఫూర్తి చెంది సమాజ సేవను ఎంచుకొని చేయూత వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిజంగా అవసరంలో ఉన్నవారికి తగిన సహాయం చేయాలని ఆశయంతో ఈ స్వచ్ఛంద సంస్థ స్థాపించి కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సందర్భంలోనే క్యాన్సర్ చికిత్స కోసం వచ్చేవారు మానసిక ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటారు అలాంటి వారి కోసం భోజన సౌకర్యం కల్పించి ఆకలి తీర్చడం ద్వారా మానసిక ప్రశాంతతను ఇవ్వడమే మా చేయూత సొసైటీ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు రోగులకి సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడం తో సమానమని అన్నారు తమకు కడుపునిండా భోజనం పెట్టి ఆదరించినందుకు రోగుల బంధువులు చేయూత వెల్ఫేర్ సొసైటీ కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులకి సన్నిహితులకి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక ప్రతి నెలలో ఏదో ఒక రోజు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి సంకల్పించుకున్నామని ఎవరైనా దాతలు సహకరిస్తే ఇంకా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడానికి సంకల్పించుకున్నామని క్యాన్సర్ హాస్పిటల్ తో పాటు గాంధీ హాస్పిటల్ వద్ద కూడా అన్నదాన కార్యక్రమం త్వరలో చేపట్టబోతున్నామని చేయూత అధ్యక్షురాలు. డాక్టర్ కే సుధారాణి తెలిపారు..

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం పై కేసిఆర్ ఆరా... మెరుగైన చికిత్స అందేలా చూడాలని కేటీఆర్ కు ఆదేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై26(లోకల్ గైడ్ న్యూస్): అనారోగ్యానికి గురైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి హైదరాబాద్ లో అత్యుత్తమ చికిత్స అందేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అధినేత ఆదేశించారు.పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుకు గురైన నేపథ్యంలో.. అత్యుత్తమ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని, పార్టీ ముఖ్య నేతలను అధినేత కేసీఆర్ అప్రమత్తం చేశారు.అస్వస్థతకు గురైన విషయం తెలిసి, ఆందోళన చెందిన కెసిఆర్ ఉదయం నుంచి పెద్ది ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు వాకబు చేస్తున్నారు.సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, పార్టీ నేతలు కెటిఆర్, హరీష్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్, వినయ భాస్కర్ లతో కెసిఆర్ ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అప్రమత్తం చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డికి మెరుగైన చికిత్స అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నారు.కాగా ఆరోగ్య సమాచారాన్ని మెరుగైన చికిత్స కోసం వారు చేస్తున్న కృషిని డాక్టర్లు కెసిఆర్ కు వివరిస్తున్నారు.ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు తరలించారు ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## జూరాలకు ప్రారంభమైన వరద ప్రవాహం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జులై 26 జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు తాకిన కృష్ణజలాలునారాయణపూర్ డ్యాం నుంచి దిగువకు వదిలిన వరద నీరు ఈ రోజు జూరాల ప్రాజెక్టులో కలిశాయి. ప్రస్తుతం జూరాలకు 3227క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ ప్రవాహం ఇలాగే కొనసాగితే జూరాల పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంటుంది. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీట ర్లు కాగా ప్రస్తుతం 316.09 మీటర్లుగా ఉన్నది. పూర్తి స్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు నూ ప్రస్తుత నీటి నిల్వ 5.318 టిఎంసీలు ఉన్నది.

## లోకపల్లిలో శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలిఆలయ కమిటీ నిర్ణయం



నారాయణపేట జూలై 26: (లోకల్ గైడ్) నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల రావి చెట్టులో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ మాత శ్రావణ మాస ఉత్సవాలను ఈ సారి అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీనిర్ణయించింది. శ్రావణ మాసం వేడుకలను పురస్కరించు కొని ఆదివా రం ఉదయం ఆలయ కమిటీ అధ్యక్షుడుశశికాంత్ యాదవ్అధ్యక్షతన ఆలయ కమిటీ కార్యవ ర్గము, గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు దేవాలయం దగ్గర సమావే శం నిర్వ హించారు. వచ్చేనెల ఆగస్టు 14 వ తేది న శ్రావ ణమాసం మొదటి శ్రావణ శుక్రవారం తో మొదలై సెప్టెంబర్ 11 వ తేది రోజు ఆఖరి శుక్రవారం అమ్మవా రి జాతర మహోత్సవం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీ శ్రీ లోకపల్లి లక్ష్మీ మాత దర్శనార్థమై వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు దేవాల యాల అలంకరణలు పరిశుభ్రత,క్యూ లైన్లు ఏర్పా ట్లు రోడ్డుకి ఇరుప్రక్కల కంపచెట్లు తొలగించడం, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని తీర్మానించా రు. అదేవిధంగా శ్రావణమా సం రెండవ శుక్రవారం రోజు సామూహిక మహిళలచే దేవాలయము నందు వర లక్ష్మీ వ్రతం లను నిర్వహిం చడం జరుగుతుంది,అలాగే శ్రీ శ్రీ కోట ఆంజనేయ స్వామి శిఖర నిర్మాణం పనులను పూర్తిచేసే దేవా లయమును రంగుల తో అలంకరించి ఆగస్టు 27వ తేదీ గురువారం నాడు ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్టాపన చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఇటి సమావేశంలో నిర్ణయించారు. అమ్మవారి సన్నిధానం జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాలు శ్రావణమాసంలో భక్తులు ఇచ్చినటువంటి విరాళాలు ద్వారానే ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు శశికాంత్ యాదవ్ ప్రతి సంవత్సరం లాగానే భక్తులకు తగిన సౌకర్యాలు చేసి కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో అమ్మవారి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్దామని కోరారు. అమ్మవారి దేవస్థానం శ్రావణమాసం ఒక నెల నిమిత్తం టెంకాయలు టెండరు నిర్వహించడం జరిగింది నారాయణపేట జిల్లాలోని లోకపల్లి లక్ష్మమ్మ దేవస్థానం చుట్టూ ఉన్న తిమ్మప్ప స్వామి దేవస్థా నం, అవుదుంబ రేశ్వర ఆలయం, శ్రీకృష్ణ దేవాల యం, కోట ఆంజనేయ స్వామి దేవాలయం పలు దేవాలయాలను ఆధ్యా త్మికంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆలయం కమిటీ ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి మాట్లా డుతూ సూచించారు. అందుకు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.గుర్మిత్కాల్ వెళ్లే ప్రధాన రహదారి నుండి అమ్మవారి దేవాలయం దగ్గరికివెళ్లే బి టి రోడ్డును వేయాలని ఎమ్మెల్యే శ్రీమతి పర్ణిక రెడ్డి కి వినతి పత్రం సమర్పించాలని ఆలయ కమిటీ సభ్యులు నిర్ణ యించారు.ఈ సమావేశం లో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కన్నా జగదీష్, ఎల్ రాధాకృష్ణ, రవికుమార్ గౌడ్, కోశా ధికారి లప్ప అశోక్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సహకార్యదర్శి ఆర్ భాస్కర్ రెడ్డి, గొల్ల బుగ్గన, పిల్లి నరసింహులు, రమాకాంత్ సంతోష్ నామాజీ, ఆలయ పూజారి సోమశేఖర స్వామి, కమిటీ సలహాదా రులు ఆత్మరామ్ హెడ్క్ గ్రామ పెద్దలు పెద్ద రాంరెడ్డి, యువకులు డీలర్ బాల రాజు, హరికృష్ణ అమ్మవారి మహిళా సేవా సమితి సభ్యులు, కన్న శంకరమ్మ, గాల సిద్ధమ్మ మొదలగు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు విజయవంతం.

### 400 మంది క్రీడాకారుల ప్రతిభ.. రాష్ట్ర స్థాయికి విజేతల ఎంపిక.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గ్రేట్) జులై 26 జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా నిర్వహించారు. సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలకు కొరిగి (ఖఎశీతీబస్త్రఱ), పూమ్సే (ాశీశీఎఝవ) విభాగాల్లో పోటీలు నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.పోటీలను జిల్లా డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, గద్వాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యమ్ కృష్ణయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల్ జిల్లా చైర్మన్ అయ్యప్ప రెడ్డి, స్టేడియం ఇంచార్జి బషీర్, వెంకటేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తైక్వాండో వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, వినయం, విధేయత వంటి సద్గుణాలను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ కే. శ్రీహరి మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించిన క్రీడాకారులు ఆగస్టు 8, 9, 10 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు శ్రీనివాస్ శెట్టి, రంగస్వామి, మారుతి,శ్రీను,రామేశ్వరి, మల్లికార్జున్ గౌడ్, లింగేష్,విష్ణు,సుధీర్ తో పాటు సీనియర్ విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పాల మూరుకు తీరని అన్యా యం

### మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి



నారాయణపేట జూలై 26:కాంగ్రెస్ పాలనలో పాలమూరు జిల్లాకు నీటి విషయంలో తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర మాజీ మంత్రులు శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు.ఆదివారంతెలంగాణ--కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో కృష్ణా నదిపై గూగల్ ప్రాంతంలోని బ్రిడ్జిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పరిశీలించా రు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూకర్ణాటక వైపు ఉన్న ప్రాజెక్ట్ ల్లో నీళ్లు ఉంటే తెలంగాణ వైపు ఉన్న ప్రాజెక్ట్ ల్లో చుక్కనీరు లేదని అన్నారు.కర్ణాటక, తెలంగా ణ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి తెలంగాణ రైతంగా నికి అన్యాయం చేస్తున్నా రని పేర్కొన్నారు. మహ బూబ్ నగర్ ను ఎడారి చేసేందుకు పక్క రాష్ట్రలు ప్రయత్నం చేస్తున్నాయనీ విమర్శించారు.తుంగభద్ర నీరు రాకుండా ఆర్డీఎస్ వద్ద కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అక్ర మంగా ప్రాజెక్ట్ లు నిర్మాణం చేస్తున్నాయన్నారు. శ్రీశైలం కు నీరు రాకుండా చేస్తున్నా రనీ అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ 10 శాతం పనులు చేస్తే రిసర్వాయర్లు నింపుకు నేందుకు అవకాశం ఉండే దన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగు నీరు వచ్చే దన్నారు. ప్రాజెక్ట్ వెంటనే పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు.గుండ్రేవుల నుంచి నీరు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ కుట్ర చేస్తుందనీ ఆరోపించారు. కర్ణాటక కూడా అక్రమ ప్రాజెక్ట్ బ్యారేజిలు,చెక్ డ్యామ్ లు కడుతున్నారన్నారు. పై నుంచి నీరు రాకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు.కృష్ణ.. భీమా నదులపై అక్రమ ప్రాజెక్టు.. బ్యారేజి ల.. చెక్ డ్యామ్ లు కడుతున్నారనీ.ఆల్మట్టి డ్యామ్ 300 టీఎంసీ పెంచెందుకు పనులుజరుగుతున్నాయన్నారు.ఇప్పటికే భూసేకరణ ప్రారంభించారన్నారు.భీమా నదికే నేరుగా హైడ్రాలిక్ గేట్స్ పెట్టరనీ అన్నారు. వర్షాకాలం కూడా నీళ్లు రాకుండా చేస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ఒక అవగహన తో ప్రాజెక్ట్ లు డిజైన్ చేసారు. గ్రావిటి తో నీళ్లు వచ్చేవి 200 టీఎంసీ నీళ్లు విని యోగించుకునేందుకు అవకాశం ఉండేదనీ తెలిపారు.కానీ ఇప్పుడు కర్ణాటక వద్ద నీళ్ళు నిలిపే ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు.ఒకవైపు తెలం గాణ ప్రాజెక్ట్ లు పూర్తి చేయాలని మేము పోరాటం చేస్తుంటే పైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అక్రమ ప్రాజెక్ట్ లు, రిసర్వాయర్లు, బ్యారేజి నిర్మాణం చేసి తెలంగాణ కు నీళ్లు రాకుండా చేస్తున్నారనీ మండిపడ్డారు.తెలంగాణ పైసలతోనే తుంగభద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేసారు కానీ ప్రాజెక్ట్ నుంచి మహబూబ్ నగర్ కు నీరు రావడం ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారన్నారు.కర్ణాటక లో ముగ్గురు ముఖ్య మంత్రుల సమావేశం లో జరిగిన విషయాలు బయట పెట్టాలనీ డిమాండ్ చేశారు.మహబూబ్ నగర్ జిల్లా ప్రమాదంలో ఉందనీ నీళ్లను కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా పోరా టం చేయాలనీ పిలుపు ఇచ్చారు.గూడూరు వద్ద పెట్టిన హైడ్రాలిక్ గేట్స్ తీసి వేయాలనీ. నిర్మాణం అవుతున్న అక్రమ ప్రాజెక్ట్ లు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కిందికి వచ్చే నీటి తో లక్షన్నర ఎకరాలు యాసంగిలో సాగు చేసేవాళ్ళు కిందికి నీరు రాకుంటే రైతులు పంటలు వేసుకునే పరిస్థితి లేకుండా పోతుందనీ ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధా రపడ్డారన్నారు. యాసంగి లో రైతులకు సాగునీరు అందె పరిస్థితి ఇప్పట్లో లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర రాష్ట్రలు మా నీటిని దోచుకోకుండా పోరాటం చేస్తామని, పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో పని చేసిన ఐఏఎస్ అధికారిని నీటిపారుదల శాఖ సలహాదారుగా నియామకం చేసారనీ ఇక్కడి విషయాలు అక్కడికి చెప్పే అవకాశం ఉంటుందనీ అనుమానం వ్యక్తం చేస్తూ ఆయనను తిరిగి వెనక్కి పంపించాలనీ డిమాండ్ చేశారు.

## కార్మిక హక్కులను కాపాడే ఏకైక కార్మిక సంఘం ...

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



గండిపేట్, జూలై 26 (లోకల్ గైడ్): దేశంలో శ్రమజీవుల హక్కులను కాపాడే కార్మిక సంఘం ఒక్క ఏఐటీయూసీ మాత్రమే అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. ఆదివారం నాడు గండిపేట మండలం నాలుగవ ఏఐటియుసి మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, మహాసభ సీనియర్ నాయకులు శంకరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ స్వాతంత్రము రాకముందు పోరాడి సాధించుకున్న చట్టాలు కొన్ని స్వాతంత్రం అనంతరం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని దీనివల్ల అనేక సంవత్సరాలుగా పొందుతున్న కార్మిక చట్టాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని జీతభత్యాలు అలవెన్సులు పెరగకపోవడం వల్ల అనేక ఆర్థిక అసమానతలు ఎదుర్కొంటున్నారని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల జీవితాలను ఆగం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ధరలను అదుపు చేయలేని అసమర్థ ప్రభుత్వాలు నేడు ప్రజలను పాలిస్తున్నాయని పెరిగే ధరలకు హద్దు లేదు ఏలే పాలకులకు సిగ్గు లేదని ఆయన విమర్శించారు. తుక్కుగూడలో ఆగస్టు 2న జరిగే మహాసభలలో జిల్లాలో కార్మికుల సమస్యలు పై తీర్మానాలు చేసి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తామని పర్వతాలు తెలిపారు. ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడారు,అనంతరం నూతన కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షునిగా ఎం శంకరయ్య అధ్యక్షునిగా శివ కార్యనిర్వాక అధ్యక్షునిగా భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ వీరితోపాటు ఆఫీస్ బేరర్స్ 9 మంది ఎన్నికయినారని పర్వతాలు తెలిపారు.

# తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాస్థాయి ఎన్నికలు

### తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ కె ప్రవీణ్ రెడ్డి. నర్సింగ్ కోటయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. రాష్ట్రంలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ( టి జి సి జి టి ఏ)కు చెందిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం జిల్లాస్థాయిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండలో ఎన్నికలు జరిగాయి . ఈ ఎన్నికల్లో ఎన్నికల ప్రధాన అధికారిగా డాక్టర్ బి.వీరన్న బాధ్యతలు నిర్వహించగా ఎన్నికల్లో డా.కడారు సురేందర్ రెడ్డి ప్యానెల్ సభ్యులు జిల్లా బాధ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ ఎన్నికలలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్జీ కళాశాల(అటానమస్) నల్గొండ కు చెందిన నర్సింగు కోటయ్య (చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు), జిల్లా ప్రెసిడెంట్ గా నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు అయినకే ప్రవీణ్ రెడ్డి , జిల్లా కోశాధికారిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ కు చెందిన ఈ రాం రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గెలుపొందిన జిల్లా బాధ్యులను తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోపి , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెల్లి యాదయ్య ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజారామ్ అభినందించారు.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజారామ్ మాట్లాడుతూ జిల్లాస్థాయి ఏకగ్రీవ ఎన్నిక కళాశాల ఉన్నతవిద్యా అధ్యాపకుల ఐక్యతకు ఇది నిదర్శనమని అన్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల అన్ని సమస్యలు తీర్చడంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి , అధ్యక్షులు గోపి ల కృషి ఎంతో ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నర్సింగు కోటయ్య గారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఉన్న ప్రాథమిక సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానని ఉద్యోగుల హక్కులకు భంగం కలగకుండా వారి గౌరవాన్ని కాపాడుతానని, ప్రాథమిక సభ్యులందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రో. అరవింద, డాక్టర్ వెంకటకృష్ణ, ఈ రాంరెడ్డి, సిహెచ్ అజయ్ కుమార్, కే ప్రవీణ్ రెడ్డి, డా.హరిత,ఎం వెంకటరెడ్డి, కె శివరాణి, గంజి శ్రీనివాస్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్**



కె ప్రవీణ్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ,నకేర్ కల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్**



జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్ కోటయ్య,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ, నాగార్జున ప్రభుత్వ కళాశాల ( స్వయం ప్రతిపత్తి) నల్గొండ

## అన్ని రంగాలలోని అన్ని విభాగాల్లో అవార్డులు ప్రధానం.

### ఆహ్వానితుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం చివరి తేదీ ఆగస్టు 5.,2026.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.యోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (హై అచీవర్) ఇంటర్నేషనల్ మైల్ స్టోన్ బుక్ అఫ్ రికార్డ్స్ (బెస్ట్ పెర్ఫార్మర్)351 పాటలు 34 గంటలు 34 నేపథ్య గాయకులు పాడుతున్న రికార్డుల కార్యక్రమంఅత్యున్నత విజేత,ఉత్తమ ప్రదర్శనకారుడురిజిస్ట్రేషన్ కోసం ఆహ్వానిస్తున్నట్టు డైరెక్టర్ డాక్టర్ ఆలూరు విల్సన్ వెల్లడించారు..ప్రసన్న అరూహి ఆర్ట్స్ ఒ కల్చరల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అందజేస్తుందిదరఖాస్తు చివరి తేదీ05-08-2026ప్రతిభను వేడుక చేసుకుందాం. సేవ మరియు శ్రేష్ఠతగ్రాండ్ రికార్డు మరియు అవార్డుల రికార్డుల ప్రదానోత్సవం - 2026 సినీ గాన విభావరిలియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (హై అచీవర్) ఇంటర్నేషనల్ మైల్ స్టోన్ బుక్ అఫ్ రికార్డ్స్ (బెస్ట్ పెర్ఫార్మర్)351 పాటలు 34 గంటలు 34 నేపథ్య గాయకులు పాడుతున్న రికార్డుల కార్యక్రమంఅత్యున్నత విజేత,ఉత్తమ ప్రదర్శనకారుడురిజిస్ట్రేషన్ కోసం ఆహ్వానం...ప్రసన్న అరూహి ఆర్ట్స్ కల్చరల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అందజేస్తుందిదరఖాస్తు చివరి తేదీ05-08-2026ప్రతిభను వేడుక చేసుకుందాం. సేవ మరియు శ్రేష్ఠతగ్రాండ్ రికార్డు మరియు అవార్డుల రికార్డుల ప్రదానోత్సవం - 2026 సినీ గాన విభావరిప్రతిష్టాత్మక అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి నంది అవార్డు,సింహ అవార్డుఉత్తమ ప్రతిభా పురస్కారంఉత్తమ సామాజిక సేవా పురస్కారంఉత్తమ నృత్యకారుడు అవార్డుఉత్తమ కళాకారుడు అవార్డుబెస్ట్ పోయెట్ అవార్డుఉత్తమ గాయకుడి అవార్డుఉత్తమ నటుడి అవార్డుఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయబడును అన్ని విభాగాలలో అవార్డులు ప్రదానం చేయబడతాయి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయిఎన్జీవోలు మరియు సామాజిక కార్యకర్తలు కళాకారులు మరియు ప్రముఖ వ్యక్తులురియల్ ఎస్టేట్ నిపుణులు మరియు వ్యాపారవేత్తలుడాన్సర్లు,యాంకర్లుజర్నలిస్టులు, సాంకేతిక నిపుణులుగాయకులు మరియు రచయితలుయూట్యూబర్‌లు మరియు జంటలు,ఈవెంట్ నిర్వాహకులుడి.జె.లు, సంగీత దర్శకులు,ఉపాధ్యాయులు విద్యా నిపుణులుజ్యోతిష్య, యోగా నిపుణులుహోటళ్లు మరియు బ్యాంకింగ్ రంగ నిపుణులుఫ్యాషన్ డిజైనర్లు,బ్యూటీషియన్లుపాఠశాలలు మరియు విద్యా సంస్థలు,కళలు మరియు సంస్కృతి సహకారులువ్యవసాయం మరియు క్రీడా నిపుణులు,కరాటే అభ్యాసకులురాజకీయ నాయకులుఆసుపత్రులు మరియు వైద్యులుపోస్టర్ డిజైనర్లుడబ్బింగ్ ఆర్టిస్టులుడ్యాన్స్ కొరియోగ్రాఫర్లుమరియు మరెన్నో...రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి : డైరెక్టర్,డా.ఆలూరి విల్సన్ మొబైల్ నెం : 9396610766తేది : 8,9,ఆగష్టు, 2026వేదిక : అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం, శ్రీముక్ కాంప్లెక్స్,హిమాయత్ నగర్, హైదరాబాద్ప్రతిష్టాత్మక అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి నంది అవార్డు,సింహ అవార్డుఉత్తమ ప్రతిభా పురస్కారంఉత్తమ సామాజిక సేవా పురస్కారంఉత్తమ నృత్యకారుడు అవార్డుఉత్తమ కళాకారుడు అవార్డుబెస్ట్ పోయెట్ అవార్డుఉత్తమ గాయకుడి అవార్డుఉత్తమ నటుడి అవార్డుఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయబడును ? అన్ని విభాగాలలో అవార్డులు ప్రదానం చేయబడతాయి ?దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయిఎన్జీవోలు మరియు సామాజిక కార్యకర్తలు కళాకారులు మరియు ప్రముఖ వ్యక్తులురియల్ ఎస్టేట్ నిపుణులు మరియు వ్యాపారవేత్తలుడాన్సర్లు,యాంకర్లుజర్నలిస్టులు, సాంకేతిక నిపుణులుగాయకులు మరియు రచయితలుయూట్యూబర్‌లు మరియు జంటలు,ఈవెంట్ నిర్వాహకులుడి.జె.లు, సంగీత దర్శకులు,ఉపాధ్యాయులు విద్యా నిపుణులుజ్యోతిష్య, యోగా నిపుణులుహోటళ్లు మరియు బ్యాంకింగ్ రంగ నిపుణులుఫ్యాషన్ డిజైనర్లు,బ్యూటీషియన్లుపాఠశాలలు మరియు విద్యా సంస్థలు,కళలు మరియు సంస్కృతి సహకారులువ్యవసాయం మరియు క్రీడా నిపుణులు,కరాటే అభ్యాసకులురాజకీయ నాయకులుఆసుపత్రులు మరియు వైద్యులుపోస్టర్ డిజైనర్లుడబ్బింగ్ ఆర్టిస్టులుడ్యాన్స్ కొరియోగ్రాఫర్లుమరియు మరెన్నో...రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి : డైరెక్టర్,డా.ఆలూరి విల్సన్ మొబైల్ నెం : 9396610766తేది : 8,9,ఆగష్టు, 2026వేదిక : అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం, శ్రీముక్ కాంప్లెక్స్,హిమాయత్ నగర్, హైదరాబాద్

## వట్టినాగులపల్లి లో దోమల బెడద తీవ్రత...

### అధికారులకు పట్టింపు ఉండదా...?

### అధికారులు దోమల తీవ్రత నివారణ చర్యలు తీసుకోవాలి



గండిపేట, జూలై 26 (లోకల్ గైడ్): రంగారెడ్డి జిల్లా నార్సింగి సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వట్టి నాగులపల్లి లో దోమల బెడద తీవ్రత తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. అధికారులకు పట్టింపు ఉండదా అని ప్రశ్నించారు. వర్షాకాలంలో దోమల తీవ్రతతో డెంగ్యూ, మలేరియా, జ్వరాలతో రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. కనీసం దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. అసలు దోమల నివారణ చర్యలకు స్ప్రే కానీ, పాగింగ్ కానీ ఎప్పుడు ప్రారంభిస్తారో... ఎప్పుడు నిలిపివేస్తారో కూడా తెలియదు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని దోమల నివారణ చర్యలకు ప్రతి వార్డులో దోమల స్ప్రే గాని పాగింగ్, కానీ చేసి దోమల బెడద నుంచి కాపాడాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

## చెరువుగట్టు ప్రమాద బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

ఆసరా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నార్కట్‌పల్లి మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని దుకాణాల్లో గ్యాస్ సిలిండర్ పేలి, వ్యాపార సముదాయాలు పూర్తిగా దగ్ధమై బూడిదవడం అత్యంత విచారకరమని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని దర్శించుకునే భక్తులకు సేవలు అందిస్తూ, ఇదే వ్యాపారాన్ని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద, చిన్న వ్యాపారుల దుకాణాలు కాలిపోవడంతో వారి జీవితాలు రోడ్డున పడ్డాయని పేర్కొన్నారు. ఒక్కసారిగా సంభవించిన ఈ అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరిగి వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలన్నారు. ఉపాధి కోల్పోయిన బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారాన్ని మంజూరు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున విజ్ఞప్తి చేశారు.

## కడియాల కుంట తండాలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### భారీగా బోనాల ఊరేగింపు

### ఆకట్టుకున్న బంజారా సంస్కృతి సంప్రదాయాలు

అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్



( లోకల్ గైడ్ షాద్నగర్ ) రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కడియాలకుంట తండాలో ఆదివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో మరియు జగదంబ దేవి ( మేరమా యాడి) బోనాల ఉత్సవాలను తండ ప్రజలు ఎంతో భక్తి నిర్వహించారు. తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మరియు మేరమాయాడి ఉత్సవాలు జరుపుకోవడం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆ మేరా మా యాడి సేవాలాల్ మహారాజ్ యొక్క ఆశీస్సులు తండా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని తండ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ తమ తమ పన్నుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ మేరమా యాడి సేవాలాల్ మహారాజును వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ రాజుచౌహాన్ ఉప సర్పంచ్ తావు సింగ్ మరియు వార్డ్ సభ్యులు తావు సింగ్ దేవీ రవి నాయక్ ప్రియాంక దేవేందర్ చాట్ పాట రవీందర్, మరియు మాజీ ఉపసర్పంచ్ రెడ్యానాయక్ మరియు రామ్ చందర్ శంకర్ రెడ్యా సేవ్య పీరియా మోహన్ రాజు నాయక్ రాత్లావత్ రమేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో సాయి సత్య వ్రతం



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీ సాయినాధునికి గోధుమలతో అభిషేకం , శ్రీ సాయి సత్య వ్రతం నిర్వహించారు . భక్తిశ్రద్ధలతో సుమారుగా 200 మంది జంటలు శ్రీ సాయి సత్య వ్రతం లో కూర్చున్నారు . జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి శ్రీ వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి . ఈ కార్యక్రమానికి భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి , రాజ్యలక్ష్మి అతిధులుగా వచ్చారు . ఈ కార్యక్రమం మొత్తం మందిర చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి . మందిర ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు , అర్వపల్లి నిరంజన్ , పివిడి ప్రసాద్ , కురు వేళ్ళ జగన్ మోహన్ రావు , వేల్పూరి సత్యనారాయణ , డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , సిమెంట్ మురళి మరియు ఖమ్మం పుర ప్రముఖులు డాక్టర్స్ పాల్గొన్నారు .

## గులాబీ జెండా గద్దె ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం నియోజకవర్గం 8వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గులాబీ జెండా గద్దెను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## వరంగల్‌లో విజయవంతంగా జరిగిన "యాదవుల దశ -- దిశా" జిల్లా స్థాయి సమావేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై26(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,యాదవ సమాజ హక్కులు, విద్య, ఉపాధి, రిజర్వేషన్లపై అవగాహన కల్పించడం సమాజ ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా "యాదవుల దశ -- దిశా" జిల్లా స్థాయి సమావేశం ఆదివారం బాలసముద్రం లో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి యాదవ యువత, సామాజిక కార్యకర్తలు, మేధావులు, యాదవ సంఘాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా యాదవ సమాజం ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సామాజిక సాధికారత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.యాదవ సమాజ అభివృద్ధికి ఐక్యతే ప్రధాన బలమని, ప్రతి గ్రామం నుంచి యువత ముందుకు వచ్చి సామాజిక ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి యాదవ సమాజాన్ని మరింత సంఘటితం చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశానికి హాజరైన పలువురు యువకులు ఈ కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించడంతో పాటు, భవిష్యత్తులో ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అడహక్ కమిటీని ఏర్పాటుచేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో రైతు ఇల్లు దహనం.

- రోడ్డున పడ్డ పేద రైతు బిర్లా వెంకటేశం కుటుంబం.
- బాధిత నివాసానికి వెళ్లి పరామర్శించి.. రూ. 5,000 తక్షణ ఆర్థిక సాయం అందించిన ఎస్సై విమల.
- ఆదుకోవడానికి ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు దాతలు ముందుకు రావాలని గ్రామస్థుల విజ్ఞప్తి.



లోకల్ గైడ్/బంట్వారం:మండల కేంద్రంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ పేద రైతు ఇల్లు పూర్తిగా కాలిపోయి బూడిదైంది. ఈ ప్రమాదంలో బాధితుడికి రూ. 4 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం... బంట్వారం మండల కేంద్రానికి చెందిన పేద రైతు బిర్లా వెంకటేశం ఇల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురైంది. మంటలు క్షణాల్లో ఇల్లంతా వ్యాపించాయి. స్థానికులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి, ధాన్యం, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సర్వస్వం కోల్పోవడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడి నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. రూ. 5 వేల ఆర్థిక సాయం అందించిన ఎస్సై విమల.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై విమల మానవత్వంతో స్పందించారు. బాధితుడి నివాసానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ఉన్న ఆ రైతు కుటుంబానికి ధైర్యం చెప్పి, తన వంతుగా రూ. 5,000 తక్షణ నగదు సహాయాన్ని అందజేశారు. బాధితులకు అండగా నిలిచిన ఎస్సై విమల ఉదారతను మండల ప్రజలు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలకు, ప్రభుత్వానికి గ్రామస్థుల విజ్ఞప్తి.అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన రైతు బిర్లా వెంకటేశం కుటుంబాన్ని ఆదుకోవడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, దాతలు ఉదారంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా స్పందించి బాధితులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాత కక్షతోనే రాజకీయ నాయకుడి హత్య వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై26(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,పాత రాజకీయ కక్షలతోనే కాంగ్రెస్ నాయకుడు అడుప మహేష్ హత్య జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. ఆదివారం హనుమకొండ పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్. శ్వేత మాట్లాడుతూ గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అడుప మహేష్ హత్య కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మృతుడు అడుప మహేష్ సహచర కాంగ్రెస్ కార్యకర్త పట్టి కుమారస్వామి అతని మిత్రుల తో కలిసి మాట్లాడుకుందాం రా అని పిలిచి పెట్రోల్ పోసి నిప్పంటించారని, అనంతరం మృతుడు ఇంటికి వెళ్లి జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలియజేశాడని, కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం కి ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు అన్నారు.సంఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్లో హత్య కేసుగా నమోదు చేసిన కేసు దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్ దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరగా పట్టుకొనేందుకుగాను ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి ఈ హత్యకు పాల్పడిన ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో దర్యాప్తుగా వేగంగా పూర్తి చేసి న్యాయస్థానం ద్వారా నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి, దేవేందర్, శ్రీధర్ తో పాటు గీసుగొండ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## భారతీయ కళలతో సమాజాభివృద్ధి

### - అంతర్జాతీయ భారతీయ సంగీత నృత్య సదస్సు దిగ్విజయం



హైదరాబాద్ జులై 26 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ కళలు సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యాన్ని ఒకే వేదికపై చూపించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సంగీత నృత్య సదస్సును నిర్వహించినట్లు విపంచి సంస్థ అధ్యక్షులు మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు త్రిపురనేని తెలిపారు. రెండు రోజుల సదస్సు దిగ్విజయం అయ్యిందని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు అద్భుత ప్రదర్శనలు, అభినయ ఉపన్యాసాలు చేశారని అభినందించారు. విపంచి సంస్థ 10వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శిల్పకళా వేదికలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు ఆదివారం ఘనంగా ముగిసింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పలువురు కళాకారులు పరిశోధకులను సత్కరించారు. ముగింపు సభలో డాక్టర్ రాజారావు త్రిపురనేని మాట్లాడుతూ కళలు మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను ఇస్తాయని, కళల పట్ల యువతను ఆకర్షించాలనే అంతర్జాతీయ సదస్సు లక్ష్యం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కళలతో సమాజాభివృద్ధి జరుగుతుందని, కళా సంపదను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొలుత హైదరాబాద్ కు చెందిన ప్రముఖ భరత నాట్యం గురు డాక్టర్ హరి మంగళంపల్లి తన ఐదుగురు కుమార్తెలు హరిణి, హన్సిక, హంసిక, స్వాంతమయి, విశాఖ లతో కలసి చేసిన భరత నృత్యాంశాలు అలరించాయి. నాట్యగురు నేహా సింగ్ చేసిన నాట్యం ఆకట్టుకుంది. 32 మంది ఆరభి మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు కళారత్న డాక్టర్ అశోక్ గుర్జాలే సంగీత దర్శకత్వంలో ప్రదర్శించిన వయోలిన్ సింఫనీ ఈ సదస్సుకు సంపూర్ణతను చేకూర్చింది. చెన్నై కీ బోర్డు కళాకారుడు కలైమామణి డాక్టర్ కె. సత్యనారాయణన్ చేసిన కీ బోర్డు విన్యాస ప్రదర్శన ప్రేక్షకులను కట్టి పడేసింది. సంగీత స్వరాల మహత్తు గురించి ఆయన చేసిన ఉపన్యాసం స్ఫూర్తినిచ్చింది. ముంబయి నుంచి వచ్చిన సీనియర్ కళాకారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి సేథ్ కూచిపూడి విలక్షణ అంశాలను ప్రస్తావిస్తూ జతి, శబ్ద పల్లవి, ఆరోహణ, అవరోహణ తదితర అంశాలను వివరిస్తుండగా ఔరంగాబాద్ కు చెందిన తన శిష్యులు బధిర కళాకారిణి లహరి పెద్దింటి, స్వరాళి భూపేష్ నర్తించారు. డాక్టర్ శైలజా దేశాయ్ బృందం కూచిపూడి (ముంబయి), అర్చన మిశ్రా కథక్ (కోల్ కతా), సోనాలి మొహంతి ఒడిస్సి (భువనేశ్వర్) నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మలేషియాకు చెందిన నాట్య గురు గీత గోవర్ధనం హజారే తన శిష్య బృందంతో కలసి ఆంధ్ర నాట్యం అద్భుతంగా ప్రదర్శించి కరతాళధ్వనులు అందుకున్నారు. రెండు రోజుల పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించి రక్తి కట్టించిన కళారత్న గాయత్రిరావును ఘనంగా సత్కరించారు. డాక్టర్ రాజారావు త్రిపురనేని, కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్. పి. భారతి, లయన్ పద్మావతి, డాక్టర్ శైలజా దేశాయ్ సమన్వయం చేశారు.

## రైతులకు శుభవార్త.. నేటి నుంచి మూడు రోజులు జిల్లావ్యాప్తంగా విత్తన మేళా

సిద్దిపేట, జూలై 26( లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడానికి జూలై 27, 28, 29 తేదీలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళా--2026 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 26 మండలాల్లో ఒక్కో రైతు వేదికలో ఉదయం 10 గంటల నుంచి ఈ విత్తన మేళా నిర్వహించబడుతుంది. మేళాలో చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, పప్పుధాన్యాలైన కందులు, పెసర్లు, మినుములు, బొబ్బర్లు, నూనెగింజల పంటలైన వేరుశెనగ, నువ్వులు, ఆముదం విత్తనాలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విత్తన మేళాను విజయవంతం చేయాలని కోరారు.

## సిద్దిపేటలో జూలై 29న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

40 ఏళ్లు పైబడిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలి: హరీష్ రావు



సిద్దిపేట, జూలై 26( లోకల్ గైడ్): హైదరాబాద్‌కు చెందిన సింధూ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 29వ తేదీ బుధవారం సిద్దిపేట బైపాస్ రోడ్డులోని విపంచి కళానిలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు తప్పకుండా హాజరై పరీక్షలు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, క్యాన్సర్ అంటే భయపడాల్సిన అవసరం లేదని, అయితే ఆలస్యం చేయడం మాత్రం ప్రమాదకరమని అన్నారు. చాలా సందర్భాల్లో ప్రారంభ దశలో క్యాన్సర్ లక్షణాలు కనిపించకపోయినా, స్క్రీనింగ్ పరీక్షల ద్వారా వాటిని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఒక రోజు సమయం కేటాయించి పరీక్షలు చేయించుకుంటే జీవితాంతం ఆరోగ్యంగా ఉండే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కారణంగా అనేక మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. గతంలో నిర్వహించిన ఇలాంటి శిబిరాల్లో కొంతమందికి క్యాన్సర్ లక్షణాలు గుర్తించి సకాలంలో చికిత్స అందించడంతో వారు కోలుకున్నారని గుర్తు చేశారు.ఈ శిబిరంలో అవసరాన్ని బట్టి పాప్ స్మియర్ పరీక్ష, మామోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్‌రే వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. 40 ఏళ్లు పైబడిన ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ సభ్యులు కూడా మహిళలను శిబిరానికి తీసుకురావాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి



నారాయణపేట జూలై 26:నారాయణపేట జిల్లా కేంద్రంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకుని స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈ నెల 29 న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు స్నేహ మిత్రమండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.ప్రతి ఏటా స్నేహ మిత్ర మండలి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తూ రక్తదానం చేస్తున్నామని ఈ సారి సైతం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరం సాయి విజయ కాలని లోని సాయి హనుమాన్ మందిరం వద్ద ఉదయం 9 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపా రు.రక్తదాన శిబిరం లో యువకులు అధిక సంఖ్య లో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్‌పై విద్యార్థుల ఆందోళన..

## చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ డిమాండ్



సిద్దిపేట, జూలై 26( లోకల్ గైడ్): సిద్దిపేట డబుల్ బెడ్రూమ్ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ప్రిన్సిపాల్ శ్రీలత విద్యార్థులను పలుమార్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులకు సంఘీభావంగా బీఆర్ఎస్వీ నాయకులు పాత బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ అధికారులు స్పందించకపోవడం వల్లే సమస్యలు మళ్లీ పునరావృతమవుతున్నాయని వారు ఆరోపించారు. విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రిన్సిపాల్ శ్రీలతను వెంటనే విధుల నుంచి తొలగించాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్వీ నాయకులు రెడ్డి యాదగిరి, కంకటి నవీన్ గౌడ్, ఇరుగంటి రమేష్, గుండెల్లి నాగరాజు, అప్పాల శేఖర్, గుర్రం సతీష్ రెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, చెట్టుపల్లి భానుచందర్, మార్క భార్గవ్, ఘనపురం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రత్న పురస్కార గ్రహీత డా. హేమరాజ్ సింగ్‌కు బక్కి వెంకటయ్య ఘన సన్మానం



లోకల్ గైడ్ జూలై 26: వైద్య సేవా రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా "వైద్య రత్న" పురస్కారం అందుకున్న దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హేమరాజ్ సింగ్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వైద్య వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్న డా. హేమరాజ్ సింగ్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అంకితభావం, సేవా తపనకు గుర్తింపుగా లభించిన "వైద్య రత్న" పురస్కారం గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ డా. హేమరాజ్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న జక్కుల కిరణ్ ముదిరాజ్




మల్కాజిగిరి, జూలై 26,లోకల్ గైడ్: మల్కాజి గిరి నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు, పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై పలువురు యువకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా యువమోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కుల కిరణ్ ముదిరాజ్, కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత చేరారు. ఈ సందర్భంగా సైనిక్‌పురి చౌరస్తా నుంచి కాకతీయ నగర్ నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వారందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా నేరేడ్మెట్ డివిజన్ లోని రేణుక నగర్ కమ్యూనిటీ హాల్‌లో సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్, కానాజిగూడ ప్రాంతాల నుంచి టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సురేష్, కన్నా, సుదర్శన్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇంద్రా నగర్ నుంచి...వినీత్, సన్నీ, చరణ్, మణికంఠ, లక్ష్మణ్, వంశీ, ఆదిత్య, సంజయ్, సాయి, సాయి త్రిశూల్, ఓంకార్, భరత్, ఆదిత్య, నవల్, నాని, మనోజ్, హర్షకానాజిగూడ నుంచి.. క్రాంతి, అజయ్, నాగరాజు, శంకర్, సాయి, నరసింహ, చంద్రశేఖర్ తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు వెళుతోందన్నారు. యువత విశ్వాసంతో పార్టీలో చేరడం సంతోషకర మని అన్నారు. యువత భాగస్వామ్యంతో పార్టీ మరింత బలోపేతం అవు తుందని, నియోజక వర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయ కులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, మేకల రాముయాదవ్, చంద్రమౌళి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, శివగౌడ్, మారెడ్డి రాజ శేఖర్ రెడ్డి, పంజా శ్రీకాంత్ యాదవ్, సర్వేష్, కృష్ణ మూర్తి, హేమంత్ పటేల్, ఫరీద్, బంటి, అరుణ్, శివ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఉమేష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# సొంటె శంకరమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం:మాజీ జెడ్పిటిసి విశాలాశ్రమ రెడ్డి.

కేశంపేట్,జులై 26 (లోకల్ గైడ్):తెల్లవారుజామున కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శంకరమ్మ అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి విశాలాశ్రమ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. మొత్తం 10000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కోడూరు నరసింహులు,దేవస్థాన కమిటీ చైర్మన్ ఎదిరేమల్లేష్, మాజీ మండల కి సాన్ సెల్ అధ్యక్షులు కోడూరు రాములు,పంది లింగమయ్య,గోపని భీమయ్య,సొంటె మల్లేష్,సొంటె చెన్నయ్య,పోరండ్ల మల్లేష్,పోరండ్ల సాయిలు,సొంటే రామయ్య,కోడి గంటి బాలయ్య,తాళ్ల నరసింహులు గౌడ్,కోడూరు శ్రీశైలం,ఎదిరే శ్రీశైలం,గజ్జ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు చౌదరి గూడెం మండలం ఉద్యమకారుల సంఘం అధ్యక్షులుగా పద్మారం వెంకటేష్ యాదవ్ నియామకం..

ప్రభుత్వం తమకు న్యాయం చేసే దాకా పోరు సాగిస్తామని ప్రకటన

ఎన్నికలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చక పోతే మరో ఉద్యమం ..




లోకల్ గైడ్ న్యూస్ 26 కొందుర్గ్..నేడు జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో జరిగిన తెలంగాణ. మలిదశ ఉద్యమకారుల సంఘం సమావేశ్యము ఏర్పాటు చేసి నంతరం వారు సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు.. అధ్యక్షులుగా: పద్మాపురం వెంకటేష్ యాదవ్ ఉపాధ్యక్షులు: సలీం, శేఖర్, రాములు ప్రధాన కార్యదర్శి: రమేష్ నాయక్ కార్యదర్శులు: బాలరాజు, కాత్రమాని నర్సింలు, జహంగీర్, నవీన్ నరేష్ గౌడ్, గోర్ల బలయ్య, రవి, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ రాజ్‌పాల్‌సలహాదారులు: కోనేరు శ్రీనివాస్, అమృతం దామోదర్‌గౌరవ అధ్యక్షులు: ఘనాపూర్ సాయిలు యాదవ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు మరియు గుర్తింపు కోసం కేశవరావు గారి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ఇంకా పూర్తిగా నెర వేరకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రధాన హామీలు – డిమాండ్లు ఇంటి స్థలాలు: ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 గజాల నివాస స్థలం.పింఛన్లు: అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ. 25,000 మరియు ఉద్యమకారులకు గౌరవ పింఛన్.ఉద్యోగాలు & కేసులు: అమరవీరుల కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం వంటి పలు రకాలైన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చే విధంగా పోరాటం సాగించాలి అని సమావేశములో తీర్మానించారుఈసందర్భంగా. మండల తెలంగాణ మలి దశ ఉద్యమ సంక్షేమ సంఘం అధ్యక్షులు పద్మారం వెంకటేష్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉద్యమకారుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం సాగించి మొదట నియోజక. వర్గం ఎమ్మెల్యే గారితో మన సమస్యలు. చర్చించి మనకు న్యాయం అయ్యేవిధంగా పోరాడతానని ఆయన ఈసందర్భంగా మీడియాకు తెలిపారు..

# అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం బెల్లంపల్లి కాంటా చౌరస్తా ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్,టెక్నో దాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిట్యాల శ్రీనివాస్ 9వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు చిట్యాల శోభ,చిట్యాల రమ్య,చిట్యాల సౌజన్యల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాచకులకు,నిరుపేదలకు,దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అక్కూరి మోహన్,మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో దాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ లు మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 396వ వారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగిందని,ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు మిత్రులు కోట మోహన్,బొడ రాజ్ కుమార్,మదుగుల రమేష్,ఆయిల్ల విజయ్ కుమార్,గజ్జెల ముకేష్,కలగురి సంతోష్ కుమార్,అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సుధర్శన్,అమూల్య,గొన్నెవరం తిరుమల చారి,చందుపట్ల లింగమూర్తి,ఎండి యూసుఫ్,భరత్ రుషి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును పరిరక్షించుకోవాలి.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ప్రతి ఓటరు పాల్గొనాలి

ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోగా బిఎల్ఓలకు అందజేయాలని మాజీ కోఆప్షన్ సభ్యుడు హనీఫ్.

జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మజీద్ పాషా పిలుపు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి) : లోకల్ గైడ్,జూలై 26: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితానే మూలాధారమని, ప్రతి అర్హుడైన పౌరుడు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సింగరేణి మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు హనీఫ్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మజీద్ పాషా కోరారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఓటరు బీఎల్ఓ అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గడువులోపు తిరిగి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఫారం నింపడంలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించాలని తెలిపారు.2002 ఓటరు జాబితా ఆధారంగా మ్యాపింగ్ అయిన ఓటర్లు ఎలాంటి అదనపు పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, మ్యాపింగ్ కాని వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పించాలని వివరించారు.అలాగే జనన తేదీ ఆధారంగా సమర్పించాల్సిన పత్రాలపై కూడా స్పష్టత ఇచ్చారు. 1987 జూలై 1కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే సరిపోతుందని, 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఒకరి గుర్తింపు లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. 2004 డిసెంబర్ తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రుల ఇద్దరి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఓటరు నమోదు ప్రక్రియ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. భారత ఎన్నికల సంఘం గడువును వచ్చే నెల 3వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని వారు కోరారు.

# సాగునీరు తెచ్చిన అపర భగీరథుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి..



తల్లాడ:లోకల్ గైడ్ : సాగర్ జలాలు సీతారాం ప్రాజెక్టు ద్వారా తీసుకొచ్చి ఈ ప్రాంత పంటలకు సస్యశ్యామల కల్పించిన అపర భగీరథుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి రెండవ వర్ధంతి సభలో ఆయన హాజరై మాట్లాడారు. సీతారాం ప్రాజెక్ట్ సాగర్ నీరు తల్లాడ మండలానికి రావడం ఈ ప్రాంత రైతులకు వరం లాంటిదని ఆయన అన్నారు. 40 ఏళ్ల నుండి తల్లాడ మండలానికి మంత్రికి అనుబంధం ఉందని, ప్రతిసారి రైతులు, పంటల గురించే తనతో మాట్లాడేవారని గుర్తు చేశారు. సాగర్ నీరు వస్తున్న క్రమంలో మా మిత్రుడు జక్కంపూడి కృష్ణమూర్తి లేకపోవడం తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. సాగర్ జలాలు అందించిన మంత్రి తుమ్మలకు వీరారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో సాయి సత్య వ్రతం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీ సాయినాథునికి గోధుమలతో అభిషేకం , శ్రీ సాయి సత్య వ్రతం నిర్వహించారు . భక్తిశ్రద్ధలతో సుమారుగా 200 మంది జంటలు శ్రీ సాయి సత్య వ్రతం లో కూర్చున్నారు . జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చారిటీ శ్రీ వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి . ఈ కార్యక్రమానికి భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి , రాజ్యలక్ష్మి అతిథులుగా వచ్చారు . ఈ కార్యక్రమం మొత్తం మందిర చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి . మందిర ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్దన చార్యులు , అర్వపల్లి నిరంజన్ , వివిడి ప్రసాద్ , కురు వేళ్ళ జగన్ మోహన్ రావు , వేల్పుల సత్యనారాయణ , డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , సిమెంట్ మురళి మరియు ఖమ్మం పుర ప్రముఖులు దర్శించి పాల్గొన్నారు .

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం : లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విరోచిత పోరాట ఫలితమని ఇది విద్యార్థుల విజయమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . పదే పదే నీట్ పరీక్షలు లీక్ కావడం , ఆ తప్పులను సరి దిద్దకోక పోవడం , ప్రశ్నించిన వారిపై పలు రకాల నిందలు వేయడం కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు . ఇక నుండి ఇలాంటి ఆటలు సాగవని విద్యార్థుల విరోచిత పోరాటం ఒక గుణ పాఠం చెప్పిందని తెలిపారు . పొరుగు దేశాలు నేపాల్ , బంగ్లాదేశ్ లలో కూడా ఇదే విధంగా విద్యార్థులు పోరాడి సాధించిన విజయాల నుండి మన దేశం లో ఇప్పుడు ఈ విజయం చూసి పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించే ముందర ఆలోచన చేయాల్సిన అవశ్యకతను కలుగజేయడం శుభపరిణామం గా పేర్కొన్నారు . సీ ఏ ఏ , ఎన్నార్సీ , రైతుల ఉద్యమం వంటి పలు ఉద్యమాలు , ఇప్పుడు ఈ పోరాటం.... భవిష్యత్ ఉద్యమాలు , పోరాటలకు కొత్త దారి చూపించిందన్నారు . ఉద్యమ కారులు దీనినుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు .

## ప్రతి ఒక్కరు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.

హెల్మెట్ సీటు బెల్టు ధరించాలి డిసిపి ఎ భాస్కర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిబంధనలు పాటించాలని మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ అన్నారు. శనివారం రాత్రి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు వాహనాల నిబంధనలు,సైబర్ నేరాలు,సీసీ కెమెరాలు ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు బాధ్యతాయుతంగా హెల్మెట్ ధరించి తన ప్రాణాలనే కాకుండా ఆధారపడిన కుటుంబ సభ్యులపై పట్ల కూడా ఆలోచించి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అదేవిధంగా కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ముఖ్యంగా నేటి సమాజంలో ప్రతి ఏరియాలో సీసీ కెమెరాలు ఆవశ్యకత ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. అందుకే స్థానిక వ్యాపారస్తులు ఇండ్ల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరం జరగకుండా ఉండడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఒక సీసీ కెమెరా100మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని ఎలాంటి నేరమైనా చేదించగలిగే సత్తా సీసీ కెమెరాలకు ఉంటుందని అన్నారు. అదేవిధంగా గంజాయి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని కోరారు ఎక్కడైనా సరే గంజాయి అమ్మిన సేవించిన అలాంటి దృశ్యాలు చూసినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు100 కు డయల్ చేసి సమాచారం ఇచ్చి సహకరించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోపిగా ఉంచబడతాయని తెలిపారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అదేవిధంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ప్రతి బంగారం షాపు,బట్టల షాపు,ట్రేడర్స్ ఏ షాప్ అయినా సరే ప్రజలు ఒక10మంది కంటే ఎక్కువ మంది వచ్చే వినియోగదారులు ఉన్న ప్రతి షాపులో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న పలువురు ద్విచక్ర వాహనదారులను శాలువాలతో డిసిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎసై కిరణ్ కుమార్ సిఐ వర్ష రమేష్, ఎస్సైలు తిరుపతి రామకృష్ణ నరేష్ అంజనేయులు ప్రసాద్ గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత గురు-శిష్యుల అపూర్వ కలయిక.

ఘనంగా శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

పూల జల్లులు కురిపిస్తూ ఉపాధ్యాయులను వేదికపైకి తీసుకెళ్లిన నాటి విద్యార్థులు.



శంకర్ పల్లి /జులై 26 ( లోకల్ గైడ్ ): గురువు చూపిన బాటే జీవితానికి వెలుగుబాట అని, విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1995–96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సుమారు మూడు దశాబ్దాల అనంతరం ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని భావోద్వేగభరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగభూషణం, అలీ అలీల్ ఖాన్, అనసూయ దేవి, యాదయ్య, సత్యనారాయణ, నారాయణ, భాస్కర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చాంద్ సుల్తాన్‌లను పూల వర్షం కురిపిస్తూ ఘనంగా వేదికపైకి ఆహ్వానించి శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమానికి అమెరికాలో ఉన్న అప్పటి ఉపాధ్యాయులు రామాంజనేయులు ఆన్‌లైన్ ద్వారా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి తమ భావాలను తెలిపారు.సుమారు వంద మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై చేరి పాఠశాల రోజులలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. మూడు దశాబ్దాల కాలంలో జీవితంలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆత్మీయంగా గడిపారు.కార్యక్రమాన్ని పాఠశాల పూర్వ విద్యార్థి, జిల్లా అర్బిట్రేషన్ యూనియన్ అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా సమర్థవంతంగా నిర్వహించారు. తన వ్యాఖ్యానంతో నాటి పాఠశాల వాతావరణాన్ని మరోసారి గుర్తు చేస్తూ గురు–శిష్య బంధం గొప్పతనాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాగభూషణం, అలీ అలీల్ ఖాన్, అనసూయ దేవి లు మాట్లాడుతూ "మూడు దశాబ్దాల తర్వాత తమ విద్యార్థులను మళ్లీ చూడటం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని అన్నారు. గురువుకు నిజమైన సంపద తన విద్యార్థుల విజయమే అన్నారు. ఈ రోజు మా ముందున్న ప్రతి విద్యార్థి సమాజంలో మంచి స్థాయికి చేరుకోవడం మాకు ఎంతో గర్వకారణమని, ఇలాంటి సమ్మేళనాలు కేవలం జ్ఞాపకాలను మాత్రమే కాదని, మనసులను కూడా కలుపుతాయని, ఆయువృ ను పెంచుతాయన్నారు.. గురువులను గుర్తు పెట్టుకుని ఇంత ఘనంగా సన్మానించడం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇలాంటి ఆప్యాయత, ఆత్మీయత మన ఆయువును కూడా పెంచుతుందని, పాత జ్ఞాపకాలుబంగారు ఘని లాంటివి అని అన్నారు.గురు–శిష్య బంధం ఎప్పటికీ చెదరని అనుబంధం" అని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు నారాయణ, యాదయ్య,సత్యనారాయణ, భాస్కర్ లు మాట్లాడుతూ 1995–96 బ్యాచ్ విద్యార్థులు చదువుకున్న పాఠశాల ఆవరణలో శాశ్వత వేదిక (స్టేజి) నిర్మించి పాఠశాలకు అందించడం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థుల సామాజిక సేవను కొనియాడారు. విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ఇతర బ్యాచ్‌లకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "మనకు అక్షరాభ్యాసం నేర్పి, జీవితానికి దిశానిర్దేశం చేసిన గురువులను సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నేడు మేము ఏ స్థాయిలో ఉన్నామన్నా దానికి పునాది వేసింది మా పాఠశాల, మా గురువులేనని" పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు గత మూడు దశాబ్దాల కాలంలో మరణించిన ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రతి పూర్వ విద్యార్థి తనను తాను పరిచయం చేసుకుంటూ నాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజులలో జరిగిన సరదా సంఘటనలు, ఉపాధ్యాయుల బోధన, స్నేహబంధాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.చివరగా అందరూ మరోసారి ఇలాంటి సమ్మేళనాలు నిర్వహిస్తూ గురు–శిష్య బంధాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు. ఆత్మీయ వాతావరణంలో, పూర్వ విద్యార్థి వినోద్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నిరంతర పర్యవేక్షణ



కరకగూడెం : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తోందని పినపాక నియోజకవర్గ అసెంబ్లీ ఎస్ఐఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాజా ప్రతాప్ రాథోడ్ తెలిపారు. టీపీసీసీ ఆదేశాల మేరకు కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు పనితీరును రాజా ప్రతాప్ రాథోడ్, పినపాక నియోజకవర్గ ఈఆర్ఓ కోఆర్డినేటర్ గాదె కేశవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కరకగూడెం మండలంలోని 30, 33, 34, 40 బూత్‌లను సందర్శించి ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియ, ఫారాల సేకరణ, ఓటర్ల నమోదు పురోగతి, బీఎల్ఏలు, బీఎల్ఓల పనితీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి చేరుకొని ఎస్ఐఆర్ ఫారాల నమోదును వేగవంతం చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సర్వేను పూర్తి చేయాలని బీఎల్ఏలు, బీఎల్ఓ అధికారులకు సూచించారు. అనంతరం ఎస్ఐఆర్ సర్వేలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓ అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబంది వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు పోలం కేశవరావు, కరకగూడెం సర్పంచ్ సుజాత, తాటిగూడెం ఉప సర్పంచ్ గాంధర్ల రామనాథం, మండల నాయకులు షేక్ రఫీ, గొగ్గల రవి, జలగం కృష్ణ, పోలేబోయిన సీతారాం బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర--2 బ్రోచర్ ఘనంగా ఆవిష్కరణ

ఖమ్మంలో ఇండో క్వాతర్

శ్రీ జయ విలాసిని డెవలపర్స్ కొత్త అధ్యాయం



ఖమ్మం,26 జూలై:లోకల్ గైడ్ :ఖమ్మం నగరానికి సమీపంలోని తనికెళ్ల గ్రామంలో, కలెక్టరేట్‌కు చేరువలో ఉన్న ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర--2 బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇండో క్వాతర్ వ్యవస్థాపకులు పోలిశెట్టి గిరి, శ్రీ జయ విలాసిని డెవలపర్స్ వ్యవస్థాపకులు కుంచప్ప రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండో క్వాతర్ ప్రాజెక్టులను శ్రీ జయ విలాసిని డెవలపర్స్ టేకోవర్ చేయడం ద్వారా రెండు సంస్థల కలిసి ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పేలా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నాణ్యమైన నిర్మాణంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్న ప్రాజెక్టులతో ముందుకు వస్తామని, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ డైరెక్టర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, కస్టమర్లు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జుట్టు రాలడం తగ్గాలంటే
# ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..

అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు.

**జుట్టు రాలడం తగ్గాలంటే ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..**

ఝుఅతీ ఖీఝశ్రీశ్రీ । అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒత్తైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలనుకునే వారు హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే సప్లిమెంట్స్ ను కూడా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఈ సప్లిమెంట్స్ జుట్టు పెరుగుదలలో గణణీయమైన మార్పును తీసుకు వస్తాయని వారు సూచిస్తున్నారు. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, జుట్టును మందంగా, ఒత్తుగా చేయడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం వంటి పనులను సప్లిమెంట్స్ నిర్వహిస్తాయని చెప్పవచ్చు. కనుక జుట్టు పెరుగుదలకు అవసరమైన వివిధ రకాల సహజ సప్లిమెంట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**బయోటిన్..**

జుట్టు పెరుగుదలకు మద్దతు ఇచ్చే వాటిల్లో బయోటిన్ ఒకటి. జుట్టు నిర్మాణానికి అవసరమయ్యే కెరాటిన్ అనే ప్రోటీన్ ను సంశ్లేషణ చేయడంలో ఈ బి విటమిన్ సహాయపడుతుంది. చాలా మంది బయోటిన్ లోపంతో బాధపడుతూ ఉంటారు. దీంతో జుట్టు రాలడం, పలుచగా తయారవ్వడం, జుట్టు విరిగిపోవడం వంటివి జరుగుతాయి. జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆహారంలో గుడ్లు, గింజలు, తృణ ధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ విటమిన్ లోపంతో మరింత ఎక్కువగా బాధపడే వారు బయోటిన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల జుట్టు సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు. సా పాల్మెట్టో అనే సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా బట్టతలతో బాధపడే వారు ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ సప్లిమెంట్ జుట్టు రాలడాన్ని తగ్గించడంతో పాటు జుట్టు తిరిగి పెరిగేలా ప్రోత్సహిస్తుంది. బట్టతలతో బాధపడే వారు ఎక్కువగా సింథటిక్ చికిత్సలను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారు సా పాల్మెట్టో సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా చికిత్స అవసరం లేకుండా సహజంగా తిరిగి జుట్టును పొందవచ్చు.



**అశ్వగంధ..**

జిన్సెంగ్ ( అశ్వగంధ) ను సాంప్రదాయ వైద్యంలో చాలా కాలంగా వాడుతున్నారు. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలకు రక్తప్రసరణ పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు బలంగా తయారవుతాయి. జుట్టు తెల్లగా మారడాన్ని అకాల బూడిద రంగును నివారించడంలో జిన్సెంగ్ ఎంతో సహాయపడుతుంది. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం ద్వారా లేదా జుట్టుకు అప్లై చేయడం ద్వారా ఒత్తుగా, ఆరోగ్యవంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా వయసు పెరిగే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలచర్మం ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు బలంగా తయారవుతుంది.

**రోజ్‌మేరీ ఆయిల్..**

జుట్టు రాలడాన్ని తగ్గించడంలో రోజ్‌మేరీ ఆయిల్ కూడా చక్కగా పని చేస్తుంది. జుట్టు సాంద్రతను గణనీయంగా పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రు సమస్యను తగ్గించడంలో, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజ్‌మేరీ ఎంతో సహాయపడుతుంది. ఈ మధ్యకాలంలో జుట్టు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత, రసాయనాలు కలిగిన ప్రొడక్ట్స్ ను వాడడం, ఒత్తిడి వంటి వివిధ కారణాల వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతోంది. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆయా చెప్పిన సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు సమస్యలు తగ్గడంతో పాటు మొత్తం జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతమైన, ఒత్తైన, కాంతివంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు ం.

## ఈ పానీయాలు ఆల్కహాల్ కంటే హానికరం తెలుసా..?



చాలామంది ఆల్కహాలమాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. చాలామంది ఆల్కహాల్ ) మాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒక భాగం. కిడ్నీలు ఫిల్టర్లుగా పనిచేస్తాయి. అంతే కాదు శరీరం నుంచి వ్యర్థాలు, విషాన్ని తొలగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తోడ్పడుతాయి. అందుకే మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు శరీరంలో విషపదార్థాలు పేరుకుపోయి అలసట, వాపు, వికారం, శ్వాసలోపం, రక్తహీనత, రక్తపోటు పెరుగుదల, నిద్రలేమి లాంటి లక్షణాలు కనిపిస్తాయి.ఎందుకంటే కిడ్నీలు శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే దూరం పెట్టాల్సిన డ్రింక్స్ ఏవో ఇప్పుడు చూద్దాం.. ముఖ్యంగా ఎనర్జీ డ్రింక్స్ కిడ్నీలకు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో ఎనర్జీ డ్రింక్స్ తాగేవారి సంఖ్య పెరుగుతోంది. తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడంవల్ల కిడ్నీలు దెబ్బతింటాయి. అంతేకాదు ఈ డ్రింక్స్ కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఎనర్జీ డ్రింక్స్ గురించి హెచ్చరించింది. ఇక మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లైతే ఆ ఎనర్జీ డ్రింక్స్ జోలికి అస్సలే వెళ్లకుండా ఉండటం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.ఎనర్జీ డ్రింక్స్‌ను దూరం పెట్టడంతోపాటు రోజూ కావాల్సిన నీళ్లు తాగడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. అల్లం నీరు, హెర్బల్ టీ తాగడం ద్వారా కూడా మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు.

# నిమ్మ, నారింజ వంటి పండ్లలోని విత్తనాలను తినవచ్చా..? తింటే ఏమవుతుంది..?



చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి.

చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ కొన్నిసార్లు అనుకోకుండా ఈ గింజలను మింగేస్తూ ఉంటారు. ఈ గింజలను మింగిన తరువాత గింజలను మింగామే అని భయపడుతూ ఉంటారు. వీటి వల్ల ఏదైనా హాని కలుగుతుందో ఏమో అని భయపడుతూ ఉంటారు. అయితే ఈ గింజలను అనుకోకుండా మింగినా భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ విత్తనాల పైన పొర హానికర సమ్మేళనాలు విడుదల అవ్వకుండా నిరోధిస్తుంది. కనుక వాటిని మింగినా భయపడాల్సిన పని లేదు. అవి జీర్ణం అవ్వకుండా అలాగే మన శరీరం గుండా మలం ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

**పేగుల్లో ఇబ్బందులు..**

అలాగే కొందరికి ఈ గింజలను తీసుకోవడం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అని సందేహం వస్తూ ఉంటుంది. అయితే వీటిని తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ వాటి గింజలు ఎటువంటి లాభాలను అందించవు కనుక వాటిని తీసుకోకుండా ఉండడమే మంచిది. ఇక ఈ సిట్రస్ గింజలను ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల పేగులకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వాపుతో పాటు జీర్ణవ్యవస్థలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. ఈ గింజలకు బయటి పొర గట్టిగా ఉంటుంది కనుక ఇవి జీర్ణం అవ్వకుండా శరీరం గుండా అలాగే బయటకు వెళ్తాయి. ఒకవేళ వీటిని నమలినా, చూర్ణం చేసినా అవి తక్కువ మొత్తంలో హైడ్రోజన్ సైనైడ్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనం శరీరం ఆక్సిజన్ ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. వీటిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ప్రమాదం కలిగే అవకాశం ఉంది. వికారం, తలనొప్పి, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి.

**పెద్దలకు ఎలాంటి ప్రమాదం లేదు..**

ఈ గింజలను ప్రమాదవశాత్తు తీసుకోవడం వల్ల పెద్దల్లో ఎటువంటి ప్రమాదం కలగదని వైద్యులు చెబుతున్నారు. ఇక సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు. కనుక రోజువారి ఆహారంలో భాగంగా సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లను అసలు తినకూడదు..



మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ పండును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దానిమ్మ అందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలను అందించదని వైద్యులు చెబుతున్నారు. కొందరికి దీనిని తీసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే కొందరు ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. దానిమ్మ గింజలు ఈ మందులతో కలిసి శరీరానికి ఎక్కువ హానిని కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపడవని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మపండ్లకు ఎవరెవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

హైపోటెన్షన్ ఉంటే..

దానిమ్మ పండ్లల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. రోజుకు 300 ఎమ్ఎల్ దానిమ్మరసాన్ని తీసుకోవడం వల్ల రెండు నెలల్లో దాదాపు 5 ఎఎంన్ర వరకు సిస్టొలిక్ రక్తపోటు, దాదాపు 3 ఎఎంన్ర డయాస్టొలిక్ రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే హైపోటెన్షన్ తో బాధపడే వారు వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిసార్లు దృష్టి లో ప ం , మూర్ఛ, తీవ్రమైన సందర్భాల్లో షాక్ వచ్చే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతుంది. దానిమ్మ పండులో ఉండే సమ్మేళనాలు ఈ మందులను కాలేయం ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో మందులు శరీరంలో ఎక్కువ సమయం ఉండడం వల్ల శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎక్కువవుతాయి. గుండె సమస్యలతో బాధపడే వారికి, దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

రక్తం గడ్డ కట్టే విధానంపై..

దానిమ్మపండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక శస్త్రచికిత్స జరగడానికి ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతూ ఉంటారు. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ చెందుతాయి. దీంతో శస్త్ర చికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. అలాగే దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. కానీ సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ పండ్లలో టానిన్లు ఉంటాయి. ఇవి పేగు పొరలకు చికాకును కలిగిస్తాయి. ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇవి గట్టిగా ఉంటాయి. త్వరగా జీర్ణం కావు. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా దానిమ్మ పండ్లు కొందరిలో అలర్జీని కలిగించే అవకాశం ఉంది. దురద, ముఖం వాపు రావడం, దద్దుర్లు, తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆహార అలర్జీ ఉన్న వారిలో దానిమ్మతో క్రాస్ రియాక్షన్ లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ అందరికి ఇవి అనుకూలంగా ఉండవని వైద్యులు చెబుతున్నారు. అలర్జీ ఉన్న వారు, శస్త్రచికిత్స షెడ్యూల్ చేయబడిన వారు, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్న వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు వీటిని తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండ్లు

# భోజనానికి ముందు వీటిని తింటే బరువు ఇట్టే తగ్గుతారు..!

చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చక్కటి ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. అలాగే చాలా మందికి వీటిని ఏ సమయంలో తీసుకోవాలి అనే సందేహం కూడా కలుగుతూ ఉంటుంది. గరిష్ట ఫైబర్ ప్రయోజనాల కోసం చియా విత్తనాలను ఏ సమయంలో తీసుకోవాలి.. ఎంత మోతాదులో తీసుకోవాలి.. వీటిని ఎలా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందో.. వైద్యుల మాటల్లో తెలుసుకుందాం.



**బరువు తగ్గేందుకు..**

ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాల్లో సుమారు 4 నుండి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ లు ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ప్రేగు కదలికలను

# పాటలు వింటూ పరుగు!



ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

**పాటలు వింటూ పరుగు!**

ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఇవి రెండూ కలిస్తే.. ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. కార్టిసాల్ స్థాయులు తగ్గి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పాటలు వినడం వల్ల.. శారీరక అలసట నుంచి మెదడు దృష్టి మళ్లుతుంది. దీనివల్ల కండరాల నొప్పి తక్కువగా అనిపిస్తుంది. ఫలితంగా, మరింత ఎక్కువ సమయం, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామాలు చేసే అవకాశం ఉంటుంది. హెడ్‌ఫోన్స్ పెట్టుకొని పాటలు వినడం వల్ల.. బయటి శబ్దాలు మీ దృష్టికి రాకుండా ఉంటాయి.

దాంతో, మీ ఫోకస్ అంతా వ్యాయామంపైనే కేంద్రీకృతం అవుతుంది. పాటల్లోని బీట్స్ కూడా మీ కదలికలను నియంత్రిస్తుంటాయి. ఫాస్ట్‌బీట్ పాటలు వింటుంటే.. మీకు తెలియకుండానే మీ అడుగుల వేగం పెరుగుతుంది. ఉత్తేజపరిచే పాటలు వింటున్నప్పుడు శరీరంలో సహజంగానే డోపమైన్, సెరోటోనిన్ వంటి ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి బద్ధకాన్ని వదిలిస్తాయి. వ్యాయామంపై ఆసక్తిని పెంచుతాయి. ఒంటరిగా, రాత్రి వేళల్లో వాకింగ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల.. భద్రతా భావం కలుగుతుంది.

# అంతరిక్షంలో ప్రసవం.. సురక్షితమేనా..?




మనుషులు విశ్వాంతరాళంలో విస్తరించాలనే ఆలోచనతో ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తున్నారు శాస్త్రవేత్తలు. అంగారకుడిపై కాలనీలు, చంద్రునిపై నివాసాల గురించి చర్చ జరుగుతోంది. అయితే, అంతరిక్షంలో మానవ మనుగడ సాగాలంటే అక్కడ పునరుత్పత్తి సాధ్యమేనా? గర్భధారణ, ప్రసవం సురక్షితంగా జరుగుతాయా? అన్న అంశంపై ఇటీవల జరిగిన పరిశోధనలు దిగ్భ్రాంతి కలిగించే విషయాలను వెల్లడించాయి.

అంతరిక్షంలో..

'రిప్రొడక్టివ్ బయోమెడిసిన్ ఆన్‌లైన్' జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో అంతరిక్షంలో ప్రసవం ఏమాత్రం సురక్షితం కాదు. భూమికి దూరంగా, అనంతవాయువుల మధ్య ఉండే వాతావరణం మానవ పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధాన అడ్డంకులు ఏంటి..?

అంతరిక్షంలో ఉండే శక్తివంతమైన కాస్మిక్ కిరణాలు మన కణాల్లోని ఐచీూను దెబ్బతీస్తాయి. ఇది పురుషుల్లోని శుక్రకణాలను, మహిళల్లోని అండాలను బలహీనపరుస్తుంది. ఫలితంగా పిండం ఎదుగుదల ఆగిపోవడం లేదా జన్యుపరమైన లోపాలు తలెత్తే ప్రమాదం ఉంది.

సూక్ష్మ గురుత్వాకర్షణ ..

భూమిపై ఉండే గురుత్వాకర్షణ శక్తి పిండం అభివృద్ధికి, గర్భాశయంలో శిశువు స్థితికి ఎంతో కీలకం. శూన్యంలో పిండం ఎదుగుదల ఎలా ఉంటుందనే దానిపై జంతువులపై జరిపిన ప్రయోగాలు మిశ్రమ ఫలితాలను ఇచ్చాయి. ఒత్తిడి - రిథమ్.. అంతరిక్ష ప్రయాణాల్లో కలిగే మానసిక ఒత్తిడి, నిద్ర వేళల్లో మార్పులు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి.

పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం..

సుదీర్ఘకాలం అంతరిక్షంలో గడిపే వ్యోమగాముల్లో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. రేడియేషన్ ప్రభావం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా పొంచి ఉంది. తక్కువ కాలం ప్రయాణించే వారిపై పెద్దగా ప్రభావం ఉండకపోయినప్పటికీ.. అక్కడే నివాసం ఉండాలనుకునే వారికి మాత్రం ఇది పెను సవాలే.

అంతరిక్షంలో మానవ కాలనీలు ఏర్పాటు చేయడం సాంకేతికంగా సాధ్యమే కావొచ్చు. కానీ, ఒక ప్రాణం భూమికి వెలుపల సురక్షితంగా జన్మించగలదా? అన్న ప్రశ్నకు సైన్స్ వద్ద ఇంకా పూర్తిస్థాయి సమాధానం లేదు. దీనిపై మరిన్ని లోతైన పరిశోధనలు జరగాల్సి ఉంది.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# ఆకు కూరలు వండి తిందామా!







పచ్చదనంతో నిండిన ఆకుకూరల్లో పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయనీ మనకు తెలుసు. కానీ, కొన్ని ఆకుకూరలను ఉడికించి తినడం వల్ల వాటి పోషక విలువలు రెట్టింపు అవుతాయి అంటున్నారు నిపుణులు. అవేంటంటే.. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాల్షియం, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకునే ఆస్కారం ఉంది. పాలకూరను ఉడికిస్తే దీనిలోని ఆమ్ల శాతం తగ్గి పోషకాలు అందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలా అని ఎక్కువ సమయం ఉడికించడం కూడా మంచిది కాదు. విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండే మునగాకు ఉడికించి తింటే అందులో పోషకాలు పెరుగుతాయి. ఇవి శరీరంలో వాపు, మంటలను తగ్గిస్తాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. కెలోరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉండే బచ్చలిని ఉడికించి తినడం మేలు. ఇలా చేయడంవల్ల దానిలో బీటా కెరోటిన్, మెగ్నీషియం స్థాయులు పెరుగుతాయి. అంతేకాదు, దీన్నుంచి లభించే విటమిన్ ఎ, సి, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి సమపాళ్లలో అందుతాయి. అయితే కొన్ని ఆకుకూరల్ని మాత్రం సన్నని సెగమీద కొంచెం నూనెతో వేయించడం వల్ల పోషకాలు పెరుగుతాయి. వాటిలో తోటకూర ఒకటి. దీన్ని వేయించడం వల్ల ఫోలేట్, విటమిన్ సి పెరిగి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. మెంతికూరను వేయిస్తే పాలీఫినాల్స్ పెరిగి జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.

# అతి వద్దు సుమీ!



అమ్మాయిలకు అందంపైనా, ఆరోగ్యంపైనా స్పృహ రోజు రోజుకీ పెరుగుతోంది. దీంతో తక్కువ సమయంలోనే బరువు తగ్గాలని కొందరు... దృఢంగా మారిపోవాలని మరికొందరు అతిగా వ్యాయామాలు చేస్తున్నారు. ఇలా చేస్తే ప్రయోజనాల సంగతి దేవుడెరుగు... దుష్ప్రభావాలు తప్పవంటున్నారు నిపుణులు. అది ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందో తెలుసా?

ఒత్తిడి పెరుగుతుంది...

వ్యాయామం చేయడం వల్ల ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తాయి. అయితే, మితిమీరి వర్కవుట్స్ చేయడం వల్ల కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో శరీరమే కాదు... మనసూ అలసిపోతుంది. కాబట్టి తీసుకునే ఆహారాన్ని బట్టి రోజూ 45 నిమిషాల నుంచి గంట వరకూ కసరత్తులకు కేటాయించుకుంటే సరిపోతుంది.

ఎక్కువ తినేలా చేస్తుంది...

అధిక వ్యాయామం వల్ల గ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. దీంతో కసరత్తులతో కరిగించిన కెలోరీలు కంటే ఎక్కువగా ఆహారం తీసుకునేలా చేస్తాయి. దీంతో నాజూగ్గా మారాలన్న లక్ష్యం పక్కకెళ్లి... మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంది.

హార్మోన్ల హెచ్చుతగ్గులు...

మితంగా చేసే వ్యాయామం... హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. అదే విశ్రాంతి లేకుండా అతిగా చేస్తే శరీరంపై ఒత్తిడి పెరిగి అవి హెచ్చుతగ్గులకు గురవుతాయి. ముఖ్యంగా కార్టిసాల్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యి ఇతర హార్మోన్లను దెబ్బతీస్తుంది. ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ తగ్గుతాయి. నెలసరిని క్రమం తప్పిస్తాయి. భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల బారిన పడేలానూ చేస్తాయి. కాబట్టి ఆ సమయం గంట దాటకుండా ఉంటే మేలు

# అవసరంలేకున్నా యాంటీబయోటిక్స్ వాడితే ప్రాణాపాయం.. ఐఎంఏ హెచ్చరిక






చిన్నపాటి జ్వరం వచ్చినా, ఒళ్లు నొప్పులు అనిపించినా వెంటనే మెడికల్ షాప్ కి వెళ్లి యాంటీబయోటిక్స్ కొనేస్తున్నారా? అయితే మీకు ప్రాణాపాయం తప్పదు..! యాంటీబయోటిక్స్‌ను విచక్షణారహితంగా వాడటం వల్ల మానవాళికి 'యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్' అనే అదృశ్య ముప్పు పొంచి ఉందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్' సహకారంతో దేశవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఏఎంఆర్..

సాధారణంగా శరీరంలోని హానికారక బ్యాక్టీరియాను చంపడానికి యాంటీబయోటిక్స్ వాడతాం. అయితే అవసరం లేకున్నా వాడటం లేదా డాక్టర్ చెప్పిన కోర్సును మధ్యలోనే ఆపేయడం వల్ల సదరు బ్యాక్టీరియా ఆ మందులను తట్టుకునే శక్తిని పెంచుకుంటుంది. ఫలితంగా భవిష్యత్తులో ఆ మందులు శరీరంలో పని చేయవు. చివరకు చిన్నపాటి ఇన్ఫెక్షన్లు కూడా నయం కాక ప్రాణాపాయానికి దారితీస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ఇప్పటికే ాూవీ=ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది.

వినూత్న కార్యక్రమాలు..

ఈ ముప్పును అరికట్టేందుకు 12 రాష్ట్రాల్లోని ప్రతి జిల్లాలోనూ వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలు, నివాస సముదాయాల్లో వైద్యులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టి ప్రజలకు 'ఏఎంఆర్' తీవ్రతను వివరించారు. తప్పుడు మందుల వినియోగం వల్ల చికిత్స విఫలమైన కేసులను ఉదహరిస్తూ నిపుణులు ప్రజలను అప్రమత్తం చేశారు. కేవలం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే యాంటీబయోటిక్స్ వాడాలని స్పష్టం చేశారు.

వైద్యులు ఏమంటున్నారంటే..?

జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ పనిచేయవు. కాబట్టి సొంత వైద్యం వద్దు. డాక్టర్ ఐదు రోజులు మందులు వాడాలని చెబితే, రెండు రోజుల్లో నయం అయిందని ఆపేయకూడదు. దీనివల్ల బ్యాక్టీరియా మందులను తట్టుకునేలా రూపాంతరం చెందుతుంది. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం ద్వారా ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. తద్వారా యాంటీబయోటిక్స్ అవసరమే పడదు. ఈ రోజు మనం వాడుతున్న అనాలోచిత యాంటీబయోటిక్స్, రేపటి తరం చికిత్సకు మందులే లేకుండా చేస్తున్నాయి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# ట్యాబ్లెట్లను వాడుతున్నా కూడా.. థైరాయిడ్ అదుపులోకి రావడం లేదంటే కారణాలు ఇవే..!






కాలేయాన్ని కాటు వేసే మహమ్మారిని గుర్తించే సరికొత్త ఆవిష్కరణ..

హెపటైటిస్-బి వైరస్‌ను గుర్తించడం ఇకపై మరింత సులభం కానుంది. సాధారణంగా ఈ వ్యాధి నిర్ధారణ కోసం పెద్ద పెద్ద ల్యాబొరేటరీలు, ఖరీదైన యంత్రాలు, రోజుల కొద్దీ నిరీక్షణ తప్పనిసరి. కానీ, ఆస్ట్రేలియాకు చెందిన కిర్బీ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఇప్పుడు కాలేయానికి ప్రాణాంతకంగా మారే ఒక విప్లవాత్మక 'ఫింగర్‌స్టిక్' (ఖీఱఅస్త్రవతీర్‌ఱఎఎ) పరీక్షను అందుబాటులోకి తెచ్చారు. ఆస్ట్రేలియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రయల్ హెపటైటిస్ బి డి ఎన్ ఏ కు సంబంధించిన ఒక సాధారణ ఫింగర్‌స్టిక్ పరీక్ష అనేది ప్రామాణిక ప్రయోగశాల పరీక్ష వలె ఖచ్చితమైనదని, మారుమూల ప్రాంతాలలో ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు.

ఏమిటీ ప్రత్యేకత ఏమిటంటే..?

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పద్ధతుల్లో సిరల నుంచి రక్తాన్ని సేకరించి ల్యాబ్‌కు పంపాల్సి ఉంటుంది. కానీ ఈ కొత్త విధానంలో డయాబెటిస్ పరీక్షలాగే వేలిపై చిన్న సూదితో గుచ్చి, ఒక చుక్క రక్తంతో పరీక్ష నిర్వహించవచ్చు. దీని కోసం రోజుల తరబడి వేచి చూడక్కర్లేదు. కేవలం 60 నిమిషాల్లోనే ఫలితం వెల్లడవుతుంది. ఈ పాయింట్ ఆఫ్ కేర్ (ూూజ) పరీక్షా ఫలితాలు, ఖరీదైన ల్యాబ్ పరీక్షలతో సమానమైన కచ్చితత్వాన్ని కలిగి ఉన్నట్లు క్లినికల్ ట్రయల్స్‌లో తేలింది.

ఎందుకు ముఖ్యం అంటే..?

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 25.4 కోట్ల మంది ఈ వైరస్‌తో బాధపడుతుంటే, అందులో కేవలం 10 శాతం మందికి మాత్రమే తమకు ఇన్ఫెక్షన్ ఉందనే విషయం తెలుస్తోంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉండేవారికి సరైన పరీక్షా కేంద్రాలు అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఈ కొత్త విధానం వల్ల మారుమూల గ్రామాల్లో సైతం సులభంగా పరీక్షలు నిర్వహించి, వెంటనే చికిత్స ప్రారంభించే అవకాశం ఉంటుంది" అని పరిశోధనకు నాయకత్వం వహించిన ప్రొఫెసర్ గెయిల్ మాథ్యూస్ తెలిపారు.

సకాలంలో గుర్తిస్తే..

హెపటైటిస్-బి ని సకాలంలో గుర్తిస్తే కాలేయం దెబ్బతినకుండా (జఱతీతీష్ట్రశీంఱం), కాలేయ క్యాన్సర్ బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చు. 2030 నాటికి హెపటైటిస్-బి రహిత ప్రపంచాన్ని నిర్మించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) లక్ష్యానికి ఈ ఆవిష్కరణ పెద్ద ఊతాన్నిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది కూడా చదవండి..ఖుఖితీఱఅఽ : మైక్రోప్లాస్టిక్స్ ముప్పును తొలగించే అస్త్రం.. 'చింతపండు'.. తాజా పరిశోధనలో వెల్లడి..

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి

# జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?




హోమియోపతి మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..? హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..?హోమియోపతి అంటే ఏమిటి..?అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..? హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..?



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సోమవారం - 27 - జూలై - 2026

# ఏఐ మిమ్మల్ని ఏం చేయలేదు! కోర్టు తీర్పులు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆగమనంతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో అనిశ్చితి నెలకొంది. సాంకేతికతను సాకుగా చూపి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సర్వసాధారణమైపోయింది. అయితే, ఈ ధోరణికి చైనా న్యాయస్థానాలు గట్టి అడ్డుకట్ట వేశాయి. ఏఐ నేతృత్వంలోని ఉద్యోగ తొలగింపులు ఇకపై కష్టతరమని, ఆటోమేషన్ సాకుతో కార్మిక హక్కులను కాలరాయలేమని స్పష్టం చేస్తూ వెలువరించిన వరుస తీర్పులు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.

## నిర్వహణ కార్మిక బాధ్యత

డిసెంబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 మధ్య కాలంలో హాంగ్‌జౌ, బీజింగ్ కోర్టులు ఇచ్చిన తీర్పులు ఏఐని కేవలం ఒక సాంకేతిక మార్పుగా మాత్రమే కాకుండా, కార్మిక చట్టాల పరిధిలోకి వచ్చే ఒక కీలక వ్యాపార అంశంగా పరిగణించాయి. చాలా సంస్థలు ఏఐని స్వీకరించడాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో భారీ మార్పుగా పేర్కొంటూ ఉద్యోగులను తొలగిస్తుంటాయి. కానీ, ఈ న్యాయస్థానాలు ఆ వాదనను తోసిపుచ్చాయి. ఆటోమేషన్ అనేది కంపెనీ తీసుకునే ఒక స్వచ్ఛంద, ప్రణాళికాబద్ధమైన నిర్ణయం తప్ప, అనివార్య పరిస్థితి కాదని కోర్టులు తేల్చిచెప్పాయి. దానివల్ల కలిగే నష్టభారాన్ని మొత్తం ఉద్యోగులపైనే వేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశాయి.

## హాంగ్‌జౌ, బీజింగ్ తీర్పుల సారాంశం

హాంగ్‌జౌ.. టెక్నాలజీ మెరుగుపడిందనే నెపంతో హ్యూమన్-ఏఐ ఇంటర్ఫేస్‌పై పనిచేసే ఒక ఉద్యోగికి 40% వేతన కోతతో తక్కువ హోదా కలిగిన పదవిని ఆఫర్ చేశారు. అతను నిరాకరించడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. దీన్ని సవాలు చేసిన సదరు ఉద్యోగికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. పాక్షికంగా ఆటోమేషన్ జరిగినంత మాత్రాన ఒక ఉద్యోగి పాత్ర పూర్తిగా అప్రస్తుతం కాదని కోర్టు స్పష్టం చేసింది. బీజింగ్ 'లియు' కేసు: మ్యాప్ డేటా సేకరణలో ఆటోమేషన్ రావడంతో లేఆఫ్‌కు గురైన వ్యక్తికి కోర్టు ఉపశమనం కల్పించింది. కార్మిక రక్షణ చట్టాలను దాటవేసేందుకు ఆటోమేషన్‌ను ఆయుధంగా వాడుకోవద్దని కంపెనీలను హెచ్చరించింది. ఈ తీర్పుల ప్రకారం, ఒక ఉద్యోగిని బాధ్యతల నుంచి తొలగించాలంటే ఆ పాత్ర పూర్తిగా అసాధ్యమని కంపెనీలు నిరూపించాలి. కేవలం 'పని మరింత సమర్థవంతంగా జరుగుతుంది' అనే కారణంతో ఉద్యోగులను తొలగించడం ఇక చెల్లదు. కంపెనీలు తప్పనిసరిగా ఉద్యోగులకు రీస్కిల్లింగ్ ఇవ్వడం, ఉద్యోగితో చర్చలు జరపడం వంటి బాధ్యతలను నెరవేర్చాలి.

## మన చట్టాలు ఏమి చెబుతున్నాయి?

ప్రస్తుతం భారతదేశంలో ఏఐపై నిర్దిష్ట కార్మిక చట్టాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు పంపాయి. 2026లో మద్రాస్ హైకోర్టు ఏఐ ఆధారిత తొలగింపును పక్కన పెట్టింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టు కూడా ఆటోమేటెడ్ సిస్టమ్స్‌పై అతిగా ఆధారపడవద్దని సంస్థలను హెచ్చరించింది. పారిశ్రామిక వివాదాల చట్టం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్) ప్రకారం ఆటోమేషన్ వల్ల జరిగే ఉద్యోగ నష్టాన్ని తొలగింపుగా పరిగణిస్తారు. దీనికి నోటీసులు, పరిహారం తప్పనిసరి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్, 2023 ఉద్యోగుల డేటా వినియోగంపై ఆంక్షలు విధించింది. అలాగే, చర్చల దశలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎథిక్స్ అండ్ అకౌంటబిలిటీ) బిల్లు, 2025 మానవ పర్యవేక్షణ, అప్‌స్కిల్లింగ్‌ను తప్పనిసరి చేయనుంది. సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ న్యాయస్థానాలు న్యాయం, మానవీయ విలువలు, యజమాని బాధ్యతలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఏఐ ఆఫీస్ వర్క్‌ను పునర్నిర్మించవచ్చు. కానీ ఆ మార్పులో ఉద్యోగుల హక్కులను కాలరాసే హక్కు కంపెనీలకు లేదు. చైనా తీర్పులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయవ్యవస్థలకు ఒక దిక్సూచిలా పనిచేస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# రాత్రి పూట కాఫీ తాగితే నిద్రకే కాదు.. ఈ విషయాల్లోనూ సమస్యలే వస్తాయి..



చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా కాఫీని తాగుతూ ఉంటారు. ఇలా రాత్రి సమయంలో కాఫీ తాగడం వల్ల నిద్ర భంగం అవుతుందన్న సంగతి అందరికీ చాలాకాలంగా తెలిసిందే. అయితే తాజా పరిశోధన ప్రకారం, ఇది కేవలం నిద్రపై ప్రభావం చూపడమే కాకుండా ప్రవర్తనపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడైంది. ముఖ్యంగా మహిళల్లో ఆత్రుత (అఎజూబశ్రీంఱజూఎ), ప్రమాదకర నిర్ణయాల వైపు మొగ్గు చూపే అవకాశముందని అధ్యయనం చెబుతోంది. కాఫీలో ఉండే కెఫీన్ శక్తివంతమైన ఉద్దీపక పదార్థం. ఇది మెదడులో నిద్రను ప్రోత్సహించే అడెనోసిన్ అనే రసాయనాన్ని నిరోధించి మేల్కొలుపును పెంచుతుంది. అందుకే రాత్రివేళ కాఫీ తాగితే నిద్రపోవడం కష్టమవుతుంది.

## ఆలోచించకుండా స్పందించే అవకాశం..

కానీ తాజా పరిశోధనలు ఈ ప్రభావం నిద్రకే పరిమితం కాదని సూచిస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రి సమయంలో కెఫీన్ తీసుకున్నప్పుడు ప్రవర్తన నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుందని తేలింది. పరిశోధకులు ఫ్రూట్ ఫ్లైస్‌పై చేసిన పరీక్షల్లో, రాత్రివేళ కెఫీన్ తీసుకున్న వాటిలో ఆలోచించకుండా స్పందించే స్వభావం ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. అవి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ చర్యలను నియంత్రించలేకపోయినట్లు గమనించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇదే ప్రభావం పగటిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు కనిపించలేదు. అంటే కాఫీ తాగే సమయం చాలా కీలకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మహిళల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందని పరిశోధన సూచిస్తోంది.

## మహిళల్లో వేరుగా..

హార్మోన్లు, మెటబాలిజం, మెదడు రసాయనాల వ్యత్యాసాల కారణంగా కెఫీన్ ప్రభావం మహిళల్లో వేరుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే కారణంగా మహిళల్లో ఆత్రుత, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. కెఫీన్ మెదడులో డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్తేజితం చేస్తుంది. ఇది దృష్టి కేంద్రీకరణకు సహాయపడినా, అధిక స్థాయిలో ఉంటే మెదడును అతిగా ఉత్తేజితం చేస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతికి సిద్ధమవుతున్నప్పుడు ఇది సహజ రిథమ్‌ను దెబ్బతీస్తుంది. నిద్రలేమి వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ నియంత్రణ తగ్గిపోతాయి. ఈ పరిస్థితిలో కెఫీన్ కూడా తోడైతే, ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆర్థిక నిర్ణయాలు, డ్రైవింగ్, ఇతర ప్రవర్తనలపై కూడా ప్రభావం చూపిస్తుంది.

## దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం..

అయితే ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో, రాత్రివేళ పని చేయడానికి చాలా మంది కాఫీపై ఆధారపడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నైట్ షిఫ్ట్ వర్కర్లు ఎక్కువగా కెఫీన్ తీసుకుంటున్నారు. ఇది తాత్కాలికంగా మెళకువను ఇచ్చినా, దీర్ఘకాలంలో నిద్ర, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాఫీ తాగడంలో పరిమితి మాత్రమే కాకుండా సమయం కూడా ముఖ్యమని ఈ అధ్యయనం చెబుతోంది. రాత్రివేళ కాఫీ తాగడం తగ్గించి, పగటిపూట మాత్రమే తీసుకోవడం ద్వారా నిద్ర నాణ్యతతోపాటు మెదడు పనితీరు, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు



# డిగ్రీ ఉంటే సరిపోదు.. స్కిల్ ఉంటేనే జాబ్



ముంబై: నేటి తరం విద్యార్థుల వేతన అంచనాలకు, మార్కెట్లోని వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం నెలకొంది. పట్టభద్రులవుతున్న విద్యార్థుల్లో దాదాపు 73 శాతం మంది రూ.5 లక్షలకు మించి వార్షిక వేతనాన్ని (ఎల్‌పీఏ) ఆశిస్తుండగా.. కేవలం 40 శాతం మంది మాత్రమే ఆ లక్ష్యాన్ని సాధిస్తున్నారని 'అన్‌స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' వెల్లడించింది. దేశవ్యాప్తంగా 37 వేలకు పైగా విద్యార్థులు, 500 మందికి పైగా హెచ్‌ఆర్ ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. డిగ్రీ 'ప్రీమియం' కనుమరుగు: ఒకప్పుడు పెద్ద కోర్సులు చదివిన వారికి మాత్రమే దక్కే 'అదనపు వేతన ప్రాధాన్యం' క్రమంగా తగ్గుతోంది. ఎంబీఏ పూర్తి చేసిన వారిలో 30 శాతం మంది రూ. 10 లక్షల కంటే తక్కువ వార్షిక వేతనం పొందుతుండగా, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 39 శాతం మంది రూ. 7 లక్షల లోపు వేతనాలకే పరిమితమవుతున్నారు. దీనిని బట్టి వివిధ కోర్సుల మధ్య ఉన్న 'వేతన అంతరం' తగ్గుముఖం పడుతోందని స్పష్టమవుతోంది.

విద్యార్థుల ఆలోచనా ధోరణిలో మార్పు: పెరుగుతున్న పోటీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు సైతం వాస్తవిక దృక్పథంతో ఆలోచిస్తున్నారు. మెరుగైన అభ్యాస అవకాశాలు, కెరీర్ వృద్ధి ఉంటే 90 శాతం మందికి పైగా విద్యార్థులు తక్కువ జీతానికైనా పనిచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అలాగే 82 శాతం మంది విద్యార్థులు తక్షణ ఆర్థిక స్థిరత్వం కోసం అదనపు ప్రయోజనాల (పెర్క్స్) కంటే చేతికి వచ్చే జీతానికే (ఇన్--హ్యాండ్ శాలరీ) ప్రాధాన్యత ఇస్తున్నారు.

నైపుణ్యమే అసలైన 'గేట్‌కీపర్': ప్రస్తుత పోటీ ప్రపంచంలో నియామక ప్రమాణాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు కేవలం డిగ్రీ సర్టిఫికేట్లు చూసి ఉద్యోగాలిచ్చిన కంపెనీలు, ఇప్పుడు అభ్యర్థుల్లోని నైపుణ్యాలు (స్కిల్స్), కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాన్నే ప్రాతిపదికగా తీసుకుంటున్నాయి. సుమారు 64 శాతం మంది హెచ్‌ఆర్ ప్రతినిధులు ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలపై పట్టున్న వారినే 'ప్రీమియం టాలెంట్'గా గుర్తిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాబ్లమ్ సాల్వింగ్ (49%), ఏఐ పరిజ్ఞానం (39%), ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (30%) వంటి సామర్థ్యాలు ఉన్నవారికే అత్యధిక డిమాండ్ ఉంటుందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

ఎంపిక ప్రమాణాలు మారాయి: భారత ఉద్యోగ విపణిలో అవకాశాలు తగ్గలేదు, కానీ ఒక నిర్మాణాత్మక మార్పు జరుగుతోంది. నైపుణ్యం, ఏఐ పరిజ్ఞానం ఉన్నవారికి మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయి. బలమైన పునాదులతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు, ఏఐ ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులే ఈ పోటీలో నిలబడతారు" అని అన్‌స్టాప్ వ్యవస్థాపకుడు, సీఈఓ అంకిత్ అగర్వాల్ విశ్లేషించారు.

# మరికొద్ది గంటల్లో ఫోన్లకు అలర్ట్!




ఈరోజు కొన్ని ప్రాంతాల్లో మీ మొబైల్ ఫోన్ ఒక్కసారిగా రింగ్ అయి, స్క్రీన్‌పై వింతైన మెసేజ్ కనిపించే అవకాశం ఉంది. భయాందోళన చెందకండి. ఇది ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు మనల్ని అప్రమత్తం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన అత్యాధునిక 'సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్' అయి ఉండవచ్చు. అది ఈ వ్యవస్థలో భాగంగా వస్తున్న టెస్టింగ్ సందేశం మాత్రమే.

అసలేం ఏం జరుగుతోంది?

నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) సహకారంతో దేశవ్యాప్తంగా విపత్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీన్ని 'సాచెట్' (ూూజఅజు) అని పిలుస్తారు. ఈ వ్యవస్థ పనితీరును, మొబైల్ నెట్‌వర్క్‌ల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ప్రభుత్వం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పరీక్షలను నిర్వహిస్తోంది. అందుకే, మీరు అందుకున్న ఆ ఫ్లాష్ ఎస్ఎంఎస్ ఒక డ్రిల్ మాత్రమే.

సందేశం వస్తే ఏం చేయాలి?

మీరు ఆ సందేశాన్ని చూసినప్పుడు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి మీరు బదులివ్వాల్సిన లేదా ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన పని లేదు. ఇవి కేవలం టెస్టింగ్ మేసేజ్‌లు మాత్రమే. ఒకవేళ మీరు ఈ అలర్ట్‌లను నియంత్రించాలనుకుంటే మీ ఫోన్ సెట్టింగ్స్‌లోని 'ఘుటవ్‌ఎ ఢ జుఎవతీస్త్రవఅఓఎ' లేదా 'ఔఱతీవశ్రీవం జుఎవతీస్త్రవఅఓఎ చాశ్రీవతీం' విభాగంలోకి వెళ్లి మార్చుకునే అవకాశం ఉంటుంది.

ఈ వ్యవస్థ ప్రత్యేకతలేంటి?

సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ వ్యవస్థ అనేది సీడాట్ అభివృద్ధి చేసిన స్వదేశీ సాంకేతికత. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సిఫార్సు చేసిన కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ (సీఏపీ) ఆధారంగా ఇది పనిచేస్తుంది. భూకంపాలు, సునామీలు, వరదలు, మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాలే కాకుండా గ్యాస్ లీకేజీలు లేదా రసాయన ప్రమాదాల వంటి మానవ నిర్మిత అత్యవసర పరిస్థితుల్లోనూ ఇది పనిచేస్తుంది. విపత్తు సంభవించే అవకాశం ఉన్న నిర్దిష్ట ప్రాంతంలోని వినియోగదారులకు మాత్రమే ఈ సందేశాలు పంపిస్తారు. తద్వారా అనవసర గందరగోళం తగ్గుతుంది.

భవిష్యత్తు ప్రణాళిక

ప్రస్తుతం జరుగుతున్నవి ప్రాథమిక పరీక్షలు మాత్రమే. ఈ పరీక్షల తర్వాత భవిష్యత్తులో ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. అప్పుడు ఇది టెస్ట్ ఛానెల్ సెట్టింగులతో సంబంధం లేకుండా అన్ని రకాల మొబైల్ ఫోన్లలోనూ, అన్ని భారతీయ భాషల్లోనూ హెచ్చరికలను పంపగలదు. అంటే, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడికి ముందస్తు సమాచారం చేరవేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. కాబట్టి, తదుపరిసారి మీ ఫోన్ సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్‌తో మోగితే అది మీ భద్రత కోసం ప్రభుత్వం చేస్తున్న ఏర్పాటు అని గుర్తుంచుకోండి. అప్రమత్తంగా ఉండండి.

# సరైన ప్రశ్నలు అడగండి.. రాత్రికి రాత్రే యాప్ రెడీ



సాఫ్ట్‌వేర్ అభివృద్ధి అంటేనే ఒకప్పుడు కంప్యూటర్ సైన్స్ ఇంజినీర్లు, వేల గంటల శ్రమ, సంక్లిష్టమైన కోడింగ్‌తో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. సరైన ప్రశ్న అడగడం తెలిస్తే చాలు సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా అద్భుతాలు సృష్టించవచ్చని తాజాగా జరిగిన ఒక ఉదంతం నిరూపించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ తయారీ రంగాన్ని ఎలా మారుస్తుందో చెప్పే ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

## రాత్రికి రాత్రే ఫంక్షనల్ యాప్

ప్రముఖ వ్యవస్థాపకుడు సందీప్ మాల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా పంచుకున్న ఒక పోస్ట్ టెక్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అందులోని వివరాల ప్రకారం.. తన కుమారుడు అసలు ప్రోగ్రామింగ్ నేపథ్యమే లేని మార్కెటింగ్ గ్రాడ్యుయేట్ 'క్లాడ్' అనే ఏఐ సాధనాన్ని ఉపయోగించి కేవలం ఒక్క రాత్రిలో పూర్తి స్థాయి వెండర్ మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించాడని ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లో కెపాసిటీ ట్రాకింగ్, క్వాలిటీ మానిటరింగ్, వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ వంటి కీలక ఫీచర్లు ఉన్నాయని, ఒక ప్రొఫెషనల్ యాప్‌కు ఉండాల్సిన అన్ని అర్హతలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. సాంప్రదాయకంగా సాఫ్ట్‌వేర్ తయారీలో ప్రోగ్రామింగ్ భాషల వాక్యనిర్మాణం (సింట్యాక్స్) తెలుసుకోవడం అత్యంత కీలకం. అయితే, ఈ ఘటన తర్వాత జరుగుతున్న చర్చలో నెటిజన్లు ఆసక్తికరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఏఐ యుగంలో కోడింగ్ నేర్చుకోవడం కంటే, సమస్యను ఎలా ఫ్రేమ్ చేయాలి? ఏ ప్రశ్న అడిగితే సరైన పరిష్కారం వస్తుంది? అనే జడ్జిమెంట్ (నిర్ణయాత్మక సామర్థ్యం)కు ప్రాధాన్యత పెరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మొదలుపెట్టాలంటే టీమ్, భారీ పెట్టుబడి అవసరమయ్యేవి. ఇప్పుడు ఆ ప్రవేశ అడ్డంకులు కనుమరుగవుతున్నాయి.

## సవాళ్లు లేకపోలేదు

ఈ పరిణామాన్ని అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ వాస్తవిక దృక్పథాన్ని కోల్పోవద్దని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రోటోటైప్‌ను తయారు చేయడం వేరు. దాన్ని యాప్ స్టోర్‌లోకి తీసుకురావడం, భద్రతా ప్రమాణాలను పాటించడం, దీర్ఘకాలంలో నిర్వహించడం వంటివి చాలా క్లిష్టమని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, ఏఐ సృష్టించిన కోడ్‌లో వచ్చే బగ్‌లను గుర్తించి డీబగ్ చేయడం ఇప్పటికీ ఒక సవాలుతో కూడిన నైపుణ్యమేనని అభిప్రాయపడుతున్నారు.

## భవిష్యత్తు దిశగా..

సాంకేతిక నైపుణ్యం కంటే ఆలోచన, దాన్ని అమలు చేసే స్పష్టతకు విలువ పెరుగుతోంది. సాఫ్ట్‌వేర్ తయారీ అనేది ఇప్పుడు కేవలం ఇంజినీర్లకే పరిమితం కాదు, సృజనాత్మకత ఉన్న ఎవరైనా సరే ఏఐతో తమ సొంత పరిష్కారాలను నిర్మించుకునే యుగం మొదలైంది.

# రూ.10 వేల లోపు ఫోన్లలో నెం.1గా ఊహించని బ్రాండ్



బడ్జెట్ ధరలో స్మార్ట్‌ఫోన్లు, గాడ్జెట్లను అందిస్తున్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'ఐటెల్' భారత స్మార్ట్ ఫోన్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయతలో అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) తాజాగా విడుదల చేసిన 'భారతదేశ డివైజ్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయత, అందుబాటు ధరల ప్రాధాన్యత' అనే నివేదికలో ఐటెల్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. దేశవ్యాప్తంగా 13 నగరాల్లో 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల 2,086 మంది వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

## డ్యూరబులిటీ ఇండెక్సులో అగ్రస్థానం

రూ.10,000 లోపు ధర కలిగిన మొబైల్ విభాగంలో 0.86 మన్నిక(డ్యూరబులిటీ) సూచికతో ఐటెల్ మొదటి స్థానంలో నిలిచింది. దీని తర్వాత శాంసంగ్ (0.79), వివో (0.72) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ముఖ్యంగా ఫీచర్ ఫోన్ విభాగంలో 91% మంది వినియోగదారులు ఐటెల్ మన్నికైన బ్రాండ్ అని వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్ విభాగంలోనూ 85% స్కోరుతో ఐటెల్ రెండో స్థానంలో నిలిచింది.

## నివేదికలో మరిన్ని అంశాలు

దాదాపు 81% మంది వినియోగదారులు ఐటెల్‌ను బలమైన, మన్నికకు మారుపేరుగా భావిస్తున్నారు. 79% మంది దీని డిజైన్ సౌకర్యవంతంగా ఉందని ప్రశంసించారు. 74% మంది ఈ బ్రాండ్‌ను అత్యంత నమ్మదగినదిగా గుర్తించారు. 85% మంది తాము చెల్లించే ధరకు తగిన గొప్ప విలువ (వాల్యూ ఆఫ్ మనీ) లభిస్తుందని నమ్ముతున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 51% మంది భవిష్యత్తులో ఐటెల్ ఫీచర్ ఫోన్‌ను, 30% మంది ఐటెల్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.

# ఏఐ మార్ఫింగ్ కి చెక్?.. స్పెషల్ ప్లాన్ తో స్టార్ హీరోయిన్స్!

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను పర్మిషన్ లేకుండా సోషల్ మీడియాలో ఎక్కువగా యూజ్ చేస్తున్న వేళ.. పలువురు యాక్ట్రెస్ట్ లు కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఎక్స్ సహా పలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ సహాయంతో పిక్స్ ను మార్ఫ్ చేసి వైరల్ చేయడం వారిలో ఆందోళన కలిగిస్తోంది. రీసెంట్ గా కొందరు స్టార్ హీరోయిన్ల ఫోటోలు ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి ట్రెండ్ చేయడం చర్చనీయాంశమైంది. యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ కు సంబంధించిన బికినీ పిక్స్ తోపాటు రష్మిక మందన్న పుష్ప 2 సినిమాలోని సాంగ్స్ స్టిల్స్ ను ఏఐ ద్వారా మార్ఫ్ చేసి కొందరు నెటిజన్లు పోస్ట్ చేశారు. ఫేస్ మాత్రం అదే ఉంచి.. మిగతా పార్ట్స్ కు సంబంధించి మార్పులు చేసి ఫేక్ ఫోటోస్ ను వైరల్ చేయడం.. హీరోయిన్లకు అసౌకర్యానికి గురి చేస్తోంది. దీంతో ఇలాంటి ఘటనలపై పలువురు హీరోయిన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పర్సనల్ రెస్పెక్ట్, ప్రైవసీకి భంగం కలిగేలా మార్ఫింగ్ లు జరుగుతుండటంతో.. అంతా కలిసి రెస్పాండ్ అవ్వాలని భావిస్తున్నారట. అందుకే త్వరలో కొందరు స్టార్ హీరోయిన్స్ అంతా కలిసి ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కేవలం పర్సనల్ గా రెస్పాండ్ అవ్వడం కన్నా.. ఒక టీమ్ గా ఏర్పడి అఫీషియల్ గా ప్రభుత్వాన్ని ఆశ్రయించాలని ప్లాన్ చేస్తున్నారట. ఏఐ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టపరమైన రక్షణ కల్పించాలని.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లకు నిబంధనలు పెంచాలని కోరనున్నట్లు సమాచారం. ఇప్పటికే దేశంలో సైబర్ రూల్స్ ఉన్నప్పటికీ.. అవి మార్ఫింగ్ పిక్స్ ను అడ్డుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే సెలబ్రిటీలే కాకుండా సాధారణ మహిళలు కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. ఆ అంశంపై పెద్ద ఎత్తున చర్యలు అవసరమని సినీ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. స్టార్ హీరోయిన్లు ముందుకు వచ్చి పోరాటం చేస్తే... ఇతరులకు కూడా రక్షణ కలిగే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారట. ఏదేమైనా ఇప్పుడు ఆ విషయంపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం అన్ని రంగాలను ఏలుతున్న ఏఐ టెక్నాలజీ అభివృద్ధి ఎంత ఉపయోగకరమో.. దాని దుర్వినియోగం అంత డేంజర్ అని ఇప్పటికే పలు ఘటనలు ప్రూవ్ చేశాయి. ఇప్పుడు పర్సనల్ రెస్పెక్ట్ ను కాపాడుకునేందుకు పలువురు హీరోయిన్లు తీసుకునే చర్యలపై సినీ వర్గాలతో పాటు అభిమానుల్లో కూడా ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఆ విషయంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.



# మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్న కల్యాణ్‌రామ్!

కెరీర్ ప్రారంభం నుంచి న్యూ టాలెంట్‌ని ఎంకరేజ్ చేస్తూ వస్తున్నారు హీరో నందమూరి కల్యాణ్ రామ్. ఈ ప్రయాణంలో బ్లాక్ బస్టర్ హిట్‌లతో పాటు భారీ డిజాస్టర్లని కూడా చవి చూశారు. అయినా సరే కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడం మాత్రం ఆపలేదు. అతనొక్కడే, హరే రామ్, పటాస్ వంటి సినిమాలతో టాలెంటెడ్ డైరెక్టర్స్‌ని ఇండస్ట్రీకి అందించారు. కల్యాణ్ రామ్ పరిచయం చేసిన అనిల్ రావిపూడి ఇప్పుడు వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటూ హిట్ మెషీన్ అనిపించుకుంటున్నారు. చూశ్రీంశీ =ఘుం - ఫ్లాపుల్లో ఉన్న స్టార్ హీరోని బయటపడేసే రియల్ హీరో ఇతడేనా? ఇదే తరహాలో మరి కొంత మంది డైరెక్టర్లని పరిచయం చేశారు కానీ పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో ఫ్లాపులు ఎదుర్కోవాల్సి వచ్చింది. -బింబిసార-తో వశిష్టని దర్శకుడిగా పరిచయం చేసి సూపర్ హిట్ అందుకున్నారు. మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఆ తరువాత కూడా ముగ్గురు కొత్త డైరెక్టర్లని పరిచయం చేస్తూ కల్యాణ్ రామ్ చేసిన ప్రయోగాలు -అమిగోస్-, ది డెవిల్, అర్జున్ సన్నాఫ్ వైజయంతీ తీవ్ర నిరాశకు గురి చేశాయి. సక్సెస్ అవుతాయని కల్యాణ్ రామ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేకపోయాయి. చూశ్రీంశీ =ఘుం - రణ్ వీర్ (శ) హృతిక్ రోషన్.. ఎవరు బెస్ట్ డాన్? దీంతో దాదాపు ఏడాది బ్రేక్ ఇచ్చిన కల్యాణ్ రామ్ మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్నాడు. ఈ సారి కూడా మరో కొత్త దర్శకుడికి అవకాశం ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. కల్యాణ్ రామ్ దర్శకుడిగా పరిచయం చేయబోతున్నది మరెవరినో కాదు పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన -పుష్ప-, -పుష్ప 2- చిత్రాలకు డైలాగ్స్ అందించిన రైటర్ శ్రీకాంత్ విస్సా ని దర్శకుడిగా పరిచయం చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఆల్ రెడీ స్టార్ట్ అయింది. చూశ్రీంశీ =ఘుం - సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని -అర్జున్ సన్నాఫ్ వైజయంతీ- ముప్పా అశోక్ వర్ధన్ నిర్మించబోతున్నాడని తెలిసింది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ -పుష్ప-తో పాటు పలు హిట్ సినిమాలకు డైలాగ్స్ అందించిన శ్రీకాంత్ విస్సా చెప్పిన కథ నందమూరి కల్యాణ్‌రామ్‌కు ఎంతగానో నచ్చిందట. గత ఏడాది ఎండింగ్‌లోనే ఈ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినా షూటింగ్‌ని మాత్రం 2026లోనే మొదలు పెట్టాలని ఇన్ని రోజులు ఆగారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక అప్ డేట్‌ని రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. హిట్ సినిమాల రైటర్గా పేరు తెచ్చుకున్న శ్రీకాంత్ విస్సా ఈ సినిమాతో నందమూరి కల్యాణ్ రామ్‌ని మళ్లీ రేస్‌లోకి తీసుకొస్తాడా అన్నది వేచి చూడాల్సిందే.





# మిల్క్ బ్యూటీ వివాదం ముగిసిపోయిందా?



సినీ స్టార్లు, సెలబ్రిటీలు సినిమాల్లో నటిస్తూనే సైడ్ బిజినెస్ కూడా చేస్తుండటం తెలిసిందే. మూవీస్ పరంగా కోట్లల్లో పారితోషికాలు తీసుకుంటున్న స్టార్స్ దానికి మించి కమర్షియల్ యాడ్‌లకు దక్కించుకుంటున్నారు. ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ తద్వారా ఆయా కంపనీల సేల్స్ తమ క్రేజ్‌తో పెంచేస్తున్నారు. టాలీవుడ్ టు బాలీవుడ్ వరకు స్టార్ హీరోలు, హీరోయిన్‌లు, ప్రకాష్ రాజ్, సోనూసూద్ లాంటి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌లు కూడా బ్రాండ్‌లలో దూసుకుపోతున్నారు. క్రేజీ బ్రాండ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా పని చేస్తున్నారు. తెలుగులో రామ్‌చరణ్ నుంచి నాని వరకు పూజా హెగ్డే నుంచి అనుపమ పరమేశ్వరన్ వరకు ఇప్పటికే వివిధ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో కొంత మంది వివాదాలని ఎదుర్కొంటుంటే మరి కొంత మంది మాత్రం వివాదాలకు దూరంగా ఉంటూ తమ పని తాము చేసుకుపోతున్నారు. ఇదిలా ఉంటే మిల్క్ బ్యూటీ తమన్నా కూడా ఈ జాబితాలో చేరింది. జపనీస్ కాస్మెటిక్స్ నుంచి ఫాంటా వరకు పదికి పైనే ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తగా వ్యవహరిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఖాతాలోకి మరో ప్రతిష్టాత్మకమైన బ్రాండ్ వచ్చి చేరింది. అదే -మైసూర్ సాండల్ సోప్-. గత కొన్ని దశాబ్దాలుగా ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటిగా పాపులారిటీని, ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకుని ఇప్పటికీ అదే క్రేజ్‌ని సొంతం చేసుకుని రికార్డు స్థాయిలో సేల్స్ జరుగుతున్న -మైసూర్ సాండల్ సోప్-కు మిల్క్ బ్యూటీ తమన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా ఖరారైంది. కర్ణాటక ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే -మైసూర్ సాండల్ సోప్- ఉత్పత్తిని ప్రభుత్వమే కొన్ని దశాబ్దాలుగా చూసుకుం టోంది. అలాంటి ఈ ప్రోడక్ట్‌కు తమన్నా అయితే బాగుం టుందని కర్ణాటక ప్రభుత్వం తనని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. దీనిపై గత కొంత కాలంగా కర్ణాటకలో నిరసనలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమ ప్రాంతానికి చెందని వ్యక్తిని ఎలా బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తారని, ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పలువురు ప్రభుత్వానికి సూచించారు. అయినా సరే ప్రభుత్వం ఎనక్కి తగ్గలేదు. తమన్నానే బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ తాజాగా ఆమెతో కాంట్రాక్ట్‌ని కుదుర్చుకోవడం విశేషం. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ బిజీగా ఉంది. షాహీద్ కాపూర్ -ఓ రోమియో-తో పాటు మరియా ఐపీఎస్, వి శాంతారామ్ బయోపిక్, సిద్దార్థ్ మల్హోత్రా -వీవాన్-, రేంజర్ సినిమాల్లో నటిస్తోంది. ఇందులో షాహీద్ కపూర్ హీరోగా విశాల్ భరద్వాజ్ రూపొందిస్తున్న రొమాంటిక్ యాక్షన్ డ్రామా -ఓ రోమియో-లో ఎలాంటి పారితోషికం తీసుకోకుండా తమన్నా నటించిన విషయం తెలిసిందే.

# శక్తిమంతమైన కథలో?



'టాక్సిక్' చిత్రంలో నదియాగా ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది అందాల తార కియారా అద్వాణీ. ప్రస్తుతం మాతృత్వపు దశను ఆస్వాదిస్తున్న ఈమె.. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. "బరేలీ కీ బర్ఫీ', 'పంగా' లాంటి హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకురాలు అశ్వినీ అయ్యర్ తివారీతో ఓ ప్రాజెక్టు కోసం చేతులు కలిపిందట కియారా. "ఇప్పుడు రాబోయే ప్రాజెక్టు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే దీని గురించి కియారా, దర్శకురాలి మధ్య చర్చలు పూర్తయ్యాయి. ఈ చిత్రాన్ని శక్తిమంతమైన మహిళా ప్రాధాన్య కథగా తీర్చిదిద్దనున్నారు. కియారా 'టాక్సిక్' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ"ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్





ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన సమంత రుత్ ప్రభు కెరీర్ ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగే దశలో ఉంది. వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాలు, మొదటి వివాహం, అనంతర విడాకులు, ఆరోగ్య సమస్యలు, ఆమె సినీ కెరీర్ ను కాస్త నెమ్మదించేలా చేశాయి. అయితే ఇప్పుడు మళ్లీ వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సమంత, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. కానీ ఈసారి ఆమె తీసుకుంటున్న నిర్ణయాలు గతానికి భిన్నంగా ఉన్నాయి.

మా ఇంటి బంగారంకు రాజ్ క్రియేటివ్ ఇన్‌పుట్స్

సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఆమె భర్త రాజ్ నిడిమోరు ప్రెజెంటర్‌గా ఉండటమే కాకుండా క్రియేటివ్ ఇన్‌పుట్స్ కూడా ఇస్తున్నట్టు సమాచారం. రాజ్-డీకే జంట ఇప్పటికే అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ప్రముఖ ఓటీటీ వేదికలపై సక్సెస్‌ఫుల్ వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంతో సమంత కూడా తన కెరీర్ దిశను ఓటీటీ వైపు మళ్లిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది.

వెబ్‌సిరీస్ కథలపై సమంత ఆసక్తి

ఇటీవల ఆమెను సంప్రదిస్తున్న దర్శకులకు కేవలం సినిమాల కథలు కాకుండా వెబ్ సిరీస్ కాన్సెప్ట్‌లను కూడా తీసుకురావాలని సమంత సూచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇది కేవలం ట్రెండ్‌ను అనుసరించడం మాత్రమే కాకుండా వ్యూహాత్మక నిర్ణయంగా కూడా భావించవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో సిల్వర్ స్క్రీన్ హీరోయిన్లకు తీవ్ర పోటీ ఉంది. పైగా సమంత గతంలో చేసిన గ్లామర్, కమర్షియల్ పాత్రల తరహా పాత్రలను ఇప్పుడు తిరిగి చేయాలనే ఉద్దేశం ఆమెకు లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఓటీటీ వేదికలు మాత్రం కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే స్థలంగా మారాయి. వయస్సు, ఇమేజ్ పరిమితులు లేకుండా విభిన్న పాత్రలను పోషించే అవకాశాలు అక్కడ ఎక్కువగా ఉన్నాయి. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ద్వారా ఇప్పటికే పాన్-ఇండియా స్థాయిలో తన ప్రతిభను చాటుకున్న సమంతకు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు మరింత విస్తృతమైన అవకాశాలను అందించగలవు. అంతేకాదు, థియేటర్లలో ఇటీవల స్టార్ హీరోయిన్ల సినిమాలకు కలెక్షన్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం కూడా ఒక వాస్తవం. ఈ నేపథ్యంలో సమంత తీసుకుంటున్న ఈ కొత్త దారి ఆమె కెరీర్‌కు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించవచ్చు. స్టార్ ఇమేజ్ కంటే కంటెంట్ ఆధారిత పాత్రలను ఎంచుకుంటూ, ఓటీటీ-థియేటర్ మధ్య సమతుల్యత సాధించే ప్రయత్నంలో సమంత ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తానికి, సమంత రెండో ఇన్నింగ్స్‌ను మరింత ప్లాన్డ్‌గా, వ్యూహాత్మకంగా ఆడేందుకు సిద్ధమవుతోంది.

వంతులు పో యో



# ఫ్లాపుల్లో ఉన్న స్టార్ హీరోని బయటపడేసే రియల్ హీరో ఇతడేనా?

ట్రీటిస్తున్నాడు. ఇంతకీ ఈ లేటు వయసు ఘాటు హీరో ఎవరో పరిచయం చేయాలా? బాలీవుడ్ వెటరన్.. ది గ్రేట్ సన్నీడియోల్ గురించే ఇదంతా. వరుస సీక్వెల్స్‌తో దుమ్ము లేపుతున్న సీనియర్ హీరో సన్నీడియోల్ ఇటీవలే -బార్డర్ 2-తోను బంపర్ హిట్టు కొట్టాడు. ఇంతకుముందు గద్దర్ 2 అతడి కెరీర్ కంబ్యాక్ అవ్వడానికి బిగ్ బూస్ట్ ఇచ్చింది. పూర్తిగా డియోల్ శకం ముగిసింది! అనుకుంటున్న తరుణంలో కొన్నేళ్ల పాటు బయటి ప్రపంచానికి కనిపించని సన్నీడియోల్.. ఉన్నట్టుండి గద్దర్ 2 తో సక్సెస్ ట్రీక్ లోకి దూసుకొచ్చాడు. గద్దర్ 2 చిత్రం 500కోట్ల క్లబ్ లో చేరింది. ఇప్పుడు మరో సీక్వెల్ చిత్రం బోర్డర్ 2 కూడా ఏకంగా 400కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. ఇలాంటి తరుణంలో ఇప్పుడు అతడు నటించిన లాహోర్ సీక్వెల్ -లాహోర్ 1947- విడుదలకు సిద్ధమవుతోంది. లేటు వయసులో దుమ్ము లేపుతున్న స్టార్ హీరో ఈసారి తన స్నేహితుడు అమీర్ ఖాన్ తో కలిసి పని చేస్తుండడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టి -లాహోర్ 1947-పైనే ఉంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. అతడిని మళ్ళీ ఫామ్‌లోకి వచ్చిన మాస్ హీరో సన్నీ డియోల్ గట్టెక్కిస్తాడా? అనేది ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. చూశ్రీంశీ =ఘుం - సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమీర్ ఖాన్‌కు ఇది చాలా కీలకమైన సినిమా. -లాల్ సింగ్ చడ్డా- ఫ్లాప్ తర్వాత అమీర్ నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. లాహోర్ సీక్వెల్ కి రాజ్ కుమార్ సంతోషి దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఇక సన్నీ డియోల్ - రాజ్‌కుమార్ సంతోషి కాంబినేషన్ (ఘాయల్, ఘాతక్, దామిని) అంటేనే బాక్సాఫీస్ వద్ద ఒక సెన్సేషన్. దానికి అమీర్ ఖాన్ నిర్మాణ విలువలు తోడవ్వడం సినిమాపై భారీ అంచనాలను పెంచింది. గద్దర్ 2తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సన్నీ డియోల్ -బోర్డర్ 2-తోను మరో బ్లాక్ బస్టర్ కొట్టారు. ఇప్పుడు -లాహోర్ 1947- కూడా హిట్ అయితే పీరియడ్ డ్రామాతో అతడు హ్యాట్రిక్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 13న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల కానుంది. దేశభక్తి నేపథ్యంలో సాగే సినిమాలకు ఆగస్ట్ 15 మంచి సీజన్. -గద్దర్ 2- కూడా ఇదే సమయంలో వచ్చి రికార్డులు సృష్టించింది. అందువల్ల ఇప్పుడు లాహోర్ సీక్వెల్ కూడా ఘనవిజయం సాధిస్తుందని భావిస్తున్నారు. ఈ చిత్రంతో చాలా కాలం తర్వాత ప్రీతి జింటా రీఎంట్రీ ఇస్తుండటం ప్రేక్షకుల్లో మరో ఆకర్షణగా మారింది. విభజన కాలం నాటి ఎమోషనల్ పీరియడ్ డ్రామాలో ప్రీతి పాత్ర ఏమిటన్నది వేచి చూడాలి. అమీర్ ఖాన్ జాతకం మారుతుందా? వరుస బ్లాక్ బస్టర్లతో దూకుడు మీద ఉన్న సన్నీడియోల్.. ఫ్లాపుల్లో ఉన్న తన స్నేహితుడు అమీర్ ఖాన్ జాతకం మార్చేస్తాడని అంతా భావిస్తున్నారు. అమీర్ ఖాన్ లాహోర్ 1947 చిత్రానికి కేవలం నిర్మాతగానే కాకుండా, ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనిపిస్తారని టాక్ ఉంది. కంటెంట్ మీద విపరీతమైన పట్టున్న రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించడం ప్లస్ కాగా, సన్నీ డియోల్ మాస్ ఇమేజ్‌ను సరిగ్గా వాడుకుంటే ఇది అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌కు పూర్వ వైభవం తీసుకురావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. 60 ప్లస్ వయసులోనూ బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొడుతూ డియోల్ సాబ్ నిజంగా ఆదర్శంగా మారారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\